ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

OFFICIAL REPORT

శనివారం, సెప్టెంబరు 6, 2014

SATURDAY, THE 6TH SEPTEMBER, 2014

14వ శా.స. 2వ సమావేశం, వాల్యూం–4, నంబరు–3

14TH L.A. II – SESSION, VOL—4, NO.-3

శక సంవత్సరం–1936, భాద్రపద–15

15-Bhadrapada, 1936 – S.E.

శాసన సభ సచివాలయం
పబ్లిక్ గార్డెన్స్
హైదరాబాదు– 500 004.

LEGISLATURE SECRETARIAT
PUBLIC GARDENS, NAMPALLY
HYDERABAD - 500 004.

ఆంధ్రప్రదేశ్ శాసన సభ
ప్రధాన అధికారులు

సభాపతి	ః	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	ః	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇంచార్జ్)	ః	శ్రీ కె.సత్యనారాయణ రావు
ఉప కార్యదర్శులు	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు శ్రీ ఎం. విజయరాజు
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి శ్రీ కె.రాజకుమార్ శ్రీమతి ఆర్.వనితారాణి శ్రీ పి.నరసింహ శ్రీ బి.కమలాకర్ డా. వై.కామేశ్వరి శ్రీ ఇ. సంజీవరావు శ్రీ కె.వెంకటేశ్వరరావు శ్రీ డి.జగన్‌మోహన్‌రావు శ్రీ బి.ప్రభాకర్‌రావు
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

అధికార నివేదిక

(14వ శాసన సభ)
(రెండవ సమావేశము : పదిహేనవ రోజు)

శనివారం, సెప్టెంబరు 6, 2014
సభ ఉ.గం.**09.00**.లకు ప్రారంభమైనది
(గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో ఉన్నారు)

విషయ సూచిక

			పుట సంఖ్య
1.	వాయిదా తీర్మానం (రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ మరియు ఇన్సూరెన్స్ చెల్లింపులపై) –తిరస్కృతి	...	5
2.	నక్షత్ర గుర్తు ప్రశ్నలు మరియు సమాధానాలు	...	5–42
3.	స్వల్ప వ్యవధి ప్రశ్నలు	...	42–46
4.	జీరో అవర్	...	46–59
5.	సభ సమక్షములో ఉంచిన పత్రములు	...	59&60
6.	ప్రకటనలు	...	60&61
7.	సంతాప తీర్మానాలు	...	61
8.	వెనకబడిన వర్గాలకు 33.33 శాతం రిజర్వేషను అంశం (గౌ.ముఖ్యమంత్రిగారిచే ప్రతిపాదన, తీర్మాన ప్రవేశం, చర్చ మరియు సభ ఆమోదం)	...	62–108
9.	ద్రవ్య వినిమయ బిల్లు ప్రవేశం మరియు ఆమోదం	...	109&110
10.	సభ నిరవధిక వాయిదా	...	110

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
SATURDAY, THE 6TH OF SEPTEMBER, 2014
*** * ***

(THE HOUSE ASSEMBLED AT 9-00AM WITH HON'BLE SPEAKER IN THE CHAIR)
*** * ***

వాయిదా తీర్మానం

MR. SPEAKER : First, let me read out the notice given for an Adjournment Motion.

2013-14కు సంబంధించి పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ మరియు ఇన్సూరెన్స్ చెల్లింపు గురించి శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి తదితరులు ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించడమైనది.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి, శ్రీ కె.విశ్వేశ్వర్ రెడ్డిల నుంచి అంతరాయం)

శ్రీకాంత్‌రెడ్డి గారూ, ఇన్‌పుట్ సబ్సిడీ గురించి, ఇన్సూరెన్స్ గురించి వ్యవసాయంపై డిమాండ్లలో, ప్రత్యేక బడ్జెట్‌పై చాలా వివరంగా చర్చించడం జరిగింది. తరువాత అదేవిధంగా ఇపుడు అప్రాప్రియేషన్ బిల్లుపై కూడా మాట్లాడవచ్చు.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి కనీసం ఇన్సూరెన్స్‌పైన అయినా సమాధానం ఇప్పించండి అని కోరారు)

Let us now take up the Question Hour.

Question No. 27(131), Minister for Rural Development.

శ్రీమతి పిల్లి అనంతలక్ష్మి, ఎమ్మెల్యే

గౌరవనీయులైన గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం, పారిశుద్ధ్య శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా

అ) రాష్ట్రంలో బంగారుతల్లి పథకం అమలులో లేదన్న విషయం వాస్తవమేనా
ఆ) బంగారుతల్లి పథకం కింద నమోదైన బాలికల జిల్లా వారీ వివరాలు ఏమిటి?

ఇ)బాలిక శిశువును రక్షించడానికి మరియు ఈ పథకాన్ని సమర్థవంతంగా అమలుచేయడానికి ప్రభుత్వం తీసుకోబోయే చర్యలేమిటి?

గ్రామీణాభివృద్ధి, గృహనిర్మాణం, పారిశుద్ధ్య శాఖ మంత్రి (శ్రీమతి కె.మృణాళిని):

అ) లేదండీ. 2013, మే 1వ తేదీ నుంచి 2014, ఆగస్టు వరకు మొదటి మైలురాయిగా మొత్తం 1,01,068 మంది బాలికలకు ప్రోత్సాహకాలను చెల్లించడమయింది.

ఆ) బంగారుతల్లి కింద నమోదైన జిల్లా వారీ వివరాలతో అనుబంధాన్ని సభాసమక్షంలో ఉంచడమైనది.

ఇ) 1. ప్రతి ఏటా ప్రణాళికాబద్ధ బడ్జెట్ కేటాయింపు, 2. బ్యాంకులతో అనుసంధానం చేయడానికి గర్భవతులందరి ఆధార్ సమాచారాన్ని సేకరిస్తున్నాం .

ప్రశ్న నెం.27–సి లోని (బి) అంశానికి అనుబంధం

ఇంగారు తల్లి పథకం నమోదైన జిల్లా వారీ వివరాలు ఈకింది విధంగా ఉన్నాయిః

వరుస సంఖ్య	జిల్లా/టిపిఎంయు (ఐటిడిఏ)పేరు	నమోదైన లబ్ధిదారులు	చెల్లించిన లబ్ధిదారులు	నమోదైనవారికి ప్రతిగా చెల్లించిన శాతం
1	అనంతపురం	19164	9055	47.25
2	చిత్తూరు	16676	7108	42.62
3	తూర్పుగోదావరి	22305	11367	50.96
4	గుంటూరు	15115	8265	54.68
5	కడప	10881	5517	50.7
6	కృష్ణా	16991	9822	57.81
7	కర్నూలు	16566	6781	40.93
8	నెల్లూరు	10478	4816	45.93
9	పాడేరు	3089	1851	59.92
10	పార్వతీపురం	2275	1410	61.97
11	ప్రకాశం	13771	7621	55.34
12	రంపచోడవరం	1328	411	30.94
13	సీతంపేట	2218	1195	53.88

వరుస సంఖ్య	జిల్లా/టిపిఎంయు (ఐటిడిఏ)పేరు	నమోదైన లబ్ధిదారులు	చెల్లించిన లబ్ధిదారులు	నమోదైనవారికి ప్రతిగా చెల్లించిన శాతం
14	శ్రీకాకుళం	11972	6637	55.53
15	విశాఖపట్నం	9556	4755	49.75
16	విజయనగరం	9613	5610	58.35
17	పశ్చిమ గోదావరి	15659	8850	56.51

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం వద్దకు వచ్చి గౌరవ సభాపతితో వాయిదా తీర్మానం అనుమతించాలని పదే పదే కోరసాగారు)

MR.SPEAKER: You know the facts, it cannot be taken up in Adjournment Motion. You can ask that in Appropriation Bill. Please go back to your seats. Please don't interrupt the House. Please be seated. Please go back to your seats..

శ్రీమతి మీసాల గీత (విజయనగరం)ః అధ్యక్షా, బంగారుతల్లి పథకం 1996-97లో మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు బాలికలను సంరక్షించడం కోసం, భ్రూణహత్యలను నివారించడానికి, ఆడపిల్లలు పుడితే తల్లిదండ్రులకు భరోసాగా ఉండడానికి, ఆడపిల్ల అంటే ఇంటికి మహాలక్ష్మి కాబట్టి ఆడపిల్లలను రక్షించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. రూ.200కోట్ల బడ్జెట్‌తో 2,82,382 మంది బాలికలకు లబ్ధి చేకూర్చారు. పాఠశాలలో డ్రాపవుట్‌లను నివారించి ఇంటర్మీడియట్ వరకు బాలికలకు ఉచిత విద్యను అందించడం, పద్దెనిమిదేళ్ల లోపు బాలికలకు వివాహాన్ని నివారించడం ఈ పథకం లక్ష్యంగా ఉంది. ఒక ఆడపిల్ల లేదా ఇద్దరు ఆడపిల్లలు కలిగిన దారిద్ర్యరేఖకు దిగువనున్న కుటుంబాలు ఈ పథకం కింద లబ్ధి పొందడానికి అర్హులు.

(పోడియం వద్దనున్న వైస్సార్‌సీపీ సభ్యుల నుంచి అంతరాయం)

MR.SPEAKER: Geetha garu, wait a minute. ప్రభుత్వం వ్యవసాయ బడ్జెట్‌ను ప్రత్యేకంగా ప్రవేశపెట్టింది. దాని మీద మీరు చర్చించారు. Again, you have an opportunity to speak about it at the time when the Appropriation Bill is taken up for discussion. ఈ రకంగా వాయిదా తీర్మానం కిందకు మీకు తెలుసు. Please don't interrupt the House. Please co-operate.

(వాయిదా తీర్మానం ఎందుకు పెడతాము సార్ అని శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి అన్నారు)

MR.SPEAKER: Srikanth Reddy garu, you are not new to the House. Please do not waste time of the House. వాయిదా తీర్మానంలో ఇలాంటి అంశంపైన ఎపుడైనా సభలో చర్చించారా? Don't interrupt the House. Please go back to your seat.

(ఒక్క నిమిషం మైక్ ఇవ్వండి సార్, మెన్షన్ చేస్తారు అని శ్రీ జి.శ్రీకాంత్ రెడ్డి కోరసాగారు)

Please go back to your seats. What do you want to mention? Please don't interrupt the House. Please co-operate.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియం నుంచి తిరిగి తమ సీట్లకు వెళ్లారు)

శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డిః అధ్యక్షా, వ్యవసాయ బడ్జెట్‌పైనే మాట్లాడవలసి ఉంది, వివరణలు అడగవలసినది. కానీ అవకాశం రాలేదు కాబట్టి ముఖ్యమైన అంశం కాబట్టి ఇపుడు లేవనెత్తాము.. గత సంవత్సరం మన రాష్ట్రంలో వందల మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు. మా జిల్లాలో అయితే మొత్తం మండలాలను కరవు మండలాలుగా ప్రకటించారు.

SRI YANAMALA RAMAKRISHNUDU: Sir, Let us not create a new precedent.

MR.SPEAKER: No, I am not allowing the Adjournment Motion. I am not allowing it for discussion.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక శాఖా మంత్రి)ః అధ్యక్షా, ఇందాక మాట్లాడుతుంటే వినిపించింది. ఈ సభలో నాకు తెలిసి గత ముప్పై సంవత్సరాలలో రెండు సార్లు మాత్రమే వాయిదా తీర్మానాన్ని అనుమతించారు. మిగతా సమయంలో అసాధారణ పరిస్థితుల్లో తప్ప అనుమతించరు. అందుకోసం ఆ ప్రొవిజన్ పెట్టారు. తమరు చెప్పినట్లుగా వ్యవసాయంపై, డిమాండ్లపై చర్చ జరిగింది. ప్రశ్నోత్తరాలలో వచ్చింది.

శ్రీ వై .విశ్వేశ్వరరెడ్డిః అధ్యక్షా, అనంతపురం జిల్లాలో అయిదు లక్షల మంది రైతులు తొమ్మిది లక్షల హెక్టార్లకు ప్రీమియం కింద రూ.84కోట్లు చెల్లించారు. ఇప్పటికీ రూ.200కోట్లు ఇన్సూరెన్స్ మంజూరైనట్లుగా తెలుస్తున్నది. రాష్ట్రమంతటా అన్ని జిల్లాలలో కూడా ఇదే పరిస్థితి ఉంది ఇప్పటివరకు వచ్చిన బీమా మొత్తాన్ని కూడా బ్యాంకులు జమచేసుకుంటామంటున్నాయి. రూ.54వేల కోట్ల రూపాయల రుణాలు రైతులకు ఇవ్వడం లేదు. ప్రభుత్వం ఇన్‌స్టిట్యూషనల్ క్రెడిట్ నుంచి ఉపసంహరించుకుంటున్నట్లుగా కనిపిస్తుంది.

MR.SPEAKER: Yes, Minister for Rural Development.

శ్రీమతి కె.మృణాళిని(చీపురుపల్లి) ః అధ్యక్షా, మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మహిళలు, బాలికల పట్ల చాలా ఉదారంతో వారు బాగుండాలని, పుట్టిన ఆడపిల్లలను చక్కటి పౌష్టికాహారంతో పెంచాలని, ఆరోగ్యంగా ఉండాలని, పెరిగి పెద్ద అయిన తరువాత తను తన కాళ్ల మీద నిలబడాలనే ఉద్దేశంతో ఆ పథకం ప్రవేశపెట్టారు. ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలంటే, మహిళలు, ఆడపిల్లలు బాగుండాలని, మహిళలు బాగుంటే కుటుంబం, సమాజం, రాష్ట్రం, దేశం బాగుంటుందని మహిళలు, ఆడపిల్లలకు మంచి కార్యక్రమాలు చేపట్టారు. ఈ రోజు ఈ మా ఇంటి మహాలక్ష్మి కార్యక్రమంలో ప్రధానంగా ప్రసవాలు ఆసుపత్రులలో జరిగినచో తల్లి, బిడ్డ క్షేమంగా ఉంటారు కాబట్టి ఆసుపత్రులలోనే ప్రసవాలు జరిగేలా చర్యలు తీసుకోవడమైనది.

...

డెలివరీ అయిన తరువాత రూ.2500/- మహిళకు హాస్పిటల్లో ఇవ్వడం జరుగుతుంది. పుట్టిన బిడ్డకు 0 సంవత్సరాల నుంచి 2 సంవత్సరాల వరకు ప్రతీ సంవత్సరానికి రూ.1000/- చొప్పున రెండు సంవత్సరాలు ఇమ్యునైజేషన్‌కి ఇవ్వడం జరుగుతుంది. అంగన్‌వాడీల్లో ఫ్రీ స్కూలు ఎడ్యుకేషన్ మూడు సంవత్సరాల నుంచి అయిదు సంవత్సరాల వరకూ, ఈ మూడు సంవత్సరాలకు గాను ప్రతీ సంవత్సరం రూ.1500/- చొప్పున ఇవ్వడం జరుగుతుంది. అంగన్‌వాడీల్లో ఫ్రీ స్కూలు ఎడ్యుకేషన్ ఎందుకు ప్రోత్సహిస్తున్నామంటే పిల్లలు అంగన్‌వాడీ సెంటర్లకు వెళ్లడం వలన అక్కడ న్యూట్రిషన్ ఫుడ్ ఇచ్చి ఏదైతే ఆ వయస్సులో బ్రెయిన్ డెవలప్‌మెంటు ఉంటుందో అది జరగాలనే ఉద్దేశంతో పిల్లలు శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెందడానికి ఈ రూ.1500/- ఇన్సెంటివ్‌గా ఇస్తూ అంగన్‌వాడీకి ప్రమోట్ చేయడం జరుగుతుంది. ప్రైమరీ స్కూలు ఎడ్యుకేషన్ మొదటి నుంచి 5వ తరగతి వరకు ప్రతీ సంవత్సరం రూ.2000/- చొప్పున ఇవ్వడం జరుగుతుంది. అప్పర్ ప్రైమరీ ఎడ్యుకేషన్‌కి సంవత్సరానికి రూ.2500/- చొప్పున మూడు సంవత్సరాలు ఇవ్వడం జరుగుతుంది. హైస్కూలు ఎడ్యుకేషన్ 9, 10 తరగతులకి సంవత్సరానికి రూ.3000/- చొప్పున రెండు సంవత్సరాలు ఇవ్వడం జరుగుతుంది. ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ సంవత్సరానికి రూ.3500/- చొప్పున రెండు సంవత్సరాలు ఇవ్వడం జరుగుతుంది. గ్రాడ్యుయేషన్‌కి సంవత్సరానికి రూ.4000/- చొప్పున నాలుగు సంవత్సరాలకి ఇవ్వడం జరుగుతుంది. ఈ విధంగా రూ.55,500/- పుట్టిన దగ్గరి నుంచి బిడ్డకి గ్రాడ్యుయేషన్ వరకూ ఇవ్వడం జరుగుతుంది.

ఇంటర్మీడియట్ పూరైన తరువాత ఈ రూ.55,500/- కాకుండా మరో రూ.50,000/- ఇవ్వడం జరుగుతుంది. గ్రాడ్యుయేషన్ పూర్తి చేస్తే 21 సంవత్సరాలకి గాను రూ.1,00,000/- ఇవ్వడం జరుగుతుంది. దీని వలన ఒక ఆడపిల్ల చక్కగా చదువుకుని శారీరకంగా, మానసికంగా అభివృద్ధి చెంది సమాజంలో గౌరవప్రదంగా జీవించే అవకాశం

ఉంటుంది. ఈ డబ్బుని తల్లి పేరున, పిల్ల పేరున జాయింట్ అకౌంట్లో వేస్తారు. ఎందుకంటే తల్లికి తన బిడ్డని చక్కగా చదివించుకుని మంచిగా సమాజంలో బ్రతికే విధంగా తోడ్పడుతుంది కాబట్టి తల్లీ- పిల్లా పేరున ఈ డబ్బు వేయడం జరుగుతుంది. తరువాత దీనిని భవిష్యత్తులో వినియోగించుకోవడానికి అవకాశం ఉండే విధంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. అయితే పుట్టిన వెంటనే ఈ రిజిస్ట్రేషన్ జరగాలి. ఈ రిజిస్ట్రేషన్ కోసం బర్త్ సర్టిఫికేట్ అవసరం. అదేవిధంగా ఫొటోగ్రఫీ గరల్ చైల్డ్ అండ్ మదర్, ఒకవేళ మదర్ లేకపోతే గార్డియన్ ఫొటో ఉండాలి. ఆధార్ కార్డు రిజిస్ట్రేషన్ జరగాలి. వైట్ రేషన్ కార్డు ఉండాలి. అంటే దారిద్ర్య రేఖకు దిగువున ఉన్నవాళ్లు దీనికి అర్హులు. తరువాత జాయింట్ అకౌంట్‌కి మదర్ అండ్ చైల్డ్ అవసరం. అయితే దీనిలో మొదటి కాన్పులో ఆడపిల్ల పుట్టి రెండవ కాన్పులో ఆడపిల్ల ఒక్కరైనా లేదా ఒక్కొక్కసారి ట్విన్స్, నలుగురు, ఐదుగురు కూడా పుడతారు. ఆ విధంగా ఎంత మంది పుట్టినా రెండవ డెలివరీలో ఆడపిల్ల అయితే అప్పుడు కూడా ఇవ్వడానికి ఈ పథకంలో అవకాశం ఉంది. అయితే అయిదుగురు, ముగ్గురు లేదా నలుగురు ఆడపిల్లలు పుడితే మొదటి కాన్పుకే ఇస్తారు. రెండవ కాన్పులో ఇవ్వడం జరగదు. ఈ విధంగా ఒక మంచి కార్యక్రమాన్ని సమాజంలో వివక్ష లేకుండా మగ పిల్లవాడితో సమానంగా ఆడపిల్ల కూడా గౌరవప్రదంగా బ్రతకడానికి ఈ పథకం ఉపయోగపడుతుంది.

శ్రీమతి మీసాల గీత(విజయనగరం)ః అధ్యక్షా, మంత్రి గారు ఆడపిల్లలను కాపాడటానికి సమర్ధవంతంగా పథకాన్ని అమలు చేయడానికి ఈరోజు రాష్ట్ర ప్రభుత్వం నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ఏవేవి చర్యలు తీసుకోవడానికి సిద్ధంగా ఉండి చేస్తున్నారో, భ్రూణ హత్యల నుంచి ఆడపిల్లలను రక్షించడానికి గాని, ఆడపిల్లలకు గానీ వారి తల్లిదండ్రులకు గానీ భరోసా కల్పించడానికి ఏ రకంగా ఈ పథకాన్ని సమర్ధవంతంగా చేపట్టి చర్యలు తీసుకొనబోతున్నారో దాని గురించి వివరించారు. అయితే బంగారు తల్లి పథకం రాష్ట్రంలో క్రియాశీలకంగా ఉందా లేదా అనే విషయానికి సంబంధించి సమాధానం చెప్పాలి. ఎందుకంటే బాలికా శిశు సంరక్షణ పథకం అనేది 1996-97 సంవత్సరంలో నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రవేశపెట్టడం జరిగింది. దీని ముఖ్యోద్దేశం భ్రూణహత్యలను నివారించడానికి గానీ పుట్టిన పిల్లలు పౌష్టికాహార లోపం లేకుండా ఉండటానికి గానీ వారి చదువు విషయంలో గానీ పెద్ద అయిన తరువాత వారికి వివాహం జరిపించేటప్పుడు తల్లిదండ్రులు బర్డెన్‌గా ఫీల్ కాకుండా ఉండటానికి గానీ ఆడపిల్ల మా ఇంటి మహాలక్ష్మి అని ప్రతీ పేద తల్లిదండ్రులు ఇబ్బంది పడకుండా ఉండటానికి ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగింది. తెలుగుదేశం ప్రభుత్వం ఉన్నన్నాళ్లు కూడా సమర్ధవంతంగా నిర్వర్తించిన తరువాత 2005వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు వచ్చిన తరువాత వారు ఆ పథకాన్ని కొత్తగా తీసుకువస్తున్నామనే భ్రమని కల్పించారు. ఒక బాలిక ఉంటే లక్ష రూపాయలు, ఇద్దరు అమ్మాయిలు ఉంటే రూ.30,000 చొప్పున ఇరవై సంవత్సరాల తరువాత ఆ అమ్మాయి పెళ్లి వయస్సుకి వచ్చేటప్పటికి అందిస్తామని చెప్పడం జరిగింది. అయితే గత 8 సంవత్సరాల్లో

ఎకనమిక్ సర్వే ప్రకారం 5,20,184 మంది దరఖాస్తు చేసుకుంటే అందులో కేవలం 36,000 మందికి మాత్రమే సర్టిఫికేట్స్ అందే విధంగా చేశారు. తరువాత మెచ్యూరిటీ వచ్చే వరకూ ఎంత వరకు చర్యలు తీసుకున్నారనేది తెలియజేయలేదు.

కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు 2013 ఏప్రిల్ 30వ తేదీన బంగారు తల్లి అనే కొత్త పథకాన్ని ప్రవేశ పెట్టారు. అది మే 1వ తేదీ నుంచి అమలులోకి వస్తుంది కాబట్టి ఆడపిల్ల పుట్టిన వెంటనే ఆ తల్లికి రూ.2500/- అందచేస్తామని చెప్పారు. సంరక్షణ కోసం ఏడాదికి రూ.1000/- ఇస్తామని చెప్పారు. అంగన్‌వాడీలో చేర్చిన తరువాత రూ.1500/- ఇస్తామని చెప్పారు. అలాగే 6వ తరగతి నుంచి 8వ తరగతి వరకు రూ.2500/-, 9వ తరగతి నుంచి 10వ తరగతి వరకూ రూ.3000/-, 11, 12 తరగతులకు రూ.3500/- అలాగే డిగ్రీలో ఏడాదికి రూ.4000/- చొప్పున నాలుగేళ్లు, ఈ విధంగా రూ.55,000/- అందచేస్తామని చెప్పారు. ఇంటర్‌లోనే చదువు ఆపేస్తే రూ.50,000/-, డిగ్రీ పూర్తి చేస్తే రూ.1,00,000/- ఇస్తామని చెప్పారు. వీటన్నింటినీ తీసుకుని బిపిఎల్ కుటుంబాలకు చెందినవారైతే సుఖీభవ, రాజీవ్ విద్యా దీవెన డిగ్రీ స్కాలర్‌షిప్పులకు ఇచ్చే మొత్తాన్ని కలిపి రూ.60,600/- ఇస్తామని చెప్పి ఆర్‌డీ సహాయాలన్నీ కలుపుకుని రూ.2,16,000/-లకు పైగా ఇస్తామని చెప్పడం జరిగింది. వాటికి సంబంధించి ఏ విధంగా చర్యలు తీసుకున్నారు, తీసుకోబోతున్నారు అనే విషయాన్ని తెలియచేయాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని(చీపురుపల్లి)ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు అడిగిన ప్రశ్నలో మిగతా కార్యక్రమాలన్నీ జరగడానికి ఇంకా సమయం పడుతుంది. ఎందుకంటే 2013వ సంవత్సరం మే నెలలో ఈ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. 2013 మే నెలలో మొదలుపెట్టిన కార్యక్రమం అప్పటికి డెలివరీలు మొదలైతే ఇప్పటికి 15 నెలలు అవుతుంది. కాబట్టి మొదటి విడతగా ఎవరైతే డెలివరీ అయ్యి ఆడపిల్లలు పుట్టారో అట్లాంటి వారికి రూ.1,01,000/- చొప్పున 68 మందికి మొదటి విడతగా ఇవ్వడం జరిగింది. ఆ విధంగా రూ.51 కోట్లు రాష్ట్ర వ్యాప్తంగా ఇవ్వడం జరిగింది. ఎందుకంటే ఇది ప్రతీ సంవత్సరం ఇచ్చే ఇన్సెంటివ్. ఒకేసారి ఇచ్చేది కాదు. పుట్టిన వెంటనే రూ.2500/- ఇస్తాము, తరువాత ఇమ్యునైజేషన్‌కు గాను ప్రతీ సంవత్సరం రూ.1000/- చొప్పున రెండు సంవత్సరాలపాటు ఇవ్వడం జరుగుతుంది. తరువాత ప్రీ స్కూల్‌కి 3వ సంవత్సరం నుంచి 5వ సంవత్సరం వరకు ప్రతీ సంవత్సరానికి రూ.1500/- ఇవ్వడం జరుగుతుంది. ఆ విధంగా ప్రతీ సంవత్సరం దీనిని పెంచుకుంటూ వెళ్లడం తప్ప ఒకేసారి లంసమ్‌గా ఇచ్చే కార్యక్రమం కాదు. అందువలన 2013వ సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. దానిని ఈరోజు మా ఇంటి మహాలక్ష్మిగా పేరు మార్చి అమలులోకి తీసుకొస్తున్నాం. కనుక ఇది ప్రారంభ దశలో ఉంది. పథకం ప్రారంభమై 15

నెలలే అయినందువలన రిజిస్ట్రేషన్ చేసుకుని ఎవరికైతే బాలికలు పుడతారో అట్లాంటి వాళ్లకు రూ.2500/- చొప్పున మొదటి ఇన్సెంటివ్‌గా ఇవ్వడం జరిగింది.

ప్రశ్న నెం.150(132) సర్వశ్రీ ఎన్.అమరనాథ రెడ్డి, వై.విశ్వేశ్వర రెడ్డి, జ్యోతుల నెహ్రూ, బూది ముత్యాల నాయుడు, ఎం.ఎల్.ఎ.లు.,

గౌరవనీయులైన రవాణా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలో ప్రైవేటు బస్సు నిర్వాహకులు ప్రయాణీకుల నుండి అధిక ఛార్జీలను వసూలు చేస్తున్నారన్న విషయం ప్రభుత్వం దృష్టికి తేబడిందా ;

ఆ) అయితే దానిని నివారించడానికి ప్రభుత్వం తీసుకున్న చర్య ఏమిటి?

రవాణా శాఖ మంత్రి (శ్రీ శిద్ధా రాఘవ రావు):

అ) 1963, ఆంధ్రప్రదేశ్ మోటారు వాహనాల పన్ను చట్టంలోని 3వ విభాగం క్రింద జారీ చేసిన ప్రకటన క్రింద వారికి జారీ చేసిన రాష్ట్ర వ్యాప్త కాంట్రాక్టు క్యారేజీ పర్మిట్లకు ప్రతి క్వార్టకుకు ఒక్కొక్క సీటుకు రూ.2,625/- ల చొప్పున పన్ను చెల్లింపుపై లేదా అఖిల భారత పర్యాటక పర్మిట్లకు ప్రతి క్వార్టరుకు ఒక్కొక్క సీటుకు రూ.3,675/- ల చొప్పున పన్ను చెల్లింపు ప్రాతిపదికన రాష్ట్రంలో కాంట్రాక్టు క్యారేజీ బస్సులను నడపటానికి అనుమతించడమయింది. కాంట్రాక్టు క్యారేజీ బస్సులను నడపటానికి పర్మిట్లను జారీ చేసినందున, ప్రయాణీకుల నుండి ఈ పర్మిటుదారులచే వసూలు చేసేందుకు ఎటువంటి ఛార్జీలను ప్రభుత్వం నిర్ణయించలేదు.

ఆ) 1988, మోటారు వాహనాల చట్టం క్రింద ఏవేని ఉల్లంఘనలు దృష్టికి వచ్చినపుడు ఈ కాంట్రాక్టు క్యారేజీలపై కేసులను నమోదు చేయడమవుతున్నది. కాంట్రాక్టు క్యారేజీలపై నమోదైన అట్టి కేసుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

వరుస సంఖ్య	సంవత్సరం	నమోదైన కేసుల సంఖ్య
1.	2009-10	631
2.	2010-11	590
3.	2011-12	1060

4.	2012-13	2479
5.	2013-14	2389

...

బి) 1988, మోటారు వాహనాల చట్టం క్రింద ఏవేని ఉల్లంఘనలు దృష్టికి వచ్చినపుడు ఈ క్రాంట్రాక్టు క్యారేజీలపై కేసులను నమోదు చేయడమవుతున్నది. కాంట్రాక్టు కారేజీలపై నమోదైన కేసుల వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

వరుస సంఖ్య	సంవత్సరం	నమోదైన కేసుల సంఖ్య
1.	2009–2010	631
2.	2010–2011	590
3.	2011–2012	1060
4.	2012–2013	2479
5	2013–2014	2389

శ్రీ ఎన్.అమరనాథరెడ్డి(పలమనేరు)ః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో ప్రైవేటు బస్సు నిర్వాహకులు ప్రయాణికుల నుండి అధిక ఛార్జీలను వసూలు చేస్తున్నారా లేదా అని స్టెయిట్ క్వశ్చన్ అడిగాను. దానికి సమాధానం చెప్పకుండా పర్మిట్లు గురించి మిగితా అంశాల గురించి మంత్రిగారు మాట్లాడటం జరిగింది. ముఖ్యంగా హైదరాబాద్ నుంచి అటు విజయవాడ వెళ్లాలన్నా, విశాఖపట్నం వెళ్లాలన్నా, తిరుపతి వెళ్లాలన్నా, బెంగుళూరు వెళ్లాలన్నా సామాన్య మధ్యతరగతి ప్రజలు భయపడి పోతున్నారు. మరి ముఖ్యంగా పండుగలు, సెలవులు గనుక వస్తే అసలు భరించే పరిస్థితి లేకుండా ఉంది. ముఖ్యంగా కాంట్రాక్ట్ క్యారేజీలకు సంబంధించి ఒక పార్టీని పాయింట్ టు పాయింట్, ఒక ప్లేస్ నుంచి మరొక ప్లేస్‌కి తీసుకెళ్లడానికి వీళ్లు పర్మిట్లను ఇస్తారు. అటువంటివి రాష్ట్రంలో దాదాపు 2500 బస్సులు ఉంటాయనుకొంటున్నాను. ఇవి వాస్తవంగా ఆర్‌టిసీ బస్టాండుకు రెండు కిలో మీటర్ల లోపల ప్రయాణీకులను ఎక్కించుకోకూడదనే నిబంధన ఉంది. ఈ రోజు ప్రైవేటు బస్సులన్నీ కూడా ఆర్‌టిసీ బస్టాండ్ ప్రక్కనే, వీళ్లు ఇచ్చినవి కాంట్రాక్ట్ క్యారేజెస్ అయితే స్టేజ్ క్యారేజెస్ క్రింద ఈరోజున బస్సులను నడుపుతున్న మాట వాస్తవమా కాదా మంత్రి గారు సమాధానం చెప్పాలి. అదేవిధంగా ప్రైవేటు బస్సులకు ఆర్‌టిసీ ఛార్జీలకు సంబంధించిన రేట్లలో తేడాలు ఉన్నాయనేది ప్రభుత్వం దృష్టికి వచ్చిందా అని స్టెయిట్‌గా అడుగుతున్నాను. ఉదాహరణకు ఆర్‌టిసీ బస్సుల్లో హైదరాబాద్ నుండి విజయవాడకు వెళ్లాలంటే, ఏసీ స్లీపర్‌లో అయితే రూ.625 అవుతుంది, అదే ప్రైవేటు బస్సుల్లో అయితే రూ.900 నుంచి రూ.1200 వసూలు చేస్తున్నారు. ఆర్‌టిసీకి సంబంధించిన ఓల్వో బస్సుల్లో అయితే రూ.470 వసూలు చేస్తుండగా, రూ.600 నుంచి రూ.800 వరకు ప్రైవేటు బస్సు ఓనర్స్ వసూలు చేస్తున్నారు. నాన్ ఏసీ అయితే రూ.283 ఆర్‌టిసీ వసూలు చేస్తుండగా రూ.350 నుంచి 500 వరకు ప్రైవేటు బస్సుల్లో వసూలు చేస్తున్నారు. దీంట్లో

ఆర్‌టీసీకి ప్రైవేటు బస్సులకు ఫ్యూయల్ ఛార్జీలు, సర్వీసు ఛార్జీల విషయంలో రెండు సమానంగానే ఉంటాయి. అయితే ఏవైతే ఓవర్‌హెడ్ ఛార్జీలు ఉన్నాయో ఆ ఓవర్ హెడ్ ఛార్జీలను ఆర్‌టీసీ కంటే ప్రైవేటు బస్ ఓనర్లకు తక్కువగా ఉంటాయి. ఇదేమైనా మీ ప్రభుత్వం దృష్టికి వచ్చిందా? అందులో ఒకే నంబర్ ప్లేటు పైన నాలుగైదు బస్సులు ఈ రాష్ట్రంలో నడుస్తున్నాయి. దీని పైన స్పెషల్ డ్రైవ్ ఏమైనా పెట్టారా? ఇంతకుముందు దీని మీద ఒక హైలెవల్ కమిటీని నియమించారు. ఆ కమిటీలో సీఎస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తుండగా, ట్రాన్స్‌పోర్టు కమీషనర్, డీజీపీ విజిలెన్స్, ఆర్‌టీసీ ఎండి మెంబర్స్‌గా ఉంటారు.

ఆ కమిటీ ఇంత వరకు చర్యలేమైనా తీసుకున్నదా? ఆ కమిటీ వేసి రెండు సంవత్సరాలు అయ్యింది అప్పటి నుంచి ఒక్క సమావేశాన్నైనా నిర్వహించారా దయచేసి తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. అంతేకాకుండా వీటన్నింటి వల్ల ఆర్‌టీసీకి దాదాపు రూ.1000 కోట్లు రావాల్సిన లాభం రాకపోగా నష్టం వస్తోంది. దీనిని ప్రధానంగా దృష్టిలో పెట్టుకోవాల్సిందిగా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. అదేవిధంగా ఎక్కడైతే డిమాండ్ ఉన్నప్పుడు ఓవర్ లోడ్‌ని వేయడం వలన రోడ్లు మొత్తం పాడైపోతున్నాయి, దీని పైన ప్రత్యేకమైన దృష్టిని కేంద్రీకరించాల్సిందిగా గౌరవ మంత్రి గారిని తమరి ద్వారా కోరుతున్నాను.

శ్రీ వై.విశ్వేశ్వరరెడ్డి (ఉరవకొండ) : అధ్యక్షా, రాష్ట్రంలో ప్రైవేటు బస్సుల విచ్చలవిడితనం రోజురోజుకు పెరిగిపోతున్నది. కాంట్రాక్ట్ క్యారేజెస్‌కి ఒక రేటనేది నిర్ణయించలేదనేది మంత్రిగారు అంగీకరించారు. ఏదైనా ఒక రేటు అనే దానిని నిర్ణయించాల్సిన అవసరం ఉంది. ఆన్‌లైన్ రిజర్వేషన్ పేరుతో విచ్చవిడిగా ధరలు వసూలు చేస్తున్నారు. దీనిని అపాల్సిన అవసరం ఉంది. అదేవిధంగా ఒక బస్సుకు పన్ను కట్టి నాలుగు బస్సులను నడిపిస్తున్నారు. టూరిస్ట్ పర్మిట్ అనేది తీసుకొని మొత్తం ఇండియా అంతా, అంధ్రా అంతా తీసుకుంటున్న పరిస్థితి ఉంది. టూరిస్ట్ పర్మిషన్ ఉంటే ఒక సీటుకు రూ.890, ఆల్ ఆంధ్ర పర్మిట్ ఉంటే రూ.2525 ఒక సీట్‌కు కట్టాల్సి ఉంటుంది. ఆల్ ఇండియాకు సంబంధించి మాకు ఉన్న సమాచారం మేరకు ఒక సీటుకు రూ. 3155 కట్టాలి. వీటి వల్ల టూరిస్ట్ బస్ పర్మిషన్ తీసుకొని ఇండియా ఆంధ్రా అంతా కూడా పర్మిట్ బోర్డులు పెట్టుకొని తిప్పడం వల్ల తీవ్రమైన నష్టం జరుగుతోంది. దీనిని కంట్రోల్ చేయడానికి ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటుందా అనేది చెప్పాల్సిందిగా కోరుతున్నాము.

డా. కె. అప్పలనాయుడు(గజపతినగరం) : అధ్యక్షా, రాష్ట్రంలో ప్రైవేటు బస్ ఆపరేటర్స్ పరిస్థితిని చూస్తే చాలా దారుణంగా ఉంది. ఎందుకంటే, ఒక వైపు విచ్చలవిడిగా పర్మిట్లు లేకపోయినా బస్సులను నడిపించడం, అలాగే టికెట్ ప్రైస్ అయితే వాళ్ల ఇష్టం, పండుగలు వచ్చినా, ఏదైనా కాంపెటేటివ్ ఎగ్జామ్స్ జరిగే రోజుల్లో వాళ్లు రూ.500 ఉండే బస్ టికెట్‌ని రూ.2000, రూ.3000 ఆ విధంగా అన్‌కంట్రోల్డ్‌గా ఉండటం వల్ల ప్రయాణీకులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. అయితే రాష్ట్రంలో గత అయిదు సంవత్సరాల్లో జరిగిన

పరిణామాలను చూసినట్లయితే ప్రైవేటు ఆపరేటర్లు నడుపుతున్న బస్సుల వలన, వారి నిర్లక్ష్య ధోరణి వలన ఎక్కువ మంది ప్రాణాలను కోల్పోతున్నారని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. అలాగే ఆర్‌టీసీ వారిని ప్రైవేటు ఆపరేటర్లు మేనేజ్ చేసే పరిస్థితిలోకి వెళ్లిపోయారు. ప్రైవేటు బస్సు టైమింగ్స్ ఉంటే ఆర్‌టీసీ బస్సును కాస్త వెనుక నడిపే విధంగా మేనేజ్ చేసి ప్రైవేటు ఆపరేటర్లు ఆర్గనైజ్ చేయడం వలన ఆర్‌టీసీకి చాలా ఎక్కువ నష్టం వాటిల్లుతోంది. నా అభిప్రాయం ప్రకారం చూస్తే, మన ప్రక్క రాష్ట్రాలైన తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల్లో చూసినట్లయితే వారు చాలా ఎఫీషియంట్‌గా ఎఫెక్టీవ్‌గా ప్రభుత్వ రవాణా విధానం పని చేస్తోంది. కాబట్టి ఈరోజు వాళ్లను కూడా, వాళ్ల రాష్ట్రాల్లో ఏవిధంగా చేస్తున్నారో మనం అధ్యయనం చేయాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను.

చివరిగా ఒక సూచన, ఆర్‌టీసీ బస్సుల ద్వారా ప్రజలకు చాలా మెరుగైన సేవలను అందించడానికి అవకాశం ఉంది. ఎలాగంటే ప్రైవేటు ఆపరేటర్స్‌ని కంట్రోల్ చేసినట్లయితే ఆర్‌టీసీకి నష్టం వాటిల్లకుండా ఆర్‌టీసీ సాఫ్ట్‌గా ముందుకు వెళుతుందని తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేసుకుంటూ, ఏవైతే చట్టాలు ఉన్నాయో వాటిని కఠినంగా అమలు చేయాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారికి తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ సిద్ధా రాఘవరావు(దర్శి) ఃగౌరవ సభ్యులు అమరనాథ్‌రెడ్డి గారు మాట్లాడుతూ పండుగలు సందర్భంలో ఎక్కువ రేట్లను వసూలు చేస్తున్నారనే అంశాన్ని సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. దీని మీద ఒక స్పెషల్ డ్రైవ్‌ని ఏర్పాటు చేసి, ఎక్కడైతే ప్రైవేటు ఆపరేటర్లు ఎక్కువ ఛార్జీలను వసూలు చేస్తున్నారో అటువంటి వారి మీద కఠిన చర్యలను తీసుకోమని ఆదేశించడం జరిగింది. అట్లాగే ఆర్‌టీసీ బస్టాండుకు రెండు కిలోమీటర్ల దూరంలో ప్రయాణీకులను ఎక్కించుకోమని చెప్పడం జరిగింది. దానిని పర్యవేక్షించడం కోసం ప్రత్యేకంగా ఒక మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్‌ని, నేను మంత్రి పదవిని స్వీకరించిన తర్వాత ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి రాష్ట్రంలో ఉన్న అన్ని బస్ డిపోల దగ్గర ఒక మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్‌ని గానీ లేక అసిస్టెంట్ మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్‌ని గానీ ఏర్పాటు చేయడం జరిగింది. అట్లాగే హైదరాబాద్ నుండి విజయవాడకు వెళ్లే బస్సులకు రూ.625, 900ను వసూలు చేస్తున్నారని గౌరవ సభ్యులు చెప్పడం జరిగింది. వీటన్నింటి పైన మన గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్ననే ఆర్‌టీసీ అధికారులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, రాష్ట్రంలో ఉన్న ప్రయాణీకులకు ఇబ్బందులు లేకుండా చూసేందుకు, ఒక 500 క్రొత్త ఏసీ బస్సులను తీసుకోమని చెప్పడం జరిగింది. మనమే డైరెక్ట్‌గా నడపాలనే ఆలోచనలో ఉన్నాము. మార్చి నెల లోపల ఈ కార్యక్రమాన్ని చేపడతాము. ప్రైవేటు బస్సుల ప్రాధాన్యతను తగ్గించి భవిష్యత్తులో ఆర్‌టీసీని పటిష్టం చేసుకొని ప్రయాణీకులకు మెరుగైన సేవలను అందిస్తాం. అలాగే ప్రభుత్వం

నియమించిన ట్యారిఫ్ ప్రకారం ప్రయాణీకులను తీసుకువెళ్లే విధంగా చూస్తామని మనవి చేస్తున్నాను.

అట్లాగే గౌరవ సభ్యులు విశ్వేశ్వరరెడ్డి గారు మాట్లాడుతూ ఆన్‌లైన్ రిజిస్టర్ గురించి మాట్లాడారు. ఆ అంశం కూడా నా దృష్టికి వచ్చింది. దాని పైన ఎంక్వైరీ జరుపుతున్నాం. అట్లాగే గౌరవ సభ్యులు అప్పలనాయుడు గారు మాట్లాడుతూ, రేట్ల విషయం ప్రస్తావించారు. గత ప్రభుత్వాలు దీని మీద సరైన నిర్ణయాలను తీసుకోకపోవడం వలన, రెండు మూడు ప్రమాదాలు జరిగాయి. ఆ ప్రమాదాల్లో చాలా మంది చనిపోయారు. దాని మీద ఒక కమిటీని కూడా నియమించడం జరిగింది. ఆ కమిటీ రిపోర్టులు ఏ విధంగా ఉన్నాయో తెప్పించుకొని చూస్తాను. ఏది ఏమైనప్పటికీ ఈ రాష్ట్ర ప్రజానీకానికి తెలుగుదేశం ప్రభుత్వం మంచి సేవలను అందించాలి. రవాణా రంగాన్ని మెరుగైన దిశలో ముందుకు తీసుకెళ్లాలి. మా ముఖ్యమంత్రి గారు కూడా అదే ప్రయత్నంలో ఉన్నారు. తప్పకుండా మంచి సేవలను అందిస్తాము, వీలైనంతవరకు ఆర్‌టీసీని పటిష్టం చేసి ప్రైవేటు బస్సుల ప్రాబల్యాన్ని తగ్గిస్తామని సభాముఖంగా అందరికీ హామీనిస్తున్నాను.

ప్రశ్న నెం.29-సి (133) శ్రీ వి.ప్రభాకర చౌదరి ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) అనంతపురంలోని ప్రభుత్వ అసుపత్రిలో ఉన్న కేన్సర్ యూనిట్ పని చేయడం లేదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించిందా?

ఆ) యూనిట్‌ను నిర్వహించడానికి సిబ్బంది లేరన్న విషయం వాస్తవమేనా?

ఇ) సదరు యూనిట్‌ను గరిష్ట స్థాయిలో ఉపయోగించుకోవడం కోసం ప్రభుత్వం తీసుకోబోయే చర్య ఏమిటి?

గౌరవనీయులైన ఆరోగ్య, వైద్య విద్యా శాఖ మంత్రి (శ్రీ కామినేని శ్రీనివాస్)

అ) లేదండీ.
ఆ) లేదండీ.
ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

...

శ్రీ వి.ప్రభాకర్‌చౌదరి(అనంతపూర్-అర్బన్):అధ్యక్షా, గౌరవ వైద్య, ఆరోగ్య శాఖామాత్యులుగారు కూడా వృత్తి రీత్యా వైద్యుడే. తమరు కూడా వృత్తి రీత్యా వైద్యులే. రెండు విషయాలను ప్రస్తావించదలిచాను. దయచేసి కొంత సమయాన్ని ఈ ప్రశ్న నిమిత్తం నాకు కేటాయించవల్సిందిగా సవినయంగా మనవి చేస్తున్నాను. నాకంటే కూడా మీకు ఎక్కువ బాధ్యత ఉంది.

అనంతపురం నగరంలో 2009వ సంవత్సరంలో కోబాల్ట్ టెలిథెరపి అనేటటువంటి ఒక ఎక్విప్‌మెంట్‌ను రెండు కోట్ల రూపాయల వ్యయంతో గత ప్రభుత్వం క్యాన్సర్ యూనిట్ కేంద్రం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. నేను రెండు,మూడు పర్యాయాలు ఆ యూనిట్‌ను సందర్శించడం జరిగింది. కానీ అక్కడ రేడియో థెరపి టెక్నిషియన్ లేడు, సిబ్బంది లేరు, పది సంవత్సరాల కాలవ్యవధి కంటే ఎక్కువ కాలం ఆ ఎక్విప్‌మెంట్ పనిచేయదనే సమాచారం ఉంది. ఇప్పటికే కాలవ్యవధిగా ఉన్న పది సంవత్సరాల్లో ఐదు సంవత్సరాల కాలం ముగిసింది. మిగిలిన ఐదు సంవత్సరాల కాలమైన ఆ ఎక్విప్‌మెంట్ నిర్వహణ కొరకు సిబ్బందిని ఏర్పాటు చేస్తారేమోనంటే, సిబ్బంది వచ్చే పరిస్థితి కనబడడం లేదు. అందుకు కారణం సిబ్బందికి సరైన వేతనాలు అందడం లేదని తెలిసింది. ఆ ఎక్విప్‌మెంట్ నిర్వహణ గురించి నేను అడగ్గా, అక్కడి సిబ్బంది చెప్పినదేమిటంటే, రాయలసీమ డెవలప్‌మెంట్ ట్రస్ట్ అనే పేరుగల స్వచ్ఛంద సంస్థ నెలకు పదహేను వేల రూపాయలను ఇస్తోందని, ఆ సొమ్ముతో ఎక్విప్‌మెంట్ నిర్వహణ జరుగుతోందని, డెప్యుటేషన్ పద్ధతిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ నుంచి గానీ, మెడికల్ కాలేజీ నుంచి గానీ సిబ్బంది అక్కడ పనిచేస్తున్నారని, వారి ద్వారా క్యాన్సర్ యూనిట్ కేంద్రంలో ఎక్విప్‌మెంట్ నిర్వహణ కొనసాగుతోందని చెప్పడం జరిగింది.

అధ్యక్షా, విశాఖపట్నం, గుంటూరు మరియు తిరుపతి నగరాల్లో కూడా ఇట్లాంటి యూనిట్‌లున్నాయి. కానీ, కర్నూలు నగరం నందు ఉన్న క్యాన్సర్ యూనిట్‌కు కడప మరియు అనంతపురం జిల్లాల నుంచి ప్రజానీకం ప్రాథమిక చికిత్స కోసం కర్నూలు నగరానికి వెళ్లడం జరుగుతోంది. నేను ఒకటే ఆలోచించాను. నిర్వహణకు డబ్బులేవు, ప్రభుత్వాసుపత్రులకు వైద్యం నిమిత్తం రోగులు వెళ్తే అక్కడ ఆసుపత్రి భవన పైపెచ్చులు పడిపోయే పరిస్థితి కనబడుతోంది. మురికివాడలను తలపించే రీతిలో వైద్య, ఆరోగ్య శాఖ పరిధిలోని ప్రభుత్వాసుపత్రులున్నాయి. వైద్య, ఆరోగ్యశాఖకు నిధులున్నప్పటికీ నిర్వహణ ఎందుకింత అధ్వాన్నంగా ఉందనే కోణంలో నేను ఆలోచించడం జరిగింది. ఆరోగ్యశ్రీ పథకం వల్ల ప్రభుత్వాసుపత్రులకు రోగులెవరు రావడానికి ఇష్టపడడం లేదు. అందరూ ఆ పథకం పరిధిలోగల ప్రైవేట్ ఆసుపత్రులకు వైద్యం నిమిత్తం రోగులు వెళ్తున్నారనేది సత్యం. నిర్వహణ బాధ్యత సరిగ్గా లేదనేది అందరికి తెలిసిందే.

అధ్యక్షా, ఆరోగ్యశ్రీ పథకం లక్ష్యం బాగుండొచ్చు. నేను ఆ పథకాన్ని విమర్శించదలచుకోలేదు. కానీ, ఆ పథకంలోని లోటుపాట్ల వల్ల ఇతరత్రా ప్రజాప్రయోజనానికి, పేదవాళ్లకు ఉపయోగపడే సంస్థలను నిర్వీర్యం చేసి, నిర్లక్ష్యం చేసి, అలసత్వానికి లోనై ప్రజలను నష్టపర్చేరీతి విషయమై తెలిసి కొంత బాధపడ్డాను. క్యాన్సర్ రోగులను చూడకపోయినా పర్వాలేదు. క్యాన్సర్ పేషంట్‌కు సంబంధించిన రేడియేషన్ ఇచ్చేటటువంటి పార్ట్, ఒక ఎలిమెంట్ పగిలిపోతే చాలా మందికి రోగాలు ప్రబలే అవకాశం ఉంది. అదే విధంగా అక్కడ సెక్యూరిటీ గార్డ్ లేడు. సెక్యూరిటీని పెంచాల్సిన అవసరముంది. అదే విధంగా ఎ.ఇ.ఆర్.బి. (Atomic Energy Regulation Board) అనేటటువంటి గవర్నమెంట్ ఇన్స్‌స్టిట్యూషన్ నుంచి కూడా భద్రత కల్పించాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ప్రభుత్వానుపత్రి నిర్వహణకే డబ్బులు లేనటువంటి పరిస్థితుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన ఆర్థికంగా బలంగా లేనటువంటి ఒక శాసనసభ్యుడెవరైనా అనారోగ్యానికి గురైతే, వారికి ప్రభుత్వ ఖర్చుతో వైద్యం చేస్తే తప్పులేదు. కానీ గత ప్రభుత్వంలో ఆనాటి ముఖ్యమంత్రి గారికి అత్యంత ప్రీతిపాత్రుడైనటువంటి ఒక శాసనసభ్యుడు ఆరోగ్యం బాగోలేదని వెళ్లితే, అమెరికా దేశానికి వైద్యం నిమిత్తం వెళ్లడానికి కోటి రూపాయలను వైద్య ఖర్చుల నిమిత్తం అడ్వాన్స్ ఇచ్చినటువంటి ఘనత గత ప్రభుత్వానికుంది. అరవై లక్షల రూపాయల మేరకు వైద్య బిల్లులను ఆ శాసనసభ్యుడికి చెల్లిస్తే, వైద్య శాఖాధికారులు అరవై లక్షల రూపాయల బిల్లులిచ్చారు, నలభై లక్షల రూపాయల మేరకు రావల్సిన బిల్లులు ఇవ్వమని సదరు శాసనసభ్యుడిని వైద్యశాఖాధికారులు కోరుతూ ఉద్యోగాలు పోతాయని మొరపెట్టుకుంటే కూడా బిల్లులు ఇవ్వలేనటువంటి పరిస్థితి అందరికి తెలిసిందే. గతంలో అదే శాసనసభ్యుడు అగ్రకులాలకు చెందిన వ్యక్తి. అదే విధంగా బడా కాంట్రాక్టరు. జలయజ్ఞంలో వేల కోట్ల రూపాయలను అక్రమంగా సంపాదించిన వ్యక్తి. అట్లాంటి శాసనసభ్యులకు గానీ, ఇతరులకు గానీ అధికారపార్టీలో ఎవరున్నప్పటికి ప్రజాప్రయోజనార్థం కాకుండా సొంత ప్రయోజనాలకు ఉపయోగించిన ప్రజల సొమ్ము ఏదైనా ఉంటే ఆ మొత్తం సొమ్మును రికవరీ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉంది. సంబంధిత శాఖామాత్యుల వారికి సభాముఖంగా విన్నవిస్తున్నాను. దయచేసి ఒక సభా కమిటీని ఏర్పాటు చేయండి. వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రజల సొమ్మును వినియోగించిన ఏ వ్యక్తి నుంచైనా సరే, ఆర్థికంగా మదించినటువంటి వ్యక్తులనుంచి ఆ మొత్తాన్ని రాబట్టి పేద ప్రజల ప్రయోజనార్థం వినియోగించండి. ప్రభుత్వ వైద్య సదుపాయల కల్పనకు, ప్రభుత్వానుపత్రుల్లో సిబ్బంది ఏర్పాటు కోసం, వైద్యం కొరకు వచ్చే పేద రోగుల మందుల కొనుగోలు కోసం ఆ రికవరీ చేసిన సొమ్మును వినియోగించండి. గౌరవ మంత్రి గారు నేను ప్రస్తావించిన అంశాలపైన ప్రత్యేక చొరవ తీసుకోవాల్సిందిగా తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎస్.బి.అంజాద్‌బాషా(కడప): అధ్యక్షా, కడప నగరంలో గతంలో మెడికల్ కళాశాల ఉండేది కాదు. తరువాత దివంగత స్వర్గీయ డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత కడప నగరంలో రాజీవ్ గాంధీ ఇన్స్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్‌స్ (రిమ్స్) అనే పేరుతో 2006వ సంవత్సరంలో మెడికల్ కళాశాలను స్థాపించడం జరిగింది. ఆనాటి నుంచి నేటి వరకు కూడా రిమ్స్ ప్రజలకు మెరుగైన వైద్యసౌకర్యాన్ని కల్పిస్తోంది. 2013-14 వ సంవత్సరానికి గాను రిమ్స్ ఆసుపత్రిలో వైద్య విద్యకు సంబంధించిన పి.జి.కోర్సులను కూడా ప్రారంభించడం జరిగింది. పి.జి.కోర్సుల ఏర్పాటుకు సంబంధించిన మంజూరు రిమ్స్ మెడికల్ కళాశాలకు లభించింది కాబట్టి As per M.C.I. norms, రిమ్స్ ఆసుపత్రికి M.R.I. scanning machine కావల్సివస్తుంది. అదే విధంగా రిమ్స్ ఆసుపత్రికి రేడియాలజీ డిపార్ట్‌మెంటుకు Mammography machine కూడా కావల్సి వస్తుంది. రిమ్స్ నందు మెటర్నిటీ బ్లాక్ ఉంది. నిత్యం ఎక్కువ సంఖ్యలో రిమ్స్‌కు వైద్యం కొరకు వచ్చే గర్భిణీ స్త్రీలకు ఆ బ్లాక్ సరిపోవడం లేదు. రిమ్స్ నందు సరైన బెడ్స్ వసతి లేనందున ఒకే బెడ్ పైన ఇద్దరు రోగులకు ఇవ్వడం జరుగుతోంది. కాబట్టి ప్రత్యేకంగా మరొక మెటర్నిటీ బ్లాక్‌ను రిమ్స్ నందు ఏర్పాటు చేయవల్సిందిగా గౌరవ వైద్య, ఆరోగ్యశాఖామాత్యులను తమరి ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, కడప మెడికల్ కళాశాలకు ఇప్పటికే పి.జి.కోర్సులు మంజూరైనాయి. అవసరం మేరకు సిబ్బంది రిమ్స్ నందు లేదు. రిమ్స్‌లోని న్యూరాలజీ, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ, న్యూరోసర్జరీ, యూరాలజీ, ప్లాస్టిక్ సర్జరీ మరియు పిడియాట్రిక్ డిపార్ట్‌మెంట్లల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్స్ కొరత ఉంది. సత్వరమే అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్ట్‌ల భర్తీకి ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. సత్వర ప్రభుత్వ చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత గౌరవ వైద్య, ఆరోగ్య శాఖామాత్యులను కోరుతున్నాను.

శ్రీ పాశం సునీల్‌కుమార్(గుడూరు): అధ్యక్షా, మాట్లాడే అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈరోజున రాష్ట్రం విడిపోయిన తరువాత ఆంకాలజీ యూనిట్స్ విశాఖపట్నంలోని అమెరికన్ ఆసుపత్రి నందు, తిరుపతి నందలి స్విమ్స్‌లో మాత్రమే కొంత వరకు పనిచేస్తున్నాయి. కర్నూలు, గుంటూరు మరియు కాకినాడ నందు కూడా పూర్తి స్థాయిలో ఆంకాలజీ యూనిట్స్ పనిచేయడం లేదు. మీద్వారా ప్రభుత్వానికి ఒకటే విషయాన్ని తెలియజేస్తున్నాను. ఈరోజున హైదరాబాద్ నగరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించినటువంటి వైద్యులెవరైతే ఉన్నారో వాళ్లందరిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదిలీ చేసినట్లైతే సర్జికల్ ఆంకాలజీ అయితేనేమి, మెడికల్ ఆంకాలజీ అయితేనేమి బాగుపడి వైద్యం కొరకు ప్రభుత్వాసుపత్రులకు నిత్యం వచ్చే పేద ప్రజానీకానికి ఎంతో మేలు జరుగుతుంది. కాబట్టి ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకుని వైద్య సదుపాయాల మెరుగుకై కృ
షిచేయవల్సిందిగా తమ ద్వారా గౌరవ మంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

డా. కామినేని శ్రీనివాస్ (కైకలూరు): అధ్యక్షా, అనంతపురం నగరంలో కోబాల్ట్ టెలిథెరపి అనేటటువంటి ఒక ఎక్విప్‌మెంట్ క్యాన్సర్ యూనిట్ కేంద్రం నందు 2014 మే మాసం వరకు పనిచేయనటువంటి మాట నిజమే గానీ జూన్ మాసం నుంచి ఎ.ఇ.ఆర్.బి. (Atomic Energy Regulation Board) ద్వారా సిబ్బంది విధులు నిర్వహిస్తోంది. ఒక అసోసియేటెడ్ ప్రొఫెసర్, ఒక అసిస్టెంట్ ప్రొఫెసర్, ఒక రేడియేషన్ సేఫ్టి ఆఫీసర్, ఒక రేడియేషన్ టెక్నాలజిస్ట్, రేడియో థెరపి టెక్నాలజిస్ట్ అక్కడ విధులు నిర్వహిస్తున్నారు. దయచేసి గౌరవ సభ్యులకు తమరి ద్వారా ఒక విషయాన్ని విన్నవిస్తున్నాను. రాష్ట్ర విభజనానంతరం బాగా దెబ్బతిన్నది మెడికల్ ఫీల్డ్. ఎందుకంటే, ప్రైవేట్ సెక్టార్‌లో ఉన్న ఇంపార్టెంట్ కార్పొరేట్ హాస్పిటల్స్ మన దగ్గర ఉండడం కాదు, గవర్నమెంట్ సెక్టారులో ఉన్న ఉస్మానియా, గాంధీ, నీలోఫర్, నిమ్స్, మెటర్నిటీ ఆసుపత్రులతోపాటు ఎం.ఎన్.జి. క్యాన్సర్ యూనిట్ వంటి కాంప్రెహెన్సివ్ క్యాన్సర్స్ యూనిట్ వంటివి రాష్ట్ర విభజన వల్ల మనకు దక్కకుండా పోయాయి. ఓల్డ్ జనరేషన్ కోబాల్ థెరపి యూనిట్లు మన దగ్గర ఉన్నాయి. వైజాగ్, కాకినాడ, విజయవాడ, గుంటూరు, కర్నూలు మరియు అనంతపురం నందు కోబాల్ థెరపి యూనిట్లున్నాయి. అయితే, కాంప్రెహెన్సివ్‌గా కొత్త యూనిట్స్‌ను ఆర్.సి.సి.గా స్టార్ట్ చేయడానికి అవసరమైన రేడియేషన్, సర్జికల్ మరియు మెడికల్ ఆంకాలజీ ట్రీట్‌మెంట్ నిమిత్తం నెల్లూరు, కర్నూలు, గుంటూరు నందు ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. నెల్లూరు నందు సత్వర ఏర్పాటుకుగాను కేంద్ర ప్రభుత్వం నుంచి మంజూరు వచ్చేందుకు అవకాశం ఉంది. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం మాటిచ్చింది. నెల్లూరు నందు రెడ్‌క్రాస్ సొసైటీ మరియు నెల్లూరు మెడికల్ కళాశాలతో కలిపి కాంప్రెహెన్సివ్ యూనిట్‌ను త్వరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను.

MR SPEAKER: Question No. 173 (134)

ప్రశ్న నెం. 173 (134) సర్వశ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి, గుమ్మనూరు జయరాం, వై.విశ్వేశ్వరరెడ్డి, రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన మానవ అభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:-

అ) అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు, త్రాగునీరు వంటి ప్రాథమిక సౌకర్యాలు లేని విషయం ప్రభుత్వ దృష్టికి తేబడిందా;

ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

ఇ) ఈ పాఠశాలల్లో సదురు సౌకర్యాలను ఎప్పటిలోగా సమకూర్చడమవుతుంది?

మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ గంటా శ్రీనివాసరావు) గారి సమాధానం:

అ) అవునండి

ఆ) 01-04-2014 తేదీ నాటికి 45,663 పాఠశాలలకు గాను 943 ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే మరుగుదొడ్ల సౌకర్యాలను కలిగిలేవు. త్రాగునీటి సౌకర్యాలు 45,663 పాఠశాలలన్నింటిలో లభ్యంగా ఉన్నాయి.

ఇ) 943 పాఠశాలల్లో మరుగుదొడ్లను సమకూర్చడానికి ఇప్పటికే చర్యను ప్రారంభించడమయింది. నిర్మాణం పని జరుగుతున్నది.

శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి(చంద్రగిరి): అధ్యక్షా, ప్రభుత్వాధికారులు గౌరవ మంత్రి గారికి చాలా అన్యాయమైన రిపోర్టునిచ్చారు. సభలో చాలా మంది శాసనసభ్యులున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం 45,663 ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో త్రాగునీటి వసతి ఏర్పాటు ఉందనే సమాధానాన్ని అధికారులు మంత్రిగారికి ఇచ్చారంటే చాలా విడ్డూరంగా ఉంది. ఆ విషయమై సహచర శాసనసభ్యులు కూడా స్పందించాల్సిన అవసరముంది. మంత్రులకు సమాచారాన్నిచ్చేటప్పుడు అధికారులు ఆలోచించి సమాచారాన్నివ్వాల్సి ఉంటుంది.

అదే విధంగా 943 ప్రభుత్వ పాఠశాలల్లో తప్ప మిగితా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కూడా మరుగుదొడ్ల సౌకర్యం ఉందని గౌరవ మంత్రి గారు సమాధానంలో చెప్పడం జరిగింది. అది వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. అధికారులు కరెక్టుగా రిపోర్ట్‌నిచ్చారా, తప్పుగా ఇచ్చారనే విషయాన్ని వారి విజ్ఞతకే వదిలేస్తున్నాను. సుప్రీంకోర్టు ఈరోజున ఒక కమిటీని ఏర్పాటుచేసింది. సాక్షాత్తు గౌరవ ముఖ్యమంత్రి గారి జిల్లా అయిన చిత్తూరు జిల్లాలో ఆ కమిటీ పర్యటిస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉన్నాయా, లేదా అనే విషయమై నిర్ధారించడానికి క్షేత్రస్థాయిలో ఆ కమిటీ పర్యటిస్తోంది. సుప్రీంకోర్టు నియమించిన కమిటీ జిల్లాలో పర్యటిస్తోంది. ఆ విషయం గౌరవ మంత్రి గారి దృష్టికి వచ్చిందో, లేదో తెలియదు. గౌరవ మంత్రి గారికి ఈ సందర్భంగా విద్యార్థులకు సంబంధించిన రెండు, మూడు అంశాలను ప్రస్తావించదలిచాను.

అధ్యక్షా, ప్రభుత్వం గతంలో ప్రభుత్వ పాఠశాలల్లో 8, 9 మరియు 10వ తరగతి చదువుకుంటున్న ఆడపిల్లలకు ప్యాడ్స్ సరఫరా చేసేది. ప్రస్తుతం ప్యాడ్స్ సప్లై చేయడం నిలిపివేయబడింది. పేద ఆడపిల్లలు చదువుకుంటున్న ప్రభుత్వ పాఠశాలల్లో ప్యాడ్స్ సప్లైని తిరిగి పునరుద్దరించవల్సిందిగా సభాముఖంగా కోరుతున్నాను.

అదే విధంగా ప్రభుత్వ పాఠశాలల్లోని సైన్స్ ల్యాబరెటరీల్లో సరైన ఎక్విప్‌మెంట్స్ లేవు. ఆ విషయమై గౌరవ మంత్రి గారిని దృష్టిసారించమని సభాముఖంగా మనవిచేస్తున్నాను. అదే

విధంగా ప్రభుత్వ పాఠశాలల్లో సైన్స్, ట్రాయింగ్, క్రాఫ్ట్ టీచర్ల కొరత ఉంది. సత్వర ఖాళీ టీచర్ పోస్ట్‌లను భర్తీ చేయవల్సిందిగా గౌరవ మంత్రి గారిని వేడుకుంటున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో వాచ్‌మెన్స్, అటెండర్స్ పూర్తిస్థాయిలో లేరు. తద్వారా అసాంఘిక కార్యక్రమాలకు కొన్ని ప్రభుత్వ పాఠశాలలు నిలయాలుగా మారాయి. ఇంకో ముఖ్యమైన అంశం. జిల్లాలోని ఒక ప్రభుత్వ పాఠశాలకు పది కంప్యూటర్స్‌ను ప్రభుత్వం ఇచ్చింది. కానీ కంప్యూటర్ ఆపరేటర్స్ మాత్రం లేరు. తద్వారా పది కంప్యూటర్స్ పాడై మరుగునపడే పరిస్థితి నెలకొంది. గౌరవ మంత్రి గారు కంప్యూటర్ విద్యను మెరుగుపరుస్తామనే మాటలను చెబుతున్నారు. కాబట్టి కంప్యూటర్ ఆపరేటర్స్ నియామకంపైన గౌరవ మంత్రి గారు దృష్టి సారించవల్సిందిగా సభాముఖంగా కోరుతున్నాను. ప్రభుత్వ పాఠశాలలకు ఆటస్థలాలు లేవు. ప్రభుత్వ భూముల్లో ప్రభుత్వ పాఠశాలలకు అవసరమైన ఆటస్థలాలను ఏర్పాటు చేయవల్సిందిగా సభాముఖంగా కోరుకుంటున్నాను.

...

గ్రౌండ్స్ లేవు, ప్రభుత్వ భూముల్లో గ్రౌండ్స్ ఫెసిలిటీ కల్పించవలసిందిగా కోరుతున్నాను. స్కూల్స్‌లో క్లర్క్స్ లేకపోవడం వల్ల హెచ్.ఎం.లు క్లర్క్ డ్యూటీ చేస్తున్నారు. కానీ హెచ్ఎం. డ్యూటీ ఎవరు చేయాలో అర్థం కావడం లేదు అధ్యక్షా. ప్రతి స్కూల్‌లో క్లర్క్స్‌ను ఏర్పాటు చేయాలి. ఈరోజు ఉన్నటువంటి విద్యా ప్రపంచంలో ప్రైవేటు స్కూల్స్‌కు దీటుగా ప్రభుత్వ స్కూల్స్ ఉంచాలి. ఎందుకంటే మంచి నైపుణ్యత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారు. ఫెసిలిటీస్ కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిందిగా మీ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి గారు..

శ్రీ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి(కావలి) : అధ్యక్షా, ఈరోజు మనం చూస్తున్నాం, మన పాఠశాలలు అయితే నేమి, కాలేజీలు అయితే నేమి, ఏ విధంగా ఇబ్బందులు ఉన్నాయో, ముఖ్యంగా ఏవైతే మనం విదేశాలకు వెళ్లి చూస్తే మంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, గ్రౌండ్స్, గార్డెన్స్ గానీ ఉన్నాయంటే అదోక మంచి విశ్వవిద్యాలయమో, కాలేజి, లేదా స్కూల్ అయి ఉంటుంది. ఈరోజు మన రాష్ట్రం చూస్తే కాలేజెస్, స్కూల్స్ ఎంత దుర్భర స్థితిలో ఉన్నాయో మనందరికి తెలుసు. ముఖ్యంగా నేను చెప్పేదేమనగా ఈరోజు చంద్రబాబు నాయుడు గారు మన ఆంధ్రప్రదేశ్‌ను సింగపూర్‌గా చేస్తామంటున్నారు. కాబట్టి మన స్కూల్స్‌ను సింగపూర్‌లో స్కూల్స్ ఏవిధంగా ఉన్నాయో అదే విధంగా చేయాలని కోరుకుంటున్నాను.

అదే విధంగా కేంద్రం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించినా పైకా, పంచాయితీ యువ క్రీడా అభయాన్ పథకాన్ని పెట్టారు. రాష్ట్రంలోని ఎన్ని మండలాల్లో ఇంప్లిమెంట్ చేస్తోంది అందుకు ఏవిధంగా నిధులు సమకూర్చారో తెలియజేయవలసిందిగా కోరుతున్నాను. అదే విధంగా మా నెల్లూరు జిల్లాలో 46మండలాలు ఉన్నాయి. 46మండలాల్లో ఈ పథకం ఏ విధంగా

జరుగుతుంది. కావలి నియోజక వర్గంలో మినిస్టీడియం 2004వ సంవత్సరానికి ముందే శిలాఫలకం వేసి ఉన్నారు. దానిని 2012వ సంవత్సరంలో మరలా ఇంకోసారి శిలాఫలకం వేశారు. కానీ ఇంత వరకు దానిని ప్రారంభించిన పరిస్థితి లేదు. అది ఎప్పుడు ప్రారంభిస్తారు. ఏ విధంగా ఫండ్స్ అరేంజ్ చేస్తారు. కావలిలో జిల్లా పరిషత్ హైస్కూల్ ఉంది, దానిని 1919–1920 ప్రారంభించబడింది. దానికి సుమారు 20 ఎకరాల భూమి ఉంది. కొంతమంది రియల్ ఎస్టేట్ కోసం ఆ గ్రౌండ్‌ను, బిల్డింగ్‌ను విడదీస్తూ మధ్యలో ఒక రోడ్ వేశారు. దానివలన స్కూల్ గ్రౌండ్ సెపరేట్ అయ్యాయి. ఒక నాయకుడు రెండు ఎకరాలు ఆక్యుపై చేసి ఇళ్ల స్థలాలుగా చేసి అమ్ముకున్న దాఖలాలు ఉన్నాయి. వీటన్నింటిపై సమగ్ర దర్యాప్తు జరిపించి కనీసం 2019 వాటికి పూర్వ వైభవం తీసుకురావాలి.

మిస్టర్ స్పీకర్ : శివరామరాజు గారు..

శ్రీ వి.వి.శివరామ రాజు (ఉండి): ప్రభుత్వ పాఠశాలలో కొన్నిచోట్ల మౌలిక వసతులు కల్పిస్తుంది. కొన్నిచోట్ల కల్పించాల్సి ఉంది. మౌలిక వసతులు ఏర్పాటు చేసిన చోట్ల మెయింటెనెన్స్ ఉండటం లేదు, డోర్ ఊడిపోతే కనీసం చిన్న బందు వేసుకుంటే సరిపోతుంది అటువంటివి కూడా మెయింటెనెన్స్ చేయడం లేదు. అదేవిధంగా ఎలక్ట్రిషియన్స్‌ను కానీ, త్రాగునీరుపై గానీ మెయింటెనెన్స్ సరిగా ఉండటం లేదు. ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇస్తున్నాం. ఇచ్చిన సదుపాయలపై ప్రాపర్‌గా మెయింటెనెన్స్ ఉండే విధంగా ఎంఇఓ.లుకు గానీ మరెవరికైనా బాధ్యతలు ఇచ్చి సిస్టమేటిక్‌గా ఆర్గనైజ్ చేయలని కోరుతున్నాను. అదే విధంగా కొన్ని స్కూల్స్‌లో చిన్న, చిన్న వసతులు ఏర్పాటు చేసుకోవల్సి ఉంది వాటిపై కూడా దృష్టి పెట్టవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : మినిష్టర్ గారు.

శ్రీ గంటా శ్రీనివాసరావు(భీమిలి) : అధ్యక్షా, సోదరులు భాస్కరరెడ్డి గారు, ప్రతాప్ రెడ్డి, శివరామరాజు గారు కొన్ని సలహాలు సూచనలు చెప్పారు. అయితే, ఇక్కడ నేను చెప్పిన దాంట్లో వాస్తవాలు లేవు, అధికారులు తప్పు దారి పట్టిస్తున్నట్లుగా సోదరులు భాస్కర రెడ్డి అంటున్నారు. దీంట్లో అన్నీ వాస్తవాలే అధ్యక్షా. ఈ విద్యా వ్యవస్థపై ప్రభుత్వం ఒక శ్వేత పత్రం విడుదల చేసింది. ఆ శ్వేత పత్రంలో కూడా మనం అనుకున్న ఇబ్బందులు ఏయే, సమస్యలు ఉన్నాయో చెప్పడం జరిగింది. ఆ శ్వేత పత్రాన్నే మళ్లీ ఎండార్స్ చేసినట్లు చెప్పారు. సంతోషం. కానీ డ్రింకింగ్ వాటర్ అన్నీ స్కూల్స్‌లో ఉన్నాయి అని చెప్పిన సమాధానం ఎలా ఉందంటే కంటిన్యూషన్ ప్రాసెస్ కొన్ని స్కూల్స్‌లో మున్సిపల్ ట్యాప్ ఉంటే మున్సిపల్ కనెక్షన్, పంచాయితీ ట్యాప్ ఉంటే పంచాయితీ ట్యాప్ కనెక్షన్ ఇచ్చాం. అక్కడ లేకపోతే బోర్స్ వేశారు. అవి కూడా లేకపోతే, క్యాన్స్, పాట్స్ ఉంచి వాటర్ సప్లై చేస్తున్నాం.

అంతే తప్ప, అన్నీ స్కూల్స్‌కు ట్యాప్ ఇచ్చామని చెప్పడం లేదు. ఖచ్చితంగా డ్రింకింగ్ వాటర్ ప్రతి స్కూల్‌లో ఏదోక మార్గం ద్వారా సరఫరా చేస్తున్నాం. అలాగే టాయ్‌లెట్స్‌కు సంబంధించి 943 స్కూల్స్‌లో టాయ్‌లెట్స్ లేవని చెప్పాం. అవి మొన్న అనంతపురం నుండి జెకె.రాజు అనే ఒకాయన సుప్రీం కోర్టులో కేసు వేశారు దానిపై రిపోర్ట్ సబ్మిట్ చేస్తూ 13 జిల్లాలలో 943 స్కూల్స్‌లో టాయ్‌లెట్స్ లేని స్కూల్స్‌ను గుర్తించి వాటికి సంబంధించి పనులు స్టార్ట్ చేశాం. దానితోపాటు స్కూల్స్‌కు టాయ్‌లెట్స్ కానీ, డ్రింకింగ్ వాటర్‌కు సంబంధించి మెయింటెనెన్స్ గ్రాంట్, స్కూల్ గ్రాంట్, సర్వశిక్షాభియాన్ కానీ ఆర్ఎంఎస్ఇ కింద ఇప్పటికే ఒక్కో స్కూల్‌కు ఇంతాని ఇస్తున్నాం. దానిగా సరిగా ఖర్చు చేయడం లేదనే ఈ మధ్య గైడ్‌లైన్స్ ఇచ్చి స్కూల్ విద్యార్థుల సంఖ్యను బట్టి ఖర్చు పెట్టమని స్పెసిఫిక్ గైడ్‌లైన్స్ ఇచ్చాం. తప్పకుండా త్వరలోనే ఇవన్నీ సరిచేసి మంచి ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇతర సదుపాయాలన్నీ కల్పిస్తాం. అలాగే కంప్యూటర్ ఎడ్యుకేషన్ గురించి అడిగారు. ఇదికూడా గత ప్రభుత్వంలో చేసిన కార్యక్రమమే. 2008లో దాదాపు 5, 6 Instituteలకు కంప్యూటర్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది. అది 2013తో కంప్లీట్ అయింది. అవి చాలా స్కూల్స్‌లో నిరుపయోగంగా ఉన్నాయి. ఈరోజు సాయంత్రం 4.30నిమి.లకు ఆ ఏజెన్సీస్‌ను రమ్మన్నాను, ఏం చేయాలి, కొనసాగించాలా లేదా కొత్త ఏజన్సీలకు అప్పగించాలనేది డిస్కస్ చేసి తెలుసుకుంటాం. దానితోపాటు గరల్స్‌కు ప్యాడ్స్ గతంలో ఇచ్చారు అనే విషయాన్ని పరిశీలిస్తాం. దానితోపాటు ప్రతి స్కూల్స్‌కు కాంపౌండ్ వాల్స్, వాచ్‌మెన్స్ నియామకం కూడా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఈ విద్యా వ్యవస్థపై ప్రభుత్వానికి స్పష్టంగా ఒక విజన్ ఉంది. ఈ విద్యా వ్యవస్థలో సమూలమైన మార్పులు తేవాల్సిన అవసరం ఉంది. నిన్న గుంటూరులో కూడా చెప్పడం జరిగింది. విద్యావ్యవస్థ ఎలా ఉందంటే ఒక కదులు తున్న చెక్క గుర్రం లాగా ఉంది. ఎప్పుడూ మూవ్‌మెంట్ ఉంటుంది కానీ ముందుకు కదలడం లేదు. ఒక నాలెడ్జ్ హబ్ స్టేట్‌గా తయారు చేయడం కోసం ఈ ప్రభుత్వ ధ్యేయంగా పెట్టుకుంది. అందుకే బడ్జెట్‌లో కూడా హయ్యస్ట్ అలకేట్ ఇచ్చాం. ఖచ్చితంగా విద్యావ్యవస్థలో మార్పులు తెస్తాం మంచి క్వాలిటీ ఎడ్యుకేషన్ అందిస్తాం. సోదరులు ప్రతాప్‌రెడ్డి గారు అడిగిన పైకా గేమ్‌కు సంబంధించి ఇది sports డిపార్ట్‌మెంట్ చూస్తున్నారు. అయినా సరే పైకా గేమ్స్‌ను తప్పకుండా అన్నీ జిల్లా , మండల కేంద్రాల్లో కూడా పైకా గేమ్స్ ఖచ్చితంగా ఇంప్లిమెంట్ చేస్తాం. కావలి స్కూల్ గురించి సమాచారం ఇచ్చారు. దానిని కూడా పరిశీలిస్తాం. శివరామ రాజు చెప్పిన వాటిని కూడా తప్పకుండా పరిశీలిస్తాం.

MR.SPEAKER; Question No.16-C (135) Minister for Finance and Commercial Taxes.

ప్రశ్న నెంబరు 16-సి (135)

డా.వల్లభనేని వంశీ మోహన్.

గౌరవ నీయులైన ఆర్థిక మరియు వాణిజ్య పన్నుల శాఖా మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా.

ఎ) రాష్ట్రంలోని విమానయాన టర్బైన్ ఇంధనం పై వ్యాట్‌ను తగ్గించేందుకు ప్రభుత్వం వద్ద ఏదేని ప్రతిపాదన ఉందా ?

బి) అయితే, ఆ వివరాలు ఏమిటి?

సి) దీని వల్ల ప్రభుత్వంపై పడే భారం పరిమాణం ఎంత ?

డి) రాష్ట్రంలో విమానయాన నిర్వహణను పెంచే ందుకు ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలేమిటి ?

ఆర్థిక మరియు వాణిజ్య పన్నుల శాఖా మంత్రి (శ్రీ యనమల రామకృష్ణుడు) గారి సమాధానం.

ఎ) అవునండి.

బి) ప్రస్తుతం 2005, ఆంధ్రప్రదేశ్ విలువ ఆధారిత పన్ను (ఎపి వ్యాట్) చట్టం కింద విమానయాన టర్బైన్ ఇంధనం (ఎటిఎఫ్)పై 16శాతం చొప్పున పన్నును విధించడమవుతున్నది. పన్ను రేటును ఒక శాతానికి తగ్గించే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

సి) అవశేష ఆంధ్రప్రదేశ్‌లో పన్ను రేటు 16 శాతం చొప్పున విమానయాన ఇంధన టర్బైన్ సంభావ్య రెవెన్యూ సంవత్సరానికి రూ.27.00 కోట్లు. ఒకవేళ విమానయాన టర్బైన్ ఇంధనంపై పన్ను రేటును ఒక శాతానికి తగ్గించడం వల్ల, రాష్ట్రం భరించాల్సిన రాబడి నష్టం సుమారుగా సంవత్సరానికి రూ.25.32 కోట్లుగా ఉంటుంది.

డి) విజయవాడ, రాజమండ్రి, కడప వద్ద విమానాశ్రయాల స్థాయిని పెంచడం కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారతీయ విమానాశ్రయాల సంస్థతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. భారతీయ విమానాశ్రయాల సంస్థ ఈ విమానాశ్రయాల అభివృద్ధిని చేపడుతున్నది. 2014, ఆంధ్రప్రదేశ్ పునర్‌వ్యవస్థీకరణ చట్టం ప్రకారం, విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, విమానాశ్రయాలను అంతర్జాతీయ ప్రమాణాల స్థాయికి పెంచాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

విశాఖపట్నం వద్ద ప్రస్తుతమున్న విమానాశ్రయాన్ని భారతీయ నౌకాదళం నిర్వహిస్తున్నది. విశాఖపట్నం వద్ద గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అభివృద్ధి పరచడం కోసం ప్రభుత్వం గుర్తించిన నాలుగు స్థలాలను భారతీయ విమానాశ్రయాల సంస్థ బృందం పరిశీలించడమయింది. కేంద్ర ప్రభుత్వ బృందం ఆగస్ట్ మొదటి వారంలో స్థలాలను సందర్శించింది విశాఖపట్నం వద్ద గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధి కోసం సరిపడే స్థలాన్ని గుర్తించే ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉంది. టైర్-2 మరియు టైర్-3 నగరాలకు అనుసంధానాన్ని మెరుగు పర్చేందుకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాంతీయ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాలను వృద్ధి చేసే ప్రతిపాదనలను చేపట్టింది.

కుప్పం, నెల్లూరు, శ్రీకాకుళం వద్ద నో-ఫ్రిల్స్ విమానాశ్రయాలను ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదించి, ఈ నో-ఫ్రిల్స్ విమానాశ్రయాలను అభివృద్ధి చేసేందుకోసం అవసరమైన సహాయాన్ని అందించేందుకు భారతీయ విమానాశ్రయాల సంస్థకు ఆదేశాలను జారీ చేయవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరడమయింది.

...

మిస్టర్ స్పీకర్: వంశీ మోహన్‌గారు.

శ్రీ వల్లభనేని వంశీ మోహన్ (గన్నవరం): అధ్యక్షా, నమస్కారం. మొదటిసారిగా శాసనసభలో ఒక సమస్యను ప్రస్తావించేందుకు అవకాశమిచ్చినందుకు మీకు ధన్యవాదాలు. కొత్తగా ఏర్పడిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు A State for Eco Tourism, Venture Tourism & Religious Tourism గా ప్రకటించడం జరిగింది. ఏ ప్రాంతమైనా అభివృద్ధి చెందాలంటే Rail connectivity, Road connectivity, Port connectivity, Airport connectivity ఇవన్నీ ఉండాలని మనందరకూ తెలిసిన విషయమే.

మనదేశంలో 2011వ సంవత్సరంలో సుమారు 50 మిలియన్ పాసింజర్స్ ట్రాఫిక్ ఉంటే, 2013వ సంవత్సరం వచ్చేటప్పటికి సుమారు 100 మిలియన్స్‌గా ఉంది. వచ్చే 5 సంవత్సరాల్లో 300 మిలియన్స్‌కు పెరుగుతుంది. సివిల్ ఏవియేషన్ ఇండస్ట్రీ అనేది by leaps and bounds పెరుగుతుంది. అదేవిధంగా, ఇండిగో సంస్థ తప్పితే, మిగతా సంస్థలన్నీ కూడా నష్టాల్లో ఉన్నాయి. దీనికి ప్రధాన కారణాలు ఏమంటే Aviation Turbine Fuel (ATF) ని మనం దిగుమతి చేసుకోవడం. డాలర్ విలువతో పోలిస్తే రూపాయి విలువ పతనం చెందటం. మెయిన్ ఆపరేటింగ్ కాస్ట్ Aviation Turbine Fuel. కాబట్టి, ఆపరేటింగ్ కాస్ట్ Almost 50% Aviation Turbine Fuel పై ఆధారపడి ఉంటుంది. ఇది వివిధ రాష్ట్రాలలో కేంద్ర ప్రభుత్వంతో సంబంధం లేకుండా, వివిధ రాష్ట్రాలు Aviation Turbine Fuel (ATF) మీద సేల్స్ టాక్స్, కమర్షియల్ టాక్సెస్, వ్యాట్ వంటి వివిధ రకాల పన్నులు వేయటం జరగుతుంది.

ఇప్పుడు దేశంలో ఉన్న 29 రాష్ట్రాల్లో సుమారు 5 రాష్ట్రాలైతే ATF మీద పన్నులు తగ్గించటానికి ఒప్పుకున్నాయని సివిల్ ఏవియేషన్ మినిష్టరుగారు చెబుతున్నారు.

అదేవిధంగా, వెస్ట్ బెంగాల్ ప్రభుత్వమైతే సుమారు 3సంవత్సరాలపాటు ట్యాక్స్ హాలిడేను ప్రకటించడం జరిగింది. కాబట్టి మన దగ్గర ఎయిర్ కనెక్టివిటీ పెంచడానికి, మధ్యతరగతి ప్రజలకు చార్జీలను అందుబాటులో తేవడానికి, అలాగే పారిశ్రామికవేత్తలు వచ్చేవిధంగా... మన రాష్ట్రంలో కూడా ATF మీద పన్నులు 5 లేదా 10 సంవత్సరాల వరకు ట్యాక్స్ హాలిడే ఇస్తే బాగుంటుందని, ఈ విషయాన్ని సభ దృష్టికి తీసుకురావాలని నా అభిప్రాయం.

మిస్టర్ స్పీకర్: మినిష్టరుగారు.

శ్రీ యనమల రామకృష్ణుడు: గౌరవ సభ్యులు చెప్పినదానిని పరిశీలిస్తాం. Any way it is under consideration.

MR. SPEAKER: Question No.169 (136) Minister for Agriculture.

సర్వశ్రీ చిర్ల జగ్గిరెడ్డి, ఎం.ఎల్.ఎ

అ) రాష్ట్రంలోని అనేక పశు వైద్యశాలలో వైద్యులు, మందుల కొరత ఉన్న విషయం వాస్తవమేనా?

ఆ) కొత్తపేట నియోజకవర్గంలోని పశువైద్యశాలలో వైద్యులు, మందుల కొరత కారణంగా పాడి పరిశ్రమ రైతులు తీవ్రమైన కష్టాలకు గురవుతున్న విషయం ప్రభుత్వం దృష్టికి రావడం జరిగిందా?

ఇ) అయితే, ఆ పశు వైద్యశాలలో కోరిన మేరకు వైద్య సిబ్బందిని నియమించడానికి, మందులను సరఫరా చేయడానికి ప్రభుత్వం తీసుకోనున్న చర్యల వివరాలు ఏమిటి?

వ్యవసాయ, పశు సంవర్ధక శాఖామంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు:

అ) అవునండీ. రాష్ట్రంలో 245 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ల కొరత ఉన్నది. పశు వైద్యశాలలో మందుల (వ్యాధి నిరోధక ప్రణాళికల కోసం) కొరత లేదు.

ఆ) తూర్పుగోదావరి జిల్లా, కొత్తపేట నియోజకవర్గంలో 3వెటర్నరీ అసిస్టెంట్ల సర్జన్లు, 6 వెటర్నరీ అసిస్టెంట్ల పదవులు ఖాళీగా ఉన్నాయి. కొత్తపేట నియోజకవర్గం నుండి మందుల కొరత ఉన్నట్లు సమాచారం లేదు.

ఇ) రాష్ట్రంలో ఖాళీగా ఉన్న వెటర్నరీ అసిస్టెంట్ల సర్జన్లు, వెటర్నరీ అసిస్టెంట్ల (పారా వెట్స్) పదవులను త్వరలో భర్తీ చేయడమవుతుంది. ప్రతిపాదనలు ప్రభుత్వం క్రియాశీలక పరిశీలనలో ఉన్నాయి.

**మందుల సరఫరాఃఃః

కేవలం ఇన్‌చార్జ్‌లును పెట్టి నడపటమే కాని, అక్కడ మందులు రాసే డాక్టరు లేకపోవటం వలన ఇబ్బంది పడే పరిస్థితి ఉంది.

అలాగే మా లంక గ్రామాల్లో పాము కాటుకు, కుక్క కాటుకు చాలా పశువులు చనిపోతున్నాయి. వాటిని దృష్టిలో పెట్టుకుని, మనుషులకు ఏవిధంగా అయితే కుక్కకాటుకు వ్యాక్సిన్, పాము కాటుకు వ్యాక్సిన్ పెడుతున్నారో, అదేవిధంగా లంక ప్రాంతాల్లో ఉన్న నోరులేని జీవాలను కూడా మనతోపాటు సమానంగా చూడాలనే ఉద్దేశంతోనే ఈ విషయాన్ని తమరి దృష్టికి తీసుకొస్తున్నాను.

అలాగే గతంలో మార్కెట్ యార్డులుండేవి. ఆ మార్కెట్ యార్డుల ద్వారా ప్రతీ సంవత్సరం 6నుంచి 9క్యాంపులు నడుపుతూ, మందుల కొరకు కొంత బడ్జెట్ ఇచ్చేవాళ్లు. మరి ఈ మధ్య కాలంలో క్యాంపులు ఎక్కడా జరగటం లేదు. కాబట్టి మీద్వారా గౌరవ మంత్రిగారికి తగిన ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి, ఒకసారి వెరిఫై చేయించి, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ద్వారా, వెటర్నరీ క్యాంప్స్‌ని కూడా నిర్వహించాలని మీద్వారా అడుగుతున్నాను.

చివరిగా, డా.వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డిగారు గతంలో వెటర్నరీ విశ్వవిద్యాలయంలో అదనంగా కాలేజీలు ఇచ్చి, ఈ పోస్టులన్నీ భర్తీ చేసే విధంగా ఏమైనా చర్యలు తీసుకున్నారా అని అడుగుతున్నాను. అదే విధంగా వ్యవసాయంతోపాటు పాడిపరిశ్రమని కూడా ప్రోత్సహిస్తాం అనే మాటను ఏ ప్రభుత్వాలు వచ్చినా చెబుతాయి. మా ప్రాంతంలోని రైతాంగానికి గతంలో పశువులను కొనుకునేందుకు లోన్లు ఇచ్చేవాళ్లు. రైతులకు ఆవిధంగా సహాయం చేయడానికి ప్రభుత్వం దగ్గర ఏమైనా ఆలోచన ఉందా అని మీద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టరు స్పీకర్ఃమినిష్టరు గారు.

...

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట)ఃఅధ్యక్షా, 31.07.2014 నాటికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం యొక్క 13 జిల్లాలో సాంకేతిక సిబ్బంది, అనగా పశు వైద్యులు, పారా వెటర్నరీ ఉద్యోగాల ఖాళీల వివరాలు.

పశువైద్య సహాయక, శస్త్రచికిత్సకు మంజూరైన ఉద్యోగాలు 1525, భర్తీ అయినటువంటివి 1280, ఖాళీలు 245; అదేవిధంగా పారా వెటర్నరీ సిబ్బంది– జూనియర్ వెటర్నరీ ఆఫీసర్‌కు మంజూరైన ఉద్యోగాలు 297, భర్తీ అయినటువంటివి 167, ఖాళీలు 130 ; వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్లకు మంజూరైన ఉద్యోగాలు 593, భర్తీ అయినటువంటివి 495, ఖాళీలు 98 ; లైవ్‌స్టాక్ అసిస్టెంట్‌కు మంజూరైన ఉద్యోగాలు 923, భర్తీ అయినటువంటివి 830, ఖాళీలు 93 ; వెటర్నరీ అసిస్టెంట్‌లకు మంజూరైన ఉద్యోగాలు 1253, భర్తీ అయినటువంటివి

364, ఖాళీలు 889. 2013-14 సంవత్సరంలో 31.07.2014 నాటికి, రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 127 మంది పశువైద్య శస్త్రచికిత్సకులని నియామకం చేయడం జరిగింది. ఖాళీగా ఉన్న సహాయ శస్త్ర చికిత్సకుల, వెటర్నరీ అసిస్టెంట్‌లను భర్తీ చేసే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉంది. దీనికి సంబంధించి చర్యలు కూడా తీసుకోబోతున్నాము.

గౌరవ సభ్యులు శ్రీ జగ్గిరెడ్డి గారు కొత్తపేట శాసనసభ నియోజకవర్గంలో ఖాళీల గురించి అడిగారు. పశువైద్య సహాయ శస్త్రచికిత్సకుల ఖాళీలు 3 ఉన్నాయి. వెటర్నరీ అసిస్టెంట్ పోస్టులు 6 ఖాళీగా ఉన్నాయి. తూర్పుగోదావరి జిల్లాలో 49 వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్‌లు, వెటర్నరీ అసిస్టెంట్‌లు కేవలం 77 మాత్రమే ఖాళీగా ఉన్నాయి. ఆవిధంగా పశువైద్యశాలల్లో సాధారణ విధులు నిర్వహించేందుకు, కనీసం ఒక పశువైద్యుని గాని, పారావెటర్నరీ సిబ్బంది గానీ అందుబాటులో ఉంచాలనీ, సిబ్బంది కొరత కారణంగా ఏ ఒక్క పశువైద్యశాల కూడా మూతపడరాదనీ, అన్ని జిల్లాల పశుసంవర్ధక శాఖ సంయుక్త సంచాలకులకు కూడా సూచనలు జారీచేయడమైనది.

ఔషధాల సరఫరాల విషయంలో ప్రణాళికేతర ఖాతా కింద సంవత్సరానికి ఒక్కొక్క జిల్లా వెటర్నరీ పాలీ క్లినిక్‌కు రూ.2.50లక్షలు, మండల స్థాయి వెటర్నరీ హాస్పిటల్‌కు రూ.2.25లక్షలు, క్లస్టర్ స్థాయి వెటర్నరీ డిస్పెన్సరీకి రూ.2.00లక్షలు, రూరల్ లైవ్ స్టాక్ యూనిట్‌కు రూ.1లక్ష నిధులు కేటాయించడమైనది. దీనికి అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని పశువైద్య సంస్థలకు పశువైద్య ఔషధాలు మరియు పరికరాలు సరఫరా చేయడం జరుగుతోంది. ఆవిధంగా ఇంకా పశుగణాభివృద్ధి, గోపాలమిత్రలకు కూడా ఔషధాలు సరఫరా చేయబడుతున్నాయి.

ఆవిధంగా పశువైద్య ఔషధాలు మరియు పరికరాల కొనుగోలుకి, 2013-14 సంవత్సరానికి, ఔషధాలకి రూ.29కోట్లు కేటాయిస్తే, పరికరాలకు రూ.11కోట్లు కేటాయించడం, 2014-15 సంవత్సరానికి, ఔషధాలకి రూ.29కోట్లు కేటాయిస్తే, పరికరాలకు రూ.11కోట్లు కేటాయించడం జరిగింది. గతంలో వ్యవసాయ మార్కెట్ ద్వారా పశువైద్య శిబిరాలను నిర్వహించేవారం. గౌరవ సభ్యులు శ్రీ జగ్గిరెడ్డి గారి సూచనల ప్రకారం ముస్ముందు వ్యవసాయ మార్కెట్ ద్వారా నిధులు రాబట్టి, పశువైద్య శిబిరాలను నిర్వహించడం జరుగుతుంది.

MR.SPEAKER: Qn.No. 13-C (137) is deemed to have been answered.

ప్రశ్న నెం.13-సి(137)

శ్రీ బోడె ప్రసాద్, -

ఎం.ఎల్.ఏ.

ఎ) రాష్ట్రంలో మార్చడానికి వీలు కాని పట్టాదారు పాస్‌పుస్తకాలను జారీ చేయాలని ప్రభుత్వం యోచిస్తున్న విషయం వాస్తవమేనా ;

బి) అయితే, ఆ వివరాలు ఏమిటి ;

సి) రాష్ట్రంలో నకిలీ పట్టాదారు పాస్‌పుస్తకాలను ఏరివేయడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమిటి?

ఉప ముఖ్యమంత్రి, రెవిన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్లు మంత్రి శ్రీ కే.ఈ.కృష్ణమూర్తి :

ఎ) అవునండీ.

బి) తహశీల్దార్ డిజిటల్ సంతకం కలిగి ఆర్.ఓ.ఆర్./ వెబ్ భూమి సమాచారం ఆధారంగా తయారు చేస్తున్న 12 భద్రతా అంశాలతో, మార్చడానికి వీలుకాని పట్టాదారు పాస్‌పుస్తకాలను రూపొందించి నేరుగా దరఖాస్తుదారుకి తపాలా ద్వారా మీసేవ నుండి జారీ చేయడమవుతుంది.

సి) ఈ క్రింది చర్యలను తీసుకోవడం జరుగుతున్నది.

1) 'ఇ' పాస్ పుస్తకాలను జారీ చేయడమవుతున్నది.

2) ఆధార్ సమాచార సేకరణ పురోగతిలో ఉన్నది.

3) పట్టాదార్ పాస్‌పుస్తకాలు, టైటిల్ డీడ్‌లకు విశిష్ట నంబర్‌ను కల్పించడం.

4) నిజమైన రైతులకు పంట రుణాల మంజూరు సదుపాయం కల్పించడానికి బ్యాంకర్లకు వెబ్ ల్యాండ్‌తో అనుసంధానాన్ని కల్పించడమయింది.

MR.SPEAKER: Now Qn. No.121 (138), Minister for Finance.

ప్రశ్న నెం.121 (138)

సర్వశ్రీ ... కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, గడికోట శ్రీకాంత్ రెడ్డి, ఆదిమూలపు సురేష్, రాజన్నదొర పీడిక, అనీల్‌కుమార్ పోలుబోయిన – ఎం.ఎల్.ఏ.లు

ఎ) రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉందా ;

బి) అయితే, వారి సర్వీసులను ఎప్పటిలోగా క్రమబద్ధీకరించడమవుతుంది ;

సి) అట్టి ఉద్యోగుల జిల్లా వారీ, శాఖ వారీ వివరాలేమిటి?

ఆర్థిక, ప్రణాళికా, వాణిజ్య పన్నులు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు :

ఎ) లేదండీ.

బి) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

సి) జాబితాను సభా సమక్షంలో ఉంచడమయింది.

ప్రభుత్వంలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల శాఖ వారీ వివరాలు

వరుస సంఖ్య	శాఖ	మొత్తం
1.	వ్యవసాయ, సహకార, సచివాలయం శాఖ	5
2.	వ్యవసాయం శాఖ, హెచ్ఓడి	56
3.	ఉద్యానవనాలు, హెచ్ఓడి	1
4.	పశు సంవర్ధక, హెచ్ఓడి	18
5.	వెనుకబడిన తరగతుల సంక్షేమం, హెచ్ఓడి	2
6.	అటవీశాఖ ముఖ్య ప్రధాన సంరక్షణాధికారి, హెచ్ఓడి	70
7.	సాంకేతిక విద్య, హెచ్ఓడి	412
8.	కళాశాల విద్య, హెచ్ఓడి	667
9.	ఇంటర్మీడియట్ విద్య, హెచ్ఓడి	5757
10.	సెకండరీ విద్య, సచివాలయం శాఖ	20
11.	పాఠశాల విద్య, హెచ్ఓడి	714
12.	వయోజన విద్య, హెచ్ఓడి	1
13.	ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వినియోగదారు వివాదాల పరిష్కార కమీషన్	39
14.	ప్రధాన పరిపాలన, సచివాలయం శాఖ	3
15.	సమాచార, పౌర సంబంధాలు, హెచ్ఓడి	1
16.	ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ, సచివాలయం శాఖ	185
17.	వైద్య విద్యా శాఖ డైరెక్టరు, హెచ్ఓడి	155
18.	ప్రజా ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టరు, హెచ్ఓడి	2,473
19.	ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్, హెచ్ఓడి	228
20.	ఆయుర్వేద, యోగ, యునాని, సిద్ధ, హోమియోపతి (ఎవైయుఎస్హెచ్) శాఖ, హెచ్ఓడి	51
21.	పోలీసు డైరెక్టరు జనరల్, ఇన్స్పెక్టరు జనరల్, హెచ్ఓడి	96
22.	జైళ్ళ డైరెక్టర్ జనరల్. ఇన్స్పెక్టరు జనరల్, హెచ్ఓడి	1
23.	భూగర్భ జలాల శాఖ డైరెక్టరు, హెచ్ఓడి	5
24.	ఇంజనీరింగ్-ఇన్-చీఫ్ (పరిపాలన), హెచ్ఓడి	15

..2

25.	ఇంజనీరింగ్-ఇన్-చీఫ్, భారీ సాగునీరు, వరద నియంత్రణ మరియు మురుగుకాలవ శాఖ, హెచ్‌ఓడి	2
26.	చీఫ్ ఇంజనీర్, చిన్నతరహా సాగునీరు, హెచ్‌ఓడి	9
27.	చేనేత, జౌళి శాఖ, హెచ్‌ఓడి	4
28.	ఉపాధి కల్పన, శిక్షణ, హెచ్‌ఓడి	445
29.	భీమా వైద్య సేవలు, హెచ్‌ఓడి	5
30.	హైకోర్టు రిజిస్ట్రార్	18
31.	ఆంధ్రప్రదేశ్ జ్యూడీషియల్ అకాడమీ	1
32.	పురపాలన, హెచ్‌ఓడి 732	
33.	అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమం, హెచ్‌ఓడి	3
34.	వర్క్స్ అకౌంట్ల డైరెక్టరు, హెచ్‌ఓడి	2
35.	పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, సచివాలయం శాఖ	7
36.	పంచాయతీరాజ్, హెచ్‌ఓడి	823
37.	ఇంజనీరింగ్-ఇన్-చీఫ్ (సాధారణ & పంచాయతీరాజ్)	52
38.	చీఫ్ ఇంజనీర్, గ్రామీణ నీటి సరఫరా	107
39.	ఎపిఎఆర్‌డి	1
40.	భూపరిపాలన, హెచ్‌ఓడి	1
41.	ఆబ్కారీ, హెచ్‌ఓడి	1
42.	దేవాదాయం, హెచ్‌ఓడి	8
43.	సాంఘిక సంక్షేమం, హెచ్‌ఓడి	9
44.	గిరిజన సంక్షేమం, హెచ్‌ఓడి	132
45.	మహిళాభ్యుదయ, శిశు సంక్షేమం, హెచ్‌ఓడి	319
46.	బాల నేరస్తుల సంక్షేమం, హెచ్‌ఓడి	5
47.	సాంస్కృతిక వ్యవహారాలు	10
	మొత్తం ఉద్యోగుల సంఖ్య	**13,671**

ప్రభుత్వ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల జిల్లా వారీ వివరాలు

వరుస సంఖ్య	జిల్లా	కాంట్రాక్టు పై పనిచేస్తున్న ఉద్యోగుల సంఖ్య
1.	శ్రీకాకుళం	1321
2.	విజయనగరం	762
3.	విశాఖపట్టణం	631
4.	తూర్పు గోదావరి	1012
5.	పశ్చిమ గోదావరి	1297
6.	కృష్ణ	442
7.	గుంటూరు	803
8.	ప్రకాశం	1043
9.	నెల్లూరు	555
10.	చిత్తూరు	1925
11.	వైఎస్ఆర్ కడప	949
12.	అనంతపురము	1613
13.	కర్నూలు	1318
	మొత్తం	13,671

మిస్టర్ స్పీకర్: కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి గారు

శ్రీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి (నెల్లూరు రూరల్): అధ్యక్షా, రాష్ట్రంలో హోంగార్డులు, అంగన్‌వాడీలు, విద్యావాలంటీర్లు, ఐ.కె.పి., ఎన్.ఆర్.ఇ.జి.ఎస్., వైద్య, ఆరోగ్యం, విద్య, గృహనిర్మాణం, ఆర్టీసీ వంటి వివిధ శాఖలో దాదాపు మూడు లక్షల మంది దాకా ఔట్‌సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిన, డైలీవేజెస్ పద్ధతిన సిబ్బంది పనిచేస్తున్నారని ఉద్యోగ సంఘాల సమాఖ్య లెక్కలు చెప్తున్నాయి. అధ్యక్షా, వీళ్ళు గొడ్డు చాకిరీ చేస్తున్నారు. ప్రతీ పనిలో కూడా ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, కాంట్రాక్ట్ పద్ధతిన, డైలీవేజెస్ పద్ధతిన పనిచేస్తున్న సిబ్బంది పనితీరు చాలా బాధాకరం. తెలుగుదేశం పార్టీ సభ్యులైనా, మేమైనా గత కొంతకాలంగా వాళ్ళు ఆందోళన చేస్తుంటే, వాళ్ళ దీక్షా శిబిరాల వద్దకు వెళ్ళి, మేము అధికారంలోకి వస్తే పర్మినెంట్ చేస్తామని చాలా స్పష్టంగా

చెప్పడం జరిగింది. తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో పేజి నెం.30లో, ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం క్రింద, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే, చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయిన వెంటనే, వారందరినీ పర్మినెంట్ చేస్తామని చెప్పడం జరిగింది. అంతేగాదు, గౌరవ ముఖ్యమంత్రిగారు జూలై, 12వ తారీఖున, విజయవాడలో ఎన్జీఓల సన్మానసభలో మాట్లాడుతూ, దశలవారీగా వీరందరినీ కూడా క్రమబద్ధీకరిస్తాం, త్వరలో ఒక సబ్‌కమిటీ కూడా వేస్తామని చెప్పడం జరిగింది. కానీ, ఈరోజు సమాధానంలో మంత్రిగారు 'లేదండీ' అని చెప్పడం బాధాకరం. కాబట్టి, ఈ విషయమై ప్రభుత్వం ఒక ఆలోచన చేసి, వారందరినీ కూడా క్రమబద్ధీకరించే విధంగా చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

చివరిగా మరొక చిన్నమాట. ఈ విషయం ప్రశ్నలో భాగం కానప్పటికీ మంత్రిగారిని అడుగుతున్నాను; ప్రభుత్వ ఉద్యోగస్తులందరూ, సంవత్సరకాలంగా పీ.ఆర్.సీ. కోసం ఎదురుచూస్తున్నారు. ఉద్యోగస్తుల పీ.ఆర్.సీ. విషయంలో గౌరవ ఆర్థిక శాఖామంత్రి త్వరలో ఒక నిర్ణయం తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: మినిస్టర్ ఫర్ ఫైనాన్స్.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చాలా ప్రశ్నలు వేశారు. పీ.ఆర్.సీ. విషయమై, విడిగా ప్రశ్న వేస్తే, విడిగా సమాధానం చెప్తాను. అదేవిధంగా, కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ వేరు, ఔట్‌సోర్సింగ్ ఎంప్లాయీస్ వేరు, డైలీవేజెస్ ఎంప్లాయీస్ వేరు. మీరు అడిగినటువంటి ప్రశ్న కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ గురించి. తెలుగుదేశం పార్టీ కూడా ఈవిషయాన్ని పరిశీలిస్తాం, న్యాయం చేస్తామని చెప్పడం జరిగింది. అదేవిధంగా మా మేనిఫెస్టోలో కూడా ఉంది. కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ విషయమై కేబినెట్ సబ్‌కమిటీని నియమించాము. ఆ కేబినెట్ సబ్‌కమిటీ ఈ విషయమై క్షుణ్ణంగా పరిశీలించి, పాజిటివ్‌గా నిర్ణయం తీసుకోవడానికి ప్రయత్నిస్తుంది.

మిస్టర్ స్పీకర్: ప్రశ్న నెం.187(139), మినిస్టర్ ఫర్ అగ్రికల్చర్.

ప్రశ్న నెం.187

శ్రీ గొల్లపల్లి సూర్యారావు – ఎం.ఎల్.ఏ.

ఎ) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మార్కెటింగ్‌శాఖ ద్వారా రైతుబజార్‌లను నిర్వహిస్తున్న విషయం వాస్తవమేనా ;

బి) తూర్పు గోదావరి జిల్లాలో ఏయే ప్రాంతాలలో రైతుబజార్‌లను నిర్వహిస్తున్నారు;

సి) నూతన రైతుబజార్‌లను ప్రారంభించడానికి మరియు కూరగాయల వాణిజ్య పంటలకు నెలవుగా ఉన్న రాజోలులో ప్రారంభించేందుకు ఏదైనా ప్రతిపాదన ఉన్నదా ;

డి) అయితే, ఎప్పటిలోగా ఇది ప్రారంభించడమవుతుంది ?

**వ్యవసాయ & మార్కెటింగ్ & గిడ్డంగుల శాఖ మంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు ఃఃః

ఈ రైతుబజార్ల వ్యవస్థను తీసుకొని వచ్చిందే తెలుగుదేశం ప్రభుత్వం. గత ప్రభుత్వాలు వీటిని నిర్వీర్యం చేశాయి. పూర్వవైభవం కల్పించాలని రైతులు పండించిన కూరగాయలను, వ్యవసాయ ఉత్పత్తులను వినియోగదారునికి అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక బాధ్యతగా తీసుకొని గతంలో ఏ విధంగా నిర్వహించారో ఆ స్థాయికి మరలా అలాగే చేయాల్సిన అవసరం ఉంది. రైతుబజార్ల వద్ద రోడ్లు, నీటి సౌకర్యాలు సరిగా లేవు. ప్రభుత్వ యాజమాన్యంలో నిర్వహిస్తున్న రైతు బజార్లలో, బజారు అయిన వెంటనే ఎక్కడికక్కడ వదలివేయడంతో అస్తవ్యస్తంగా ఉండడం వాటిని శుభ్రపరిచే విధంగా చర్యలు తీసుకోవాలి.

ఇంతవరకు రాజోలులో రైతు బజారు లేదు. ఈ ప్రాంతంలో రైతు బజార్లు పెట్టే ఆలోచన ఏమైనా ఉందా అని నేను అధికారులను అడిగాను. ఆ పంచాయితీ పరిధిలో స్థలాన్ని కూడా ఎంపిక చేశారు. సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చి రాజోలు, మల్కిపురం, సఖినేటి పల్లిలలో రైతు బజార్లు పెట్టే ఆలోచన ప్రభుత్వానికి ఉందా, ఉంటే దానికి ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు. రైతు బజార్లు పెట్టే ఆలోచన ఉంటే త్వరగా ప్రారంభించి, ఆ ప్రాంత రైతులను, వినియోగదారులను ఆదుకోవాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ గొల్లపల్లి సూర్యారావు గారు అడిగిన ప్రశ్నకు సమాధానంగా రాష్ట్రంలో 80 రైతు బజార్లు తాత్కాలిక, శాశ్వత ప్రాతపదికన రైతు బజార్లు వ్యవసాయి కమిటీ ఆర్థిక సహాయంతో నిర్వహించడం జరుగుతుంది. రైతు బజార్ల అభివృద్ధి పనులకు, నిర్వాహణ పనులకు, దైనందిన కార్యక్రమాలకు కమిటీ నిధులు సమకూర్చబడుతున్నాయి. రైతు బజార్లలో ఏ విధమైన ఉపయోగ రుసుము, మార్కెటింగ్ రుసుము విధించబడడం లేదు. జిల్లాల్లో రైతు బజార్లు పర్యవేక్షించడానికి జాయింట్ కలెక్టర్‌కు సర్వాధికారం ఉంటుంది. వారికి మార్కెటింగ్ శాఖా సహాయ సంచాలకులు సహాయ పడడం జరుగుతుంది. రైతు బజార్ల సక్రమ నిర్వాహణకు, ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ విధాన నిర్ణేతగా, పర్వవేక్షణ మరియు సమన్వయపరుస్తున్నారు. సగటున 5,000 నుంచి 6,000 మంది రైతులు రైతు బజార్లను వినియోగించుకొని ప్రతిరోజు 35,700 క్వింటాళ్ల కూరగాయలను విక్రయిస్తున్నారు. చాలా మంది చిన్నకారు రైతులు మెరుగైన రేటు కోసం హోల్‌సేల్ మార్కెట్‌లో బేరమాడలేరు. ఈ రకమైన ప్రత్యామ్నాయ క్రయ, విక్రయ విధానం ఎంతైనా అవసరముంది. రైతుబజార్ల వల్ల రైతులు, వినియోగదారుడు ఇరువురూ లబ్ధి పొందుతున్నారు. ప్రతి ఒక్క రైతు బజారుకు ఎస్టేట్ అధికారితో తగినంత సహాయక సిబ్బంది, సూపర్‌వైజర్లు, సెక్యూరిటీ గార్డులు, స్వీపర్లు, వాచ్‌మెన్లు ఉండడం జరుగుతుంది. వీరి జీతభత్యాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ భరిస్తుంది. రైతు బజార్లల్లో కూరగాయల ధరలను వ్యవసాయదారుల సంఘం మరియు ఎస్టేట్ అధికారి నిర్ణయిస్తారు. రైతు బజార్లలోని స్టాల్స్‌ను కేటాయింపుకు సర్వాధికారాలు జాయింట్ కలెక్టర్లకు ఉంటుంది. ప్రభుత్వ ఉత్తర్వులు నెం.58, 31-03-2012 ను అనుసరించి కనీసం 50 విక్రయదుకాణాలు, 100 మంది సన్నకారు

రైతులు ఉండవలెను. మున్సిపల్ మార్కెట్, టోకు మార్కెట్‌కు దగ్గరగా రైతు బజార్లు ఉండడానికి వీలులేదు. మార్కెట్ కమిటి మిగులు నిధులు రూ.30 లక్షల నుంచి రూ.40 లక్షలు ఉండవలెను. కొత్తగా ఏర్పడే రైతు బజారుకు ప్రతిరోజూ 100 క్వింటాళ్ల కూరగాయలు రావాలి.

గౌరవసభ్యులు శ్రీ గొల్లపల్లిసూర్యారావు గారి రాజోలు నియోజకవర్గంలో 3,500 కుటుంబాలు, 13,000 జనాభా 50 నుండి 70 మాత్రమే సన్నకారు రైతులున్నారు. టోకు మార్కెట్ మరియు ప్రతి శనివారం సంత జరుగుతున్నది. రాజోలు నుంచి 35 కిలోమీటర్ల దూరంలోనున్న రావులపాలెం రైతు బజారు సక్రమంగా నిర్వహించబడుతుంది. రాజోలు నుంచి 23 కిలోమీటర్ల దూరంలోనున్న అమలాపురం రైతు బజారుకు అనుకూలంగా లేదు. రాజోలు పరిసర ప్రాంతవాసులు ఎక్కువగా వరిసాగు చేస్తున్నారు. రైతులు వారి అవసరాల మేరకే కూరగాయలను పండించడం జరుగుతుంది. మార్కెట్‌లో అమ్మే విధంగా సాగుచేయడం లేదు. కొత్త రైతుబజార్లను ఏర్పాటు చేయడం లేదు. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రైతు బజార్లను ప్రారంభించారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వాలు రైతు బజార్లను నిర్లక్ష్యం చేశారు. దాని ఫలితంగా కూరగాయలు పండించే రైతులకు ధర తగ్గిపోతోంది, వినియోగదారునికి ధర పెరిగిపోతోంది. దాని కోసం ఈనాటి తెలుగుదేశం ప్రభుత్వం రైతు బజార్లను మరలా చురుకుగా నిర్వహించాలని ఆలోచిస్తుంది. వీలైనన్ని రైతు బజార్లను, ఎక్కడైతే వనరులు ఉన్నాయో, ఎక్కడైతే వినియోగదారులు పెద్ద ఎత్తున వినియోగించుకొనే అవకాశముందో అక్కడ పూర్తి స్థాయిలో రైతు బజార్లను పునఃనిర్మాణం చేయాలనుకున్నాం. ఇప్పుడున్న 80 రైతు బజార్లను, సెప్టెంబర్ 15వ తేదీ నుంచి రైతు బజార్ వారోత్సవాలను కూడా నిర్వహించడం జరుగుతుంది. ఈ రైతు బజార్లతోపాటు, మొబైల్ రైతు బజార్లు ప్రభుత్వం ప్రారంభించాలనుకుంటుంది. ఇప్పటికే అనంతపురంలో వాటి కోసం రెండు వాహనాలను ఇవ్వడం జరిగింది. ఈ మొబైల్ రైతు బజార్లకు 50 శాతం ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుంది. ఎక్కడ అవసరమైతే అక్కడ రైతు బజార్లను కొత్తగా తీసుకోడానికి ప్రభుత్వానికి ఏలాంటి అభ్యంతరం లేదు.

ప్రశ్న నెం.44-సి (140)ః
సర్వశ్రీ డా.ఆకుల సత్యనారాయణ, ఎమ్మెల్యే

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గోదావరి నదిపై రాజమండ్రి వద్ద హావెల్ోక్ బ్రిడ్జిని వారసత్వ, పర్యాటక కేంద్రంగా పరిరక్షించడానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నాదా ;

ఆ) భారతీయ రైల్వేల నుంచి స్వాధీనం చేసుకోవడానికి ప్రభుత్వం తీసుకొనే చర్యలు ఏమిటి ;

ఇ) అయితే, ప్రస్తుతం బ్రిడ్జి ప్రగతి ఏ స్థితిలో ఉన్నది?

ముఖ్యమంత్రి తరపున యువజనాభ్యుదయ, పర్యాటక, సాంస్కృతిక (పిఎంయు) శాఖ (శ్రీ కె.అచ్చెన్నాయుడు)

అ) అవునండి

ఆ) కేంద్ర ఆర్థిక సహాయం క్రింద ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా ప్రజల కొరకు పర్యాటక కేంద్రంగా హావెల్ోక్ బ్రిడ్జిని అభివృద్ధి చేయడమవుతుందని దక్షిణ మధ్య రైల్వేకు ప్రభుత్వం తెలియజేసింది.

ఇ) రైల్వే బోర్డు అనుమతి రావలసివుంది.

డా.ఆకుల సత్యనారాయణ(రాజమండ్రి-సిటీ)ః అధ్యక్షా, గోదావరి నదిపై కొవ్వూరు, రాజమండ్రి మధ్యన హావెల్ోక్ బ్రిడ్జి సుమారు 200 సంవత్సరాల నుంచి ఉన్నది. ఈ మధ్యకాలంలో ఆ బ్రిడ్జి నిర్మాణం పటిష్టంగా లేకపోవుట వలన రైల్వే రాకపోకలకు అంత సురక్షితం కాదని ఆపివేయడం జరిగింది. గత ప్రభుత్వంలో కేంద్ర పర్యాటకమంత్రి శ్రీ కె.చిరంజీవిగారు దానిని టూరిజం కేంద్రంగా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. దానికనుగుణంగా చర్యలు చేపట్టలేదు. ఆ బ్రిడ్జిని ఇనుము తుక్కు క్రింద అమ్మడానికి టెండర్లును రైల్వే వారు పిలిచి, రూ.19 కోట్ల బిడ్డింగ్ చేయడం జరిగింది. మొన్న రైల్వే అధికారులు రాజమండ్రికి వచ్చినపుడు నేను వారిని అడిగితే మీ ప్రభుత్వాన్ని నిధులు ఇవ్వమనండి మేము ఆ బ్రిడ్జిని హేండ్ఓవర్ చేస్తామన్నారు. ఒక గొప్ప నిర్మాణానికి నిదర్శనంగా ఉండే బ్రిడ్జి అది. గోదావరి జిల్లా ప్రజలందరూ పెద్దమనషులేనని మొన్న ముఖ్యమంత్రి గారు చెప్పారు. కాని అడగకపోతే ఎవరూ ఇచ్చేటట్లు లేరు, వాగ్దానాలు చేస్తున్నారే తప్ప ఏ చర్యలు తీసుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావడానికి గట్టి ప్రయత్నం చేసి,

అవసరమైతే ఆ డబ్బులు మన రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చైనా రాష్ట్ర ప్రభుత్వం హేండ్‌ఓవర్ చేసుకొని టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ద్వారా గాని, రాష్ట్ర ప్రభుత్వం ద్వారా గాని ఆ బ్రిడ్జిని పరిరక్షించి ఆ ప్రాంత ప్రజల మనోభావాలను కాపాడాలని మంత్రి గారిని విజ్ఞప్తిచేస్తున్నాను.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి–రూరల్)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు డా.ఆకుల సత్యనారాయణ గారు చెప్పిన విధంగా ఇది పురాతన బ్రిడ్జి. కొత్త బ్రిడ్జి కట్టిన తరువాత దీనిని నిరుపయోగంగా ఉంచారు. రాజమండ్రి, కొవ్వూరు ప్రాంత ప్రజలు దానిని మాన్యుమెంట్‌గా ఉంచుతూ టూరిస్ట్ ప్రదేశంగా అభివృద్ధి చేయ్యాలని విజ్ఞప్తి చేశారు.

...

అయితే దానికిగాను రైల్వే శాఖ మొండికేసున్నది. ఆ బ్రిడ్జిని రాష్ట్ర ప్రభుత్వానికి హ్యాండోవర్ చేస్తే ఆ బ్రిడ్జిని పాదచారుల రహదారిగా మార్చడమే కాకుండా టూరిజం స్పాట్‌గా మార్చడానికి వీలవుతుంది. కాని కేంద్ర ప్రభుత్వం రూ.7 కోట్లకు స్క్రాప్ ఐరన్‌గా అమ్మడానికి నిర్ణయించింది. దీనికి ప్రక్కనున్న భూమిని కమర్షియల్ ఆలోచనతో బయటి వారికి లీజుకిచ్చారు. వచ్చే సంవత్సరం జరిగే పుష్కరాలకు కోట్లమంది అక్కడికి వస్తారు కాబట్టి ఆ స్థలంలో విశాలంగా ఉండాల్సిన అవసరముంది. ఆ బ్రిడ్జిని మాకు అప్పగించండని రైల్వే అధికారులకు చెప్పాం. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సహకారంతో టూరిస్ట్ స్పాట్‌గా ఈ పుష్కరాలలోపల తీర్చిదిద్దుతారా అని కోరుతున్నాను.

శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు(టెక్కలి)ః అధ్యక్షా, ఈ బ్రిడ్జి 112సంవత్సరాల పురాతనమైనది. రాజమండ్రికి కొవ్వూరుకు మధ్యలో ఉంది. కొత్త బ్రిడ్జి కట్టిన తరువాత హావెల్క్ బ్రిడ్జిని నడవడానికి, పర్యాటకులను ఆకర్షించడానికి రాష్ట్ర ప్రభుత్వం 2002వ సంవత్సరంలో ఒక నిపుణుల కమిటీ వేసి, రిపోర్టు తెప్పించుకొని ఈ బ్రిడ్జిని ఒక టూరిజం కేంద్రంగా తయారుచేయాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖను కూడా రాయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం ఒక లక్ష రూపాయల చొప్పున కట్టించుకొని పర్యాటక కేంద్రంగా రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశం కల్పించమని కోరితే అక్కడ చాలా ఐరన్ ఉందని, దానికి గాను రూ.15 కోట్లు కట్టాలని రైల్వే బోర్డు రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగింది. డబ్బు గురించి ఆలోచించకుండా ఇదొక జ్ఞాపకార్థంగా ఉండాలని, పర్యాటకులను ఆకర్షించడానికి ఈ బ్రిడ్జి చాలా ఉపయోగపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం రైల్వే బోర్డుకు ఒక ప్రతిపాదన పంపించింది. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్‌కు ఈ బ్రిడ్జి అప్పచెప్పగలిగితే పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసుకోగలమని కేంద్ర రైల్వే బోర్డుకు ఒక లేఖ రాశాం. ఈ విషయంలో రైల్వే బోర్డుపై ఒత్తిడి తీసుకురావాలని కేంద్ర పర్యాటక శాఖకు కూడా లేఖ రాశాం. ఈ బ్రిడ్జిని రాష్ట్ర ప్రభుత్వానికి అప్పచెప్పే విధంగా కేంద్ర ప్రభుత్వం చాలా కృషి చేస్తున్నది. రైల్వే బోర్డుకు ఈ బ్రిడ్జిని(ఐరన్) వేలం వేయడానికి అవకాశం ఉన్నప్పటికీ కూడా నిలుపుదల చేశాం. ఈ బ్రిడ్జిని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు

చేస్తుంది. మరొకసారి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కేంద్ర పర్యాటక శాఖకు, రైల్వే బోర్డుకు లేఖ రాసి ఈ బ్రిడ్జిని రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పజెప్పాలని రాష్ట్ర ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తుందని సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Question No.6, Minister for Civil Supplies.

స్వల్ప వ్యవధి ప్రశ్నలు

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.6 (140-A)
శ్రీ యరపతినేని శ్రీనివాసరావు, ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన ధరల నియంత్రణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) రాష్ట్రంలో అన్న క్యాంటీన్లను స్థాపించాలని ప్రభుత్వం ప్రతిపాదించిన విషయం వాస్తవమేనా ;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి ;

ఇ) పథకాన్ని అమలు చేయడానికి ఏడాదికి అవసరమయ్యే నిధుల పరిమాణమెంత?

ధరల నియంత్రణ, వినియోగదారు వ్యవహారాలు, ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి (శ్రీమతి పరిటాల సునీత):

అ) అవునండీ. రాష్ట్రంలోని గుర్తించిన నగరాలలో అన్న క్యాంటీన్లను ప్రారంభించేందుకు ఒక ప్రతిపాదన ఉన్నది. ఆ విషయం మంత్రివర్యుల బృందం పరిశీలనలో ఉంది.

ఆ) విధి విధానాలను ఇంకా ఖరారు చేయవలసి ఉంది.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ యరపతినేని శ్రీనివాసరావు(గురజాల): అధ్యక్షా, ఇది ప్రభుత్వం తీసుకున్న మంచి నిర్ణయం. తమిళనాడు తరహాలో మన రాష్ట్ర ప్రభుత్వం కూడా 'అన్న క్యాంటీన్'లను స్థాపించాలని నిర్ణయం తీసుకోవడం చాలా మంచి పరిణామం. ఈ క్యాంటీన్లను ఏ ప్రాతిపదికన అంటే

మున్సిపాలిటీ, జనాభాను బట్టి ఏయే పట్టణాలలో స్థాపించాలని ప్రభుత్వం యోచిస్తుందో తెలపాల్సిందిగా కోరుతున్నాను. సామాన్యుడికి అణుగుణమైన అన్ని ఆహార పదార్థాలు, చాలా తక్కువ ధరలకు ఈ క్యాంటిన్ల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వం భావించింది. కనుక బడ్జెట్‌లో నిధులు కేటాయించారా? దీనిని వీలైనన్ని ఎక్కువ పట్టణాలలో ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటే బాగుంటుందని గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. తమిళనాడు రాష్ట్రానికి మంత్రిగారు వెళ్ళి అక్కడ ఏ విధంగా ఈ క్యాంటిన్లు నడుపబడుతున్నాయో చూసివచ్చారు. ఆ రాష్ట్రానికంటే మిన్నగా మన రాష్ట్రంలో స్థాపించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి పరిటాల సునీత(రాప్తాడు)ః అధ్యక్షా, గౌరవసభ్యులు అడిగినట్లు, గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు గారి ప్రభుత్వంలో దివంగత ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ నందమూరి తారక రామారావు గారి పేరున క్యాంటీన్లు ప్రారంభించాలని ఆలోచన ఉంది. గౌరవ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు చెన్నై వెళ్ళి 'అమ్మ' క్యాంటీన్లను నేను స్వయంగా పరిశీలించాను. ఆ క్యాంటీన్లలో అల్పాహారం, భోజనం చాలా చక్కగా వడ్డించారు, చాలా రుచిగా ఉన్నాయి. ఈ విషయాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్ళడం జరిగింది. దీనికి గాను ఒక మంత్రివర్గ కమిటీని ముఖ్యమంత్రి గారు నియమించారు. అందులో సభ్యులుగా నేను, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖామంత్రి శ్రీ పి.నారాయణ, వ్యవసాయం, మార్కెటింగ్ మరియు గిడ్డంగుల శాఖామంత్రి శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గార్లను నియమించారు. గత నెల రెండవ, పదవ తేదీనా క్యాంటీన్ల ప్రాధాన్యతలను గురించి చర్చించడం జరిగింది. గౌరవసభ్యులు అడిగినట్లు మొదటగా మొత్తం ఐదు జిల్లాలలో అనంతపురంలో ఐదు, గుంటూరులో పది, తిరుపతిలో ఐదు, విశాఖపట్నంలో పదిహేను మొత్తం 35 క్యాంటిన్లను త్వరలోనే ప్రారంభిస్తున్నాం.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.43(140-B)

సర్వశ్రీ... పెన్మత్స విష్ణుకుమార్ రాజు, డా.ఆకుల సత్యనారాయణ – ఎం.ఎల్.ఏ.లు,

గౌరవనీయులైన మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా ;

అ) ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం నిర్మాణ కార్యకలాపం ఇసుక లభ్యత లేని కారణంగా నిలిచిపోయిందన్న విషయం వాస్తవమేనా ;

ఆ) బిల్డర్లు, వ్యక్తులు ఇసుక కొరత కారణంగా తమ భవనాలను నిర్మించేందుకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్న విషయం కూడా వాస్తవమేనా ;

ఇ) ఇసుక సిబ్బందిని పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకోదలచిన చర్యలు ఏమిటి; ఎప్పటిలోగా దీనిని పరిష్కరించడమవుతుంది?

మహిళాభ్యుదయం, శిశు సంక్షేమ శాఖ మంత్రి (శ్రీమతి పీతల సుజాత):

అ) లేదండీ. ప్రస్తుతం 10ఇసుక రీచ్‌లు (గుంటూరు జిల్లాలో 9 రీచులు, కృష్ణా జిల్లాలో 1రీచ్) ద్వారా ఇసుక లభ్యంగా ఉంది.

ఆ) లేదండీ. ఇప్పటి వరకు అమలులో వున్న 10ఇసుక రీచ్‌ల ద్వారా 6.56లక్షల ఎం$^{టీ}$ ఇసుకను రవాణా చేయడమయింది. ఇప్పటికీ ఈ ఇసుక రీచ్‌ల నుంచి 9.05 లక్షల ఎం$^{టీ}$ ఇసుక నిల్వ లభ్యంగా ఉన్నది.

ఇ) రాష్ట్రంలో ప్రస్తుతమున్న 10ఇసుక రీచ్‌లతో పాటుగా 84 ఇసుక రీచ్‌లను గుర్తించడమయింది. కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీ నుంచి అవసరమైన చట్టబద్ధమైన క్లియరెన్స్‌లు ప్రత్యేకించి పర్యావరణ క్లియరెన్స్‌లను పొందాల్సి ఉంది. క్రొత్తగా గుర్తించిన 84 ఇసుక రీచ్‌లలో 150.36 లక్షల టన్నుల పరిమాణం లేదా 100.24 లక్షల ఎం$^{టీ}$ ఇసుక ఉన్నదని అంచనా వేయడమయింది. ప్రభుత్వం ఒక క్రొత్త ఇసుక విధానం 2014ను తీసుకువచ్చి, 28.08.2014 తేదీ గల పరిశ్రమలు, వాణిజ్య(ఎం.IV) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.94 ఉత్తరువులను జారీ చేసి, 2014 నూతన ఇసుక విధానాన్ని ప్రకటించింది. అంతేకాక, సుస్థిర, శాస్త్రీయ ఇసుక సేకరణను కట్టుదిట్టం చేసి, లీకేజీలను అరికట్టి, ప్రజలకు భరించదగు ధరలలో ఇసుకను లభ్యం చేయటానికి 2014, నూతన ఇసుక విధానంను దృష్టిలో ఉంచుకుంటూ, ఇసుక సేకరణ కోసం నియమావళి, విధానాలను సవరణలకు సంబంధించి 28-08-2014 తేదీ గల పరిశ్రమలు, వాణిజ్య (ఎం.IV) శాఖ జి.ఓ.ఎం.ఎస్. నెం.95 ను ప్రభుత్వం జారీ చేసింది. న్యాయబద్ధమైన క్లియరెన్సులు పొందిన మీదట, ప్రతి ఇసుక రీచ్ సామర్థ్యంపై ఆధారపడుతూ, ఇసుక తవ్వకాలను చేపట్టేందుకోసం జిల్లా / మండల మహిళా సమాఖ్యలు లేదా గ్రామ సంఘాలకు ఇసుక రీచీలను కేటాయించడమవుతుంది. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం, కేంద్ర ప్రభుత్వం క్లియరెన్సులు పొందిన మీదట అక్టోబర్ నెల మధ్యలో పూర్తి స్థాయిలో ఇసుక అన్వేషణను చేయడమవుతుందని ఆశించడమయింది.

...

అధ్యక్షా, ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించిన విధంగా జీవో నంబరు 94 ద్వారా కొత్త పాలసీ తీసుకొచ్చాం. అందులో రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ ద్వారా ఇసుక

తవ్వకాలను డ్వాక్రా సంఘాల చేత చేయించి, అందులో వచ్చే ఆదాయంలో 25శాతం ఇచ్చినచో డ్వాక్రా సంఘాలలోని మహిళల కుటుంబాలు వృద్ధిలోకి వస్తాయని, వారు తమ కాళ్ల మీద నిలబడాలనే మంచి ఉద్దేశంతో చరిత్రలో నిలిచిపోయే విధంగా ముఖ్యమంత్రిగారు కొత్త విధాన నిర్ణయం తీసుకున్నారు. ఇపుడు దాదాపు పది ఇసుక రీచ్‌లు అథరైజ్డ్‌గా నడుస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 84 రీచ్‌లకు కేంద్ర ప్రభుత్వం నుంచి పర్యావరణ అనమతి రావలసి ఉంది. ఇంతకు ముందు కేంద్రం అనుమతి ఆగిపోయింది కాబట్టి ఇటీవల గౌరవ ముఖ్యమంత్రిగారు మొన్ననే పరిశీలించి కేంద్ర అటవీ పర్యావరణ మంత్రిత్వ శాఖ నుంచి పర్యావరణ అనుమతి వచ్చేవరకు ఆ 84 రీచ్‌లలో ఇసుక తవ్వకాలను ప్రారంభించవద్దని చెప్పారు. 15 మంది సభ్యులతో ఒక బృందాన్ని కేంద్రం వద్దకు పంపించడం జరిగింది. కేంద్రం నుంచి అనుమతి ఈ నెలాఖరుకు వస్తుందని ఆశిస్తున్నాం. అనుమతి వచ్చిన వెంటనే అక్టోబర్ మొదటి వారం నుంచి ఇసుక తవ్వకాలను ప్రారంభించాలని ప్రభుత్వం ఆలోచించింది. సెప్టెంబర్ 1 నుంచి ఇసుక లభ్యత సమస్యగా ఉంది కాబట్టి డీసిల్టేషన్ ద్వారా మొట్టమొదటిగా చిత్తూరు జిల్లా పెద్దవంక రీచ్, కుప్పం గ్రామ పంచాయతీలో తంగుండి దగ్గర తొమ్మిది వేల క్యూబిక్ మీటర్లలో 4000 క్యూబిక్ మీటర్లు డీసిల్టేషన్ ద్వారా తీయడం జరిగింది. అలా 24 రీచ్‌లలో డీసిల్టేషన్ ద్వారా ఇసుక తవ్వకాలను ప్రారంభించాం. 84 రీచ్‌లలో ఇసుక తవ్వకానికి కేంద్రం నుంచి పర్యావరణ అనుమతి వచ్చిన తరవాత రాష్ట్రంలోని ప్రజానీకానికి తక్కువ మొత్తంతో ఇసుక అందేలా చర్యలు తీసుకుంటాం. డ్వాక్రా సంఘాలకు ఇసుక రీచ్‌లు కేటాయించిన క్వారీలవద్ద, స్టాక్ పాయింట్లలో సిసి కెమెరాలు పెట్టడంతోబాటు ఆ ఏరియాలో జియోఫెన్సింగ్ పెట్టి పకడ్బందీగా ఎటువంటి అక్రమాలు జరగకుండా ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండేలా, అదేవిధంగా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేటట్లుగా చూస్తాం. గతంలో క్వారీయింగ్‌కు అనుమతి పొందినవారు పది లారీలకు సీనరేజ్ చెల్లించి వంద లారీలను అక్రమంగా తరలించేవారు. ఇపుడు అలా కాకుండా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా, ప్రజలకు సరసమైన ధరకు ఇసుక అందేలా చర్యలు తీసుకోవడంతోబాటు పర్యావరణం కాపాడాలని మంచి నిర్ణయం ప్రభుత్వం తీసుకుంది. ప్రజలకు ఇసుక అందుబాటులో ఉండేలా చూస్తామని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు(విశాఖపట్నం-నార్త్)ః అధ్యక్షా, మన రాష్ట్రంలో ఇసుక మాఫియా, మద్యం మాఫియాలున్నాయి. ప్రస్తుతం ఇసుకను ప్రభుత్వం డ్వాక్రా సంఘాల ద్వారా చేయిస్తామని మంచి నిర్ణయం తీసుకున్నది. కానీ వాస్తవంగా ఎంతవరకు సక్రమంగా అమలవుతుందో చూడాలి. పేరుకు మాత్రమే డ్వాక్రా సంఘాలుంటాయి కానీ వెనుక నుంచి పెద్ద వ్యాపారులు వస్తారు. నేను ప్రభుత్వాన్ని విమర్శించడంలేదు. ఇదివరకు వైన్ షాపుల వ్యవహారం చూస్తే షాపులు పొందినవారు తినడానికి తిండి కూడా లేనివారు. బినామీలకు లైసెన్స్‌లు ఇచ్చారు. కానీ బడా బడా రాజకీయ నాయకులు వారి పేర్లతో మద్యం వ్యాపారం చేశారు. వారిలో ఒకరి పేరు చెబితే ఉత్తరాంధ్ర భయపడిపోయే పరిస్థితులున్నాయి. మద్యం షాపుల వ్యవహారంలో ఎ.సి.బి. కేసు ఏమైనదో కూడా తెలియదు.

(వైఎస్సార్‌సీపీ సభ్యులు ఆ రాజకీయ నాయకుడి పేరు చెప్పాలని అన్నారు)

పేరు చెబితే వారు నా మీద పరువు నష్టం కేసు వేస్తారు. ఇపుడు నా దగ్గర డబ్బులు కూడా లేవు. ఎన్నికలలో చాలా ఖర్చు అయినది. పరువు నష్టం కేసు వేస్తే తట్టుకొనే శక్తి ప్రస్తుతం నాకు లేదు. ఇసుక లేకుండా నిర్మాణాలు అసాధ్యం. ఇసుకకు ప్రత్యామ్నాయంగా క్రషర్ డస్ట్ ఎక్కువగా వాడేటట్లు చూడాలి. ఇపుడు తీసుకొన్న నిర్ణయం మంచిది కానీ ఇసుక తవ్వకాల పర్యవేక్షణకు ఒక ఐఏఎస్ అధికారిని ప్రత్యేకంగా నియమించి క్లోజ్‌గా మానిటర్ చేసినచో బాగుంటుంది. లేనిచో ఇసుక తవ్వకాలలో అవకతవకలు జరగడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి కాబట్టి ప్రభుత్వం దయచేసి ఈ విషయంలో చర్యలు తీసుకొని జాగ్రత్తగా నడిపించాలని కోరుతున్నాను.

శ్రీమతి పీతల సుజాత (చింతలపూడి)ః అధ్యక్షా, ఇసుక తవ్వకాలలో ఎక్కడా అక్రమాలకు తావు లేకుండా చూడాలనే ఉద్దేశంతో జిల్లా స్థాయిలో జిల్లా కలెక్టరు చైర్మన్‌గా, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కన్వీనర్‌గా, జాయింట్ కలెక్టర్, జిల్లా ఎస్పీతో సహా ఇతర జిల్లా ఉన్నతాధికారులను ఆ అధికారుల కమిటీలో నియమించడం జరిగింది. డ్వాక్రా సంఘాల జిల్లా సమాఖ్య అధ్యక్షులతో జిల్లా ఉన్నతాధికారులను కమిటీలో సభ్యులుగా నియమించడం జరిగింది. అదే విధంగా సిసి కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుంది. జియోఫెన్సింగ్, జిపిఎస్ విధానం ద్వారా ఇసుకలోడుతో వెళుతున్న లారీ ఎక్కడకి వెళుతుందో చూస్తూ తప్పించుకోవడానికి వీలు లేకుండా, తప్పు చేయడానికి అవకాశం కూడా లేకుండా ముఖ్యమంత్రి గారు పకడ్బందీగా చేయాలని, కాస్త ఎక్కువ ఖర్చు అయినా ఇసుకలో అవినీతిని రూపుమాపాలనే ఉద్దేశంతో ఉన్నారు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా తప్పకుండా అందరికీ ఇసుక అందుబాటులో ఉండేలా చూస్తామని తెలియజేస్తున్నాను.

MR.SPEAKER: Now Zero Hour. G.Lakshmi Devi garu.

శ్రీమతి జి.లక్ష్మీదేవి (శ్రీకాకుళం)ః అధ్యక్షా, నమస్కారం. మా నియోజకవర్గంలో మత్స్యకారులు ఎక్కువగా ఉన్నారు. వారి ప్రధాన వృత్తి చేపలు పట్టడం. వారు ఉప్పునీటిలో ఎక్కువగా ఉండడం వలన 50 సంవత్సరాలకే వారికి కళ్లు కనపడడంలేదు. చేనేత కార్మికులకు 50 సంవత్సరాలకు పింఛను మంజూరు చేస్తున్నట్లుగా, మత్స్యకారులకు కూడా 50 సంవత్సరాలకు పింఛను మంజూరు చేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి పిల్లి అనంతలక్ష్మి(కాకినాడ-రూరల్)ః అధ్యక్షా, కాకినాడ రూరల్ నియోజకవర్గంలో మత్స్యకారులు చాలా ఎక్కువగా ఉన్నారు. మత్స్యకారుల పిల్లలు చదువుకోవడానికి అవకాశాలు ఉండడం లేదు. మత్స్యకారుల పిల్లలు చదువుకోవడానికి కాకినాడ రూరల్ నియోజకవర్గంలో రెసిడెన్షియల్ పాఠశాల మంజూరు చేయాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె.జోగులు(రాజాం)ః అధ్యక్షా, రాజాం నియోజకవర్గంలో 60 పడకల ఆసుపత్రి ఉంది. దానిని రెండు నెలల క్రితం 100 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేశారు. కానీ ఆ ఆసుపత్రికి 52 మంది సిబ్బంది అవసరముంది. డాక్టర్లు, నర్సింగ్ సిబ్బందితో సహా ఇతర సిబ్బంది లేరు. అదేవిధంగా ఆసుపత్రికి కావలసిన పరికరాలు కూడా తగినంతగా లేవు. పరికరాల కొనుగోలుకు ఇటీవలే రూ.48 లక్షలు మంజూరైనట్లు తెలిసింది. వాటిని ఎపిఎంఎస్ఐడిసి ద్వారా కొనాలని చెప్పారు. ఇటీవల వైద్య ఆరోగ్య శాఖ మంత్రి గారు జిల్లా పర్యటనకు వచ్చిన సందర్భంలో జరిగిన సమీక్షా సమావేశంలో కూడా ఈ విషయాలన్నీ చెప్పాం, వినతిపత్రాలు ఇచ్చాం కానీ ఇంతవరకు వాటి మీద చర్యలు తీసుకోలేదు. అలాగే మా నియోజకవర్గంలో మద్దువలస ఎడమ కాల్వ మీద ఉన్న వంతెన మధ్య భాగంలో పగుళ్లిచి కొంత కూలిపోయి రెండు నెలలైనా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. రేగడి, రాజాం మండలాల నుంచి వంగర గ్రామం వెళ్లే దారి కావున ప్రతి రోజూ కొన్ని వేల మంది ప్రయాణిస్తుంటారు. కాబట్టి పగుళ్లిచి ఆ వంతెన మధ్య భాగాన్ని వెంటనే సరిచేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, గౌరవసభ్యులు చెప్పిన విషయం నోట్ చేసుకున్నాను. పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి వి.కళావతి(పాలకొండ)ః అధ్యక్షా, మా పాలకొండ నియోజకవర్గంలో 104 గ్రామ పంచాయితీలున్నాయి. శ్రీకాకుళం జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రామాభివృద్ధికి, నిర్వహణకు నిధులు ఎపుడు మంజూరు చేస్తారు? దాదాపు సంవత్సరం కాలంగా పంచాయతీలకు నిర్వహణ నిధులతోబాటు సర్పంచులకు గౌరవ వేతనం, 13వ ఆర్థిక సంఘం నిధులు ఇవ్వడం లేదు. శ్రీకాకుళం జిల్లాకు మంజూరైన రూ.6.19 కోట్లు రాష్ట్ర విభజన మూలంగా వెనక్కి వెళ్లాయని తెలిసింది. ఆ నిధులను ఎప్పటిలోగా తెప్పిస్తారని అడుగుతున్నాను.

ఆ గ్రామ పంచాయతీల్లో నిధులు లేని కారణంగా, జనరల్ ఫండ్ లేని కారణంగా శానిటేషన్ సమస్య వస్తోంది. అక్కడ కుక్కల బెడద ఉంది. రాత్రిపూట వీధి లైట్లు లేని

కారణంగా చాలా మంది పాము కాటుకు గురై ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. గ్రామ పంచాయతీలకు రూ.7,00,000 గ్రాంటుని, మేజర్ పంచాయతీలకు రూ.15,00,000 ఇస్తామన్నారు. అవి ఎప్పటిలోగా ఇస్తారు? మేజర్ పంచాయతీల్లో కూడా ఎక్కువ పాపులేషన్ ఉన్న ప్రాంతాల్లో మహిళలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంలో జాప్యం వలన మహిళలు ఇబ్బంది పడుతున్న విషయాన్ని మా దృష్టికి తీసుకువచ్చినప్పుడు ఏమీ చెప్పలేని స్థితిలో ఉన్నాము. సులభ్ కాంప్లెక్సులు ఆర్టీసీ కాంప్లెక్సులలోనే ఉంటున్నాయి. ఎక్కువ రద్దీ ఉండే ప్రాంతాల్లో, బస్సు స్టాపుల్లో స్త్రీలకు చాలా ఇబ్బందికరంగా ఉంది. బయట ఎక్కడా సులభ్ కాంప్లెక్సులు లేని కారణంగా వారు గంటల కొలదీ ప్రయాణం చేస్తున్న పరిస్థితుల్లో ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. వీటికి చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ స్థలాలు లేని కారణంగా చాలా చోట్ల రిజెక్ట్ చేస్తున్నారు. దాని కోసం స్థలాన్ని కేటాయించి మహిళల తాలూకు ఇబ్బందులను గుర్తించి చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కిమిడి మృణాళిని(చీపురుపల్లి)ఃఅధ్యక్షా, గౌరవ సభ్యురాలు కళావతి గారు మాట్లాడుతూ బహిరంగ్భూమిలో మల విసర్జన కాకూడదు, సులభ్ కాంప్లెక్సు కావాలని కోరారు. మన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు చాలా పెద్ద ఎత్తున ఇండివిడ్యుయల్ హౌసెస్ లెట్రిన్స్‌కి అదే విధంగా పబ్లిక్ లెట్రిన్స్‌కు ప్రాధాన్యతనిస్తున్నారు. బహిరంగ్భూమిల్లో మల విసర్జన వలన అనేక రకాలైన అంటువ్యాధులు వచ్చి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారనే ఉద్దేశంతో ప్రతీ ఒక్కరూ వీటిని ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో పెద్ద ఎత్తున ఒక రివల్యూషన్ లాగా తీసుకువస్తున్నాం. కాబట్టి గౌరవ సభ్యురాలు చెప్పిన విషయంలో తప్పకుండా చర్యలు తీసుకుంటాము.

శ్రీ బి.చిరంజీవులు(పార్వతీపురం) ఃఅధ్యక్షా, మొదటిసారిగా మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు మీకు, ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. మా విజయనగరం జిల్లాలో పార్వతీపురం నియోజకవర్గం పరిధిలో సీతానగరం మండలంలో లచ్చయ్యపేట షుగర్ ఫ్యాక్టరీ ఉంది. ఈ ఎన్‌సీ షుగర్ ఫ్యాక్టరీలో 16 మండలాలకు చెందిన 22,000 మంది రైతులు చెరకు పంటలు పండించి చెరుకుని ఎన్‌సీ షుగర్ ఫ్యాక్టరీకి అందజేస్తే షుగర్ ఫ్యాక్టరీ వారు రూ.49,25,00,000 బాకీ ఉండి కూడా నేటికీ ఇవ్వని పరిస్థితి ఉంది. గత 2వ తేదీ నుంచి నేటి వరకు కూడా మా డివిజన్‌లో రైతులందరూ రోడ్ల మీద బైఠాయించి ధర్నాలు చేస్తున్నారు కాబట్టి వెంటనే ఆ షుగర్ ఫ్యాక్టరీకి రూ.187 కోట్ల ఆస్తులున్నాయి. కింతలవానిపేట, లచ్చయ్యపేట, చిన్నబాగులో ఆస్తులున్నాయి. వాటన్నింటినీ జప్తు చేసి బెంగుళూరులో ఉన్న మేనేజింగ్ డైరెక్టర్‌ని అరెస్టు చేయవలసిందిగా మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన అంశాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె.ఈరన్న(మడకశిర)ః అధ్యక్షా, నమస్కారం. అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లాలో మడకశిర నియోజకవర్గం అత్యంత వెనుకబడిన ప్రాంతం. దాదాపు ఆ నియోజక వర్గంలో 70 శాతం మంది బీసీలున్నారు. 20 శాతం మంది ఎస్సీ, ఎస్టీలున్నారు. కేవలం 10 శాతం మందే ఓసీ జనాభా ఉన్నారు. ఈ నియోజక వర్గంలో వర్షాలు చాలా తక్కువగా పడతాయి. కాబట్టి రైతులు పంటలు పండక ప్రతీ సంవత్సరం నష్టాలకు గురవుతున్నారు. అందులో భాగంగా జీవనోపాధి కోసం మా నియోజక వర్గంలోనే దాదాపు 30,000 మంది కుటుంబాలు వలస వెళ్లాయి. మా నియోజక వర్గం కర్ణాటక రాష్ట్రానికి ఆనుకుని ఉంది. కేవలం కూటికోసం, జీవనోపాధికోసం వలసలు వెళుతున్నారు. ఆ వలసలను అరికట్టాల్సిన అవసరం ఉంది. రైతులు వ్యవసాయం లేక ఇబ్బంది పడుతున్నారు. అప్పుల్లో కూరుకుపోతున్నారు. అందువలన మడకశిర ప్రాంతంలో ఎస్ఈజెడ్ పేరు మీద 1500 ఎకరాలను ప్రభుత్వం గుర్తించింది. అందులో 300 ఎకరాలకు రూ.7 కోట్లు ఇచ్చారు. ఇంకా 1200 ఎకరాలకు డబ్బులు రావలసి ఉంది. వెంటనే ప్రభుత్వం ఆ డబ్బుని కూడా మంజూరు చేసి సదరు ఎస్ఈజెడ్ ప్రాంతంలో పరిశ్రమలను ఏర్పాటు చేసి ఉపాధిని కల్పించినట్లైతే వలసలు ఆగిపోతాయి. మా నియోజక వర్గంలో ఆర్టీసీ డిపో ఏర్పాటు చేసి 8 సంవత్సరాలైంది. ఆ ఆర్టీసీ డిపోలో బస్సులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. కేవలం ఆగష్టు నెలలోనే 32 ప్రమాదాలు జరిగి మరణించారు. కాబట్టి ఆర్టీసీ డిపోకు కొత్త బస్సులు ఏర్పాటు చేసి వెనుకబడిన ప్రాంతాన్ని అభివృద్ధి చేయవలసిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు వీరన్న గారు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి.రామాంజనేయులు(భీమవరం)ః అధ్యక్షా, మాది పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం నియోజక వర్గం. పశ్చిమ గోదావరి జిల్లాలో ఏలూరు తరువాత భీమవరం పెద్ద పట్టణం. జనాభా చాలా ఎక్కువ. మాకు ప్రధానంగా ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉంది. ఈ ట్రాఫిక్ సమస్యని క్లియర్ చేయడానికి బైపాస్ రోడ్డు నిర్మించడం జరిగింది. ఆ బైపాస్ రోడ్డుకి మధ్యలో నుంచి రైల్వే లైను వెళుతోంది. రైల్వే గేటు లేకపోవడం వలన తయారైన బైపాసు రోడ్డు ఇప్పటి వరకూ వాడుకలోకి రాలేదు. వెంటనే ఆ రైల్వే గేటుని నిర్మించి బైపాస్ రోడ్డుని వాడుకలోకి తీసుకుని వచ్చినట్లైతే మా ప్రాంతానికి ట్రాఫిక్ సమస్య తీరుతుంది. దీనిమీద ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ సిద్ధా రాఘవరావు(దర్శి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పింది నోట్ చేసుకున్నాను. తప్పకుండా వాటి మీద చర్యలు తీసుకుంటాము.

శ్రీమతి జి.ఈశ్వరి(పాడేరు)ః అధ్యక్షా, నమస్కారం. మా పాడేరు నియోజక వర్గం విశాఖ జిల్లాలోనే అతి పెద్ద నియోజక వర్గం. మొత్తం మావోయిస్టు ప్రాబల్యం ఉన్న ప్రాంతం. 75 శాతం వరకూ మారుమూల ప్రాంతాల్లో ఎక్కడా రోడ్లు లేవు. ఈ రోడ్లు వేసుకోవాలంటే ఖచ్చితంగా ఫారెస్టు వాళ్లు అనుమతి ఇవ్వాలి. జీకే వీధి మండలం గుమ్మిరేవుల, చింతపల్లి మండలంలో తమ్మెంగుల, కుడిమిసార, కొయ్యూరు మండలంలో పలకజీడి, మఠం భీమవరం వంటి పూర్తి మావోయిస్టు ప్రాంతాలకి రోడ్లు వేసుకోవాలంటే అటవీ శాఖ వాళ్లతో కొంత ఇబ్బంది ఉంది. మావోయిస్టులతో కూడా ఇబ్బంది ఉండటం వలన ఇప్పటి వరకూ మాకు రోడ్డు సౌకర్యం సరిగ్గా లేదు. మొన్ననే జీకే వీధి మండలం గుమ్మిరేవులకు రోడ్డును శాంక్షన్ చేశారన్నారు. ఈ రోడ్లు టెండర్ వర్క్స్ ద్వారా ఇస్తున్నారు. కానీ టెండర్ వర్క్స్ ఇస్తే లోకల్ వాళ్లతో మాకు ఇబ్బంది ఉండటం వలన నేను మీద్వారా విన్నవించుకునేదేమంటే అక్కడ ఈ ఇబ్బందిని గమనించి, అక్కడున్న పరిస్థితులకు అనుకూలంగా నామినేషన్ ద్వారా చేయగలిగితే ఖచ్చితంగా మారుమూల ప్రాంతాలకు రోడ్లు వేసుకునే అవకాశం ఉంటుంది. ప్రస్తుతమున్న మారుమూల ప్రాంతాలకు బస్సు సౌకర్యం కూడా కల్పించాల్సిందిగా గౌరవ మంత్రి గారికి మీద్వారా విన్నవించుకుంటున్నాను.

శ్రీ సిద్ధా రాఘవరావు(దర్శి)ః అధ్యక్షా, గౌరవ సభ్యురాలు నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలించి నిర్ణయం తీసుకుంటాను.

శ్రీ ఎక్కలదేవి ఐజయ్య(నందికొట్కూరు) ః అధ్యక్షా, కర్నూలు జిల్లా నందికొట్కూరు నియోజకవర్గంలో ఆరు మండలాలు ఉన్నాయి. ఆ ఆరు మండలాల్లో కొత్తపల్లి మండలం అనేది చాలా రిమోట్ ప్రాంతం. ఆ మండలంలో దళితులు, గిరిజనులు ఎక్కువగా నివిస్తున్నారు. డా.వైఎస్ రాజశేఖరరెడ్డి గారు ఉన్నప్పుడు అక్కడ మూడు చిన్న ఎత్తిపోతల పథకాలను ప్రారంభించారు. అవి సంగమేశ్వరం ఎత్తిపోతల పథకం, శివపురం ఎత్తిపోతల పథకం, సోమశిల ఎత్తిపోతల పథకం. కానీ ఆ మండలంలో ఉన్న మెట్టమీది లింగాపురం అనే గ్రామంలో దళితులు, గిరిజనులు ఎక్కువగా నివసిస్తున్నారు. ఆ ఒక్క గ్రామంలో సుమారు 2500 ఎకరాల భూమి సాగులో ఉంది. కానీ ఆ ఒక్క గ్రామానికి మాత్రం ఈ ఎత్తిపోతల పథకాల ద్వారా నీరు సరఫరా కాకుండా కొంత మంది అగ్రకులాల వారు అడ్డుకోవడం, వీళ్లు బాగుపడితే వాళ్ల పనులకు రారేమోనని కుట్రపన్ని ఆ ఒక్క గ్రామానికి సాగునీరు సరఫరా రాకుండా చేస్తున్నారు. అందువలన ఆ గ్రామానికి సాగునీటి సరఫరా జరగడం లేదు. ఆ మండలంలో ఉన్న మిగిలిన 50 గ్రామాలకు సాగునీరు సరఫరా అవుతున్నప్పటికీ, మెట్టమీద లింగాపురం అనే గ్రామానికి మాత్రం సాగునీరు అందడం లేదు. కాబట్టి, నేను తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని

కోరేదేమంటే అక్కడ దగ్గరలో ఉన్న డిస్ట్రిబ్యుషన్ కెనాల్స్ ద్వారా మెట్టమీది లంగాపురం గ్రామానికి సాగునీటి సరఫరా చేసేందుకు రూ.2 కోట్లను కేటాయించినట్లయితే ఆ గ్రామానికి చెందిన ఆయకట్టు సాగులోకి వస్తుంది తద్వారా ఆ గ్రామంలో నివసిస్తున్న దళితులు గిరిజనులు అభివృద్ధి చెందడానికి ఆస్కారం ఉంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ప్రతిపాటి పుల్లారావు (చిలకలూరిపేట)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించి తగు చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పి.సునీల్ కుమార్ (గూడూరు)ః అధ్యక్షా, మొట్టమొదటిసారిగా ఈ సభలో మాట్లాడటానికి అవకాశమిచ్చిన పెద్దలు సభాపతి గారికి నాతోటి శాసనసభ్యులకు నమస్కారాలు. మాది నెల్లూరు జిల్లా గూడురు(ఎస్సీ)నియోజకవర్గం. 2009వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి డా.రాజశేఖరరెడ్డి గారు గూడూరు అర్బన్ హౌసింగ్ స్కీమ్ క్రింద దాదాపు 4 వేల పక్కా గృహాలను మరియు పట్టాలను కూడా మంజూరు చేశారు. ఇప్పటికి ఆరు సంవత్సరాలు అయ్యింది. అయినా ఒక్కరికి కూడా స్థలాన్ని చూపించలేదు. రెవెన్యూ అధికారులు మరియు హౌసింగ్‌కి సంబంధించిన అధికారులు తగాదాలు పెట్టుకొని ఒకరిమీద ఒకరు చెప్పుకొంటున్నారు. 4 వేల మంది లబ్ధిదారులు ఒట్టి పట్టాలను పట్టుకొని ప్రతిరోజు ఎమ్మార్వో మరియు కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. దయచేసి ఈ సమస్య పైన రెవెన్యూ మంత్రి గారు ఆలోచించి ఇప్పటికైనా వారికి పట్టాలు, స్థలాన్ని మంజూరు చేయాల్సిందిగా కోరుతున్నాను.

శ్రీమతి కె.మృణాళిని(వీపురుపల్లి)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు సునీల్ కుమార్ గారు గూడూరు నియోజకవర్గానికి సంబంధించిన హౌసింగ్ సమస్యను సభ దృష్టికి తీసుకొచ్చారు. నోట్ చేసుకోవడం జరిగింది. దాని మీద తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి(అనపర్తి) ః అధ్యక్షా, నమస్కారం. అనపర్తి నియోజకవర్గంలో రంగంపేట మండలం ఈలకొలాను గ్రామానికి చెందిన సర్వే నెం.180లో 25 ఎకరాల 94 సెంట్లలో ఒక చెరువు ఉండేది. దానిని కొంత మంది వ్యక్తులు కప్పేసి, 1984లో ఓడరేవు వెంకటకృష్ణారావు తండ్రిపేరు సత్యన్నారాయణ అనే పేరున 4 ఎకరాలు 90 సెంట్లకు పట్టాను జారీ చేయడం జరిగింది. తదుపరి 1989వ సంవత్సరంలో దానిని సబ్ డివిజన్ చేసి మూడు సర్వే నంబర్ల క్రింద అలాట్ చేసి, దానిని అమ్ముకోవడానికి అనుమతులు మంజూరు చేయడం జరిగింది. తర్వాత 1997వ సంవత్సరంలో నిమ్మగడ్డ శ్రీదేవి అనే వ్యక్తికి అమ్మడం జరిగింది. 2004వ సంవత్సరంలో అద్దంకి రామకరుణ భర్తపేరు ః శ్రీనివాసరావు గారికి అమ్ముకోవడం

జరిగింది. ఇది సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జ్‌మెంట్ ప్రకారం చెరువులను కప్పివేయడానికి లేక అమ్మడానికి అనుమతులు లేవు.

అదేవిధంగా జిల్లా కలెక్టర్ నుండి గానీ ఇతర రెవెన్యూ ఉన్నతాధికారుల నుండి అనుమతి లేకుండా అక్కడ స్థానిక రెవెన్యూ అధికారులే దీనికి అనుమతులను మంజూరు చేసి, అమ్ముకోవడానికి అనుమతినివ్వడం జరిగింది. దీని పైన ఎంక్వైరీ చేయమని స్థానిక తహసిల్దార్ గారిని అడిగిన వెంటనే, వారు ఎంక్వైరీ చేసే క్రమంలో 09.07.2014న ఆ రికార్డులను కొంత మంది విఆర్ఓలు మిస్ చేయడం జరిగింది. దాని పైన స్థానిక తహసిల్దారు ఫిర్యాదు చేసినప్పటికీ రెవెన్యూ అధికారుల ప్రోద్బలంతో స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదు. చివరికి జిల్లా కలెక్టర్ గారు కలుగజేసుకున్న తర్వాత 23.07.2014న ఎఫ్ఐఆర్‌ను రిజిస్టర్ చేయడం జరిగింది. అయినా ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అదేవిధంగా రంగంపేట మండలంలోని దొడ్డిగుంట గ్రామానికి చెందిన రెవెన్యూ రికార్డులు మిస్ అయ్యాయి. ఈ రెండు గ్రామాలకు సంబంధించిన రెవెన్యూ రికార్డులు లేకపోవడం వలన ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరేదేమంటే, దీని పైన తగు విచారణ జరిపించి, పోయిన రికార్డులను వెతికించి ప్రజలకు అందుబాటులో ఉండేలా చూడటం, మరియు ఆ రికార్డులు మిస్ కావడానికి కారకులైన వ్యక్తుల పైన చర్యలు తీసుకునే విధంగా ఆదేశించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ప్రతిపాటి పుల్లారావు(చిలకలూరిపేట) : అధ్యక్షా, గౌరవ సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించి తగు చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ పీల గోవింద సత్యనారాయణ(అనకాపల్లి) : అధ్యక్షా, విశాఖపట్నం జిల్లాలోని అనకాపల్లి నియోజకవర్గంలో నల్లబెల్లం సమస్య ప్రధాన సమస్యగా ఉంది. ఈ రోజు భారతదేశంలో ఉన్న అతి పెద్ద బెల్లం మార్కెట్లలో రెండవది అనకాపల్లి బెల్లం మార్కెట్టు. బెల్లాన్ని తయారు చేసేటప్పుడు కెమికల్ వాడితే ఆరోగ్యానికి హానికరం, కెమికల్‌ని వాడకుండా తయారుచేస్తే ఎక్సైజ్ వారు దౌర్జన్యంగా కేసులు పెడతారు. మన తెలుగుదేశం ప్రభుత్వ పరిపాలనలో రైతులకు పెద్దపీట వేశారు. అలాగే మా నియోజకవర్గాన్ని దృష్టిలో పెట్టుకొని, సంబంధిత ఎక్సైజ్ శాఖా మంత్రిగారికి, వ్యవసాయ శాఖ మంత్రి గారికి తమరి ద్వారా విన్నవిస్తున్నాను. కెమికల్ వాడనప్పుడే బెల్లం నల్లగా వస్తుంది, కెమికల్ వాడినట్లయితే బెల్లం తెల్లగా వస్తుంది. ఆరోగ్యపరంగా కెమికల్ వాడని బెల్లమే మంచిది. ప్రతి ఒక్కరు నల్ల బెల్లాన్ని ఉపయోగించడానికి ప్రయత్నిస్తారు.

పూర్వం ఎక్సైజ్ శాఖ వారు ఒక పాలసీని డిసైడ్ చేశారు. నల్లబెల్లం వల్ల నాటు సారాను తయారు చేస్తారని ఒక జీఓను జారీ చేసి నల్లబెల్లాన్ని నిషేధించారు. ఆ విషయాన్ని అప్పుడు అధికారంలో ఉన్న ఎన్‌టి రామారావు గారి దృష్టికి తీసుకెళ్లగా వారు ఆ జీఓను ఎత్తివేయడం జరిగింది. మరలా రెండవ సారి మరో జీఓను జారీ చేశారు. దాని మీద హైకోర్టుకు వెళ్లడం జరిగింది.

చెరుకు రైతులకు సంబంధించిన నల్లబెల్లం సమస్య ఈ విధంగా ఉంటే మాకు అందుబాటులో ఉన్న ఏకైక షుగర్ ఫ్యాక్టరీ, వివి రమణ తుంపాల షుగర్ ఫ్యాక్టరీ, ఆ ఫ్యాక్టరీని 1939వ సంవత్సరంలో ప్రారంభించారు. ఆ ఫ్యాక్టరీకి పాత యంత్రాల ఉండటం వల్ల రికవరీ ఎక్కువగా రాదు, ఆరు నుండి ఏడు శాతం మాత్రమే వస్తుంది. ఎన్నికల సందర్భంలో మా అభిమాననటుడు శ్రీ నందమూరి బాలకృష్ణ గారి దృష్టికి ఈ సమస్యను తీసుకువెళ్లగా, ఆ సమస్యను మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు గారి దృష్టికి తీసుకువెళతానని వారు వాగ్ధానం చేయడం జరిగింది. మొన్న సభలో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు మాట్లాడుతూ దీని ఆధునికీకరణ చేస్తామని చెప్పారు.

ఈ సభ ద్వారా మరొక్కసారి విన్నవించుకుంటున్నాను. మా తుంపాల షుగర్ ఫ్యాక్టరీ వర్కర్లకు ఎనిమిది నెలల నుండి జీతాలు లేవు. గత సంవత్సరానికి సంబంధించిన పెండింగ్ జీతాలను మాత్రమే గౌరవమంత్రివర్యులు శ్రీ గంటా శ్రీనివాసరావు గారి చొరవతో ఆప్కాబ్ నుండి రూ.3 కోట్లను అప్పుతెచ్చి క్లియర్ చేయడం జరిగింది. ఇంకా రూ.8 కోట్లు బకాయిలు ఉన్నాయి. ప్రస్తుతం ఎనిమిది నెలల నుండి జీతాలు లేవు. తమరి ద్వారా గౌరవ వ్యవసాయ శాఖామంత్రి గారికి మరియు ఎక్సైజ్ శాఖా మంత్రి గారికి, మా గౌరవ ముఖ్యమంత్రి గారికి కూడా విన్నవిస్తున్నాను. ప్రధాన సమస్య నల్లబెల్లంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయడం, రెండవది మా తుంపాల షుగర్ ఫ్యాక్టరీ ఆధునికీకరణ, మూడవది ఆ ఫ్యాక్టరీకి సంబంధించిన ఉద్యోగుల జీతాలను వెంటనే చెల్లించే విధంగా చర్యలు తీసుకోవడం మరియు రైతుల బకాయిలను కూడా చెల్లించే విధంగా చూడటం.

మరొక ప్రధానమైన సమస్య ఉంది. అక్కడ 300 పడకల ఆసుపత్రి ఒకటి ఉంది. ఆ ఆసుపత్రిని డా.నందమూరి తారక రామారావు గారి పేరున స్థాపించారు. అది నందమూరి తారక రామారావు ఆసుపత్రి. ఆ ఆసుపత్రి నాలుగు నియోజకవర్గాలకు సంబంధించిన ఆసుపత్రి. ఎలమంచిలి, అనకాపల్లి, పెందుర్తి, చోడవరం, ఈ నాలుగు నియోజకవర్గాల నుండి పేషెంట్లు వస్తారు. ప్రతిరోజు 1200 నుండి 1300 మంది పేషెంట్లు ఆ ఆసుపత్రికి వస్తారు. అక్కడ డాక్టర్ల కొరత తీవ్రంగా ఉంది. మా హెల్త్ మినిస్టర్‌గారికి కూడా వినతిపత్రాన్ని సమర్పించాను. దయచేసి ఈ సమస్యలను పరిష్కరించాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వానికి గౌరవ మంత్రులకు తెలియజేస్తున్నాను.

శ్రీ ప్రతిపాటి పుల్లారావు (చిలకలూరిపేట)ః అధ్యక్షా, గౌరవ సభ్యులు గోవిందు సత్యన్నారాయణ గారు సభ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను నోట్ చేసుకోవడం జరిగింది. ఆ సమస్యలు ప్రభుత్వ పరిశీలనలో కూడా ఉన్నాయి. తప్పకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

...

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు(విశాఖపట్నం నార్త్): అధ్యక్షా, ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. లో విధులు నిర్వహిస్తోన్న మహిళా కండక్టర్లకు తీరని అన్యాయం జరుగుతోంది. ఉదయం ఆరు గంటలకు బస్టాండ్ డిపో నుంచి బస్సు బయలుదేరాలంటే మహిళా కండక్టర్లు ఉదయం ఐదు గంటలకు బయలుదేరి డ్యూటీకి రావల్సి ఉంటుంది. డ్యూటీకి వెళ్లే ముందు కాలకృత్యాలు తీర్చుకోవడం తప్పితే డ్యూటీకి ఎక్కిన తరువాత కాలకృత్యాలు తీర్చుకోవాలంటే కష్టతరమవుతోంది. డిపో నుంచి బయలుదేరిన తరువాత బస్ పాయింట్స్ ఉంటాయి గానీ అక్కడ టాయ్‌లెట్స్ సౌకర్యం ఉండదు. మహిళా కండక్టర్లకు డ్యూటీ దిగే సమయం అంటే మధ్యాహ్నం మూడు, నాలుగు గంటల వరకు కూడా టాయ్‌లెట్స్ సౌకర్యం లేకపోవడం వల్ల చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. గతంలో మేం ఆనాటి విశాఖపట్నం పార్లమెంట్ సభ్యురాలు మరియు ఆనాటి కేంద్రమంత్రివర్యులైన శ్రీమతి దగ్గుపాటి పురందేశ్వరి గారి దృష్టికి సదరు విషయాన్ని తీసుకుపోగా, మొక్కుబడిగా రెండో, మూడో టాయ్‌లెట్స్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. కానీ ఇప్పటి వరకు నీటి సౌకర్యాన్ని వాటిల్లో సమకూర్చలేదు. విశాఖపట్నం లాంటి మహా నగరంలోనే ఈ పరిస్థితి ఉంటే మిగితా చోట్ల ఉంటున్న పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. రాష్ట్రవ్యాప్తంగా ఇటువంటి ఇబ్బందులను మహిళా కండక్టర్లు పడుతున్నారు. తప్పనిసరిగా ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. మంత్రివర్యులు అవసరమైన చోట మహిళా కండక్టర్లకు టాయ్‌లెట్స్ సౌకర్యాల కల్పనపైన తగు చర్య తీసుకోవాల్సిన అవసరముంది. ఆ సౌకర్యాల కల్పనకుగాను ఒక స్పెసిఫిక్ టైమ్ ఫ్రేమ్ ఇవ్వాల్సి ఉంది. మూడు, నాలుగు నెలల టైమ్ ఫ్రేమ్ ఇచ్చి ఎట్టి పరిస్థితుల్లో మహిళా కండక్టర్లకు టాయ్‌లెట్స్ సౌకర్యాన్ని కల్పించకపోతే చాలా ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉంది.

శ్రీ సిద్ధా రాఘవరావు(దర్శి) : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాలను నోట్ చేసుకున్నాను. తప్పకుండా పరిశీలించి వాటిపైన చర్య తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కె.నారాయణస్వామి(గంగాధర నెల్లూరు): అధ్యక్షా, మన రాష్ట్రంలో రిజర్వేషన్ విధానాన్ని అమలుచేసి, తద్వారా మమ్మల్నంతా ఎమ్మెల్యేలుగా ఎన్నుకోవడం జరిగింది. చిత్తూరు జిల్లాలోని గంగాధర నెల్లూరు నియోజకవర్గం రిజర్వుడ్ నియోజకవర్గం. అక్కడ పూర్తిగా ఎస్సీ, ఎస్టీ, బి.సి. వర్గాలకు చెందిన ప్రజానీకమే అధికంగా ఉంది. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నికల ముందు అనేక వాగ్ధానాలు చేశారు. అందులో భాగంగానే ప్రతి గ్రామంలో కూడా స్మశానవాటికలను ఏర్పాటుచేస్తామని, మూడు సెంట్ల భూమిని ప్రతి నిరుపేదకు ఇంటి స్థలాన్ని

ఇస్తామని, ఎస్సీ, ఎస్టీ, బి.సి. వర్గాల కుటుంబాలకు రెండేసి ఎకరాల భూమిని కూడా ఇస్తామని చెప్పడం జరిగింది.

అధ్యక్షా, మా నియోజకవర్గంలో ఆరు మండలాలున్నాయి. ఆరు మండలాల్లో కూడా గతంలో పేదలకు పంచి ఇచ్చిన డి.కె.టి.పట్టాల్లోనే మరల అవే డి.కె.టి. పట్టాలతో మరొకరి పేరుతో పట్టాలను ఇస్తూ రకరకాల అవకతవకలకు ప్రభుత్వాధికారులు పాల్పడుతున్నారు. ఒకే పట్టాపైన పది మందికి పాస్‌బుక్‌లిచ్చారు. చాలా కాలంలో ఎమ్మార్వోలు, ఎంపిడివోలు అదే ప్రాంతంలో చాలా కాలంగా పనిచేస్తున్నారు. వాళ్లను అక్కడి నుండి బదిలి చేయమని నేను చెప్పడం లేదు గానీ సదరు అవకతవకలపైన పూర్తిగా దర్యాప్తు చేసి కచ్చితంగా అర్హులైన నిరుపేదలకు డి.కె.టి. పట్టాలివ్వవల్సిందిగా కోరుతున్నాను.

అదే విధంగా మరొక చిన్న సబ్‌మిషన్. రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడ చూసినా సరైన స్మశానవాటికలు లేవు. మా నియోజకవర్గపరిధిలోని ఎస్సీ, ఎస్టీ, బి.సి. కులాలకు కచ్చితంగా ప్రత్యేకించి స్మశానవాటికలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ప్రతి దళిత కుటుంబానికి రెండేసి ఎకరాల భూమిని ఇస్తామని మొన్నటి ఎన్నికల సందర్భంగా ప్రజానీకానికి చెప్పినటువంటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వ వాగ్ధానాన్ని కూడా మీరు ఎప్పటి నుంచి కచ్చితంగా నెరవేరుస్తారోఈ సభ ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి విన్నవిస్తున్నాను. ఎప్పటి నుంచి ఈ కార్యక్రమాన్ని మొదలుపెడతారో చెప్పవల్సిందిగా కోరుకుంటున్నాను.

అధ్యక్షా, నేను శాసనసభ్యుడిగా సభకు రెండవ పర్యాయం రావడం జరిగింది. సభలో అన్ని విషయాలను నేను గమనిస్తున్నాను. అధికారపక్ష సభ్యులు ప్రతిసారి గత పదిసంవత్సరాల కాలంతో పోల్చుకుంటూ అంశాలపైన చర్చను మొదలుపెడుతున్నారు. కానీ ప్రభుత్వం రాబోయే కాలాన్ని పరిగణనలోకి తీసుకోకుండా వ్యవహరిస్తోంది. గతంలో ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రాన్ని పరిపాలించింది.

(అధికారపక్షం వైపు సభ్యుల నుంచి అంతరాయం)

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, గౌరవ సభ్యులు, శ్రీ కె.నారాయణ స్వామి చెప్పినటువంటి విషయాలను నోట్ చేసుకోవడం జరిగింది. పరిశీలించి చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీమతి వంతల రాజేశ్వరి (రంపచోడవరం): అధ్యక్షుల వారికి నమస్కారాలు. రంపచోడవరం నియోజకవర్గంలో చాలా మంది అర్హత కల్గిన గిరిజనులకు పెన్షన్ అందడం లేదు. గతంలో సర్వే పేరుతో అర్హులైన గిరిజనులకు పెన్షన్ ఇవ్వడం లేదు. సుమారు ఐదు వేల మంది

అర్హులైన గిరిజనులు పెన్షన్ పొందడం లేదు. మా నియోజకవర్గంలోని పెన్షన్‌దారులను ప్రభుత్వాధికారులు రద్దుచేశారు. కారణమేమిటంటే, 70-80 వయస్సుపైబడిన కార్డులను 30-40 వయస్సుతో ఉన్నట్టుగా అధికారులు తప్పుగా వయస్సును నమోదు చేసిన కారణంగా రద్దయినట్టుగా తెలిసింది. కానీ సహజంగానే చూడడానికి 89-90 సంవత్సరాల వయస్సు కల్గిన గిరిజన పెద్దలు వాస్తవంగా ఉన్నప్పటికి అధికారులు వయస్సును తప్పుగా 30-40 సంవత్సరాలుగా రికార్డుల్లో నమోదు చేసిన కారణంగా పెన్షన్‌ను రద్దుచేసినారు. అందుకు అమాయకులైన గిరిజనులు బలైనారు. వయస్సును తప్పుగా అధికారులే నమోదు చేసినారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగానే అర్హులైన సుమారు ఐదు వేల మంది గిరిజనులకు ఈనాడు పెన్షన్ అందడం లేదు. తద్వారా చాలా ఇబ్బందులకు గురౌతున్నారు. తక్షణమే చర్యలు తీసుకోవల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీమతి కిమిడి మృణాళిని(చీపురుపల్లి): అధ్యక్షా, గౌరవ సభ్యురాలు చెప్పిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా గిరిజన ప్రాంత ప్రజానీకానికి అన్యాయం జరగకుండా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకుంటుందని తెలియజేస్తున్నాను.

శ్రీమతి గౌరు చరితారెడ్డి (పాణ్యం): స్పీకర్ సార్, ధన్యవాదాలు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పుడున్న కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా పేద విద్యార్థులకు ఇంగ్లీషు మీడియం విద్య అందజేయాలనే ముఖ్యోద్దేశంతో గత ప్రభుత్వం మోడల్ స్కూల్స్‌ను ఏర్పాటు చేసింది. చాలా దురదృష్టకరం. ఎందుకంటే, ప్రభుత్వ పాఠశాలల్లో ఎలాంటి సమస్యలతో విద్యార్థులు బాధపడుతున్నారో ఈ మోడల్ స్కూల్స్‌లో కూడా అలాంటి సమస్యలతో పేద విద్యార్థులు సతమతమవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలే మోడల్ స్కూల్స్‌లో కూడా పునరావృతమవుతున్నాయి.

అధ్యక్షా, ఈ సందర్భంగా నేను ఒక విషయాన్ని సభ దృష్టికి తీసుకువస్తున్నాను. మా కర్నూలు జిల్లాకు మొత్తం 36 మోడల్ స్కూల్స్ మంజూరుకాగ అందులో 32 మోడల్ స్కూల్స్ ప్రారంభమై తరగతులు నిర్వహిస్తున్నాయి. ఇంకా నాలుగు మోడల్ స్కూల్స్ ప్రారంభం కాలేదు. అంతేగాకుండా మోడల్ స్కూల్స్‌కు హాస్టల్ వసతిని కూడా ప్రభుత్వం కల్పించింది. కానీ, ఏ స్కూల్‌లో కూడా హాస్టల్ వసతిని విద్యార్థులకు ఇంకా కల్పించలేదు. ప్రారంభమైన 32 మోడల్ స్కూల్స్‌లోని 32 మంది ప్రిన్సిపాల్స్‌కు గాను కేవలం 19 మంది ప్రిన్సిపాల్స్ మాత్రమే ఆయా పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్నారు. అలాగే పి.జి.టి.లు కూడా మోడల్ స్కూల్స్‌లో లేరు. వాటి సత్వర భర్తీకి చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. 384 మంది పి.జి.టి.లను తీసుకోమని ప్రభుత్వం చెప్పినప్పటికి కేవలం 226మందిని తీసుకున్నారు. ఇంకా 158 పి.జి.టి. పోస్ట్‌లు ఖాళీగా ఉన్నట్టు సమాచారం ఉంది. ఇంటర్వ్యూల ప్రక్రియ కూడా పూర్తయింది. కానీ నియామక ఉత్తర్వులు రాలేదు. కాబట్టి ప్రభుత్వం సత్వరమే స్పందించి ఇంటర్వ్యూలో పాల్గొన్న అభ్యర్థులకు

నియామక ఉత్తర్వులు ఇవ్వవల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అలాగే టి.జి.టి. పోస్ట్‌లు కూడా ఖాళీగా ఉన్నాయి. జిల్లాలోని 224 పోస్ట్‌లకు గాను కేవలం 84 మంది టీచర్లు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. ఆయా స్కూళ్లలో తగిన సిబ్బంది లేకపోవడం వల్ల చాలా మంది విద్యార్థులు స్కూళ్లల్లో చేరి కూడా మళ్లీ కార్పొరేట్ స్కూల్స్‌కు వెళ్లి అధిక ఫీజులు చెల్లిస్తూ విధ్యనభ్యశిస్తున్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో, మోడల్ స్కూల్స్‌లో చాలా సమస్యలున్నాయి. మౌలిక సదుపాయలు లేవు. విద్యార్థులు స్కూళ్లకు వెళ్లడానికి కనీస రోడ్ సౌకర్యంగానీ, కరెంటు సౌకర్యం గానీ, తాగునీటి వసతి గానీ, టాయ్‌లెట్ సౌకర్యం కానీ లేనందున విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారు. మోడల్ స్కూల్స్‌ను మండల కేంద్రాలకు దూరంగా ఎక్కడో గుట్టల పైన, తిప్పల మీద ఏర్పాటు చేయడం వల్ల రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల కూడా చాలా మంది విద్యార్థులు ఆయా స్కూళ్లకు వెళ్లి విద్యనభ్యశించలేకపోతున్నారు. కాబట్టి నేను మీద్వారా గౌరవ సంబంధిత మంత్రి గారిని కోరుతున్నాను. వెంటనే స్కూళ్లలో ఉన్న ఖాళీ పోస్ట్‌లను భర్తీ చేసి, మౌలిక సదుపాయాలను కల్పించవల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట): అధ్యక్షా, గౌరవ సభ్యురాలు శ్రీమతి గౌరు చరితారెడ్డి గారు చెప్పినటువంటి అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖామాత్యులకు తెలియపర్చి సత్వర చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ కదిరి బాబురావు(కనిగిరి): అధ్యక్షా, ప్రకాశం జిల్లా కనిగిరి నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య తీవ్రంగా ఉంది. ఎందుకంటే గత నాలుగు సంవత్సరాల నుంచి వర్షాలు సరిగా పడకపోవడం వల్ల నియోజకవర్గంలోని గ్రామాల్లో చెరువులు ఎండిపోవడం, గ్రౌండ్ వాటర్ లెవల్స్ తగ్గిపోవడం వల్ల ప్రజానీకానికి త్రాగునీరు లేదు. నియోజకవర్గంలో పశువులకు, మూగజీవాలకు కూడా త్రాగునీరు లేక చనిపోవడం కూడా జరుగుతోంది. కేవలం నీటి వసతి లేనందునే నియోజకవర్గం నుంచి చాలా మంది ప్రజలు కర్ణాటక, తమిళనాడు మరియు మహారాష్ట్ర రాష్ట్రాలకు ఉపాధి నిమిత్తం వలసపోతున్నారు. మా నియోజకవర్గపరిధిలో ఎటువంటి సాగునీటి ప్రాజెక్టులు లేవు కాబట్టి ప్రభుత్వం బోర్లు వేయించి త్రాగునీటి వసతిని కల్పించాలని కోరుతున్నాను. బోర్లు వేసినప్పటికి కూడా నీరు పడనటువంటి పరిస్థితి ప్రస్తుతం కనిగిరి నియోజకవర్గంలో ఉంది. బోర్లు వేస్తే నియోజకవర్గంలోని కొన్ని ప్రాంతాల్లో నీరు పడుతోంది మరికొన్ని ప్రాంతాల్లో బోర్లు వేసినప్పటికి నీరు పడనటువంటి పరిస్థితి దాపురించింది. ఆర్.డబ్ల్యూ.ఎస్. ద్వారా నియోజకవర్గానికి త్రాగునీటి వసతి కల్పించడం తప్పితే వేరే ప్రత్యామ్నాయాలు లేవు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో త్రాగునీటి సమస్య ఉంది. ఆ సమస్యను రెక్టిఫై చేయకుంటే చాలా కష్టమవుతుంది. దయచేసి ఆ సమస్యను సంబంధిత మంత్రిగారి దృష్టికి తీసుకురావాలని కోరుకుంటున్నాను.

అదే విధంగా కనిగిరి నియోజకవర్గం నగర పంచాయతీ క్రింద కొత్తగా మునిసిపాలిటీగా ఏర్పాటుచేయబడింది. కనిగిరి నగర పంచాయతీ ముందస్తు పర్మిషన్ లేకుండా ఒక్కో ఏరియాలో మూడు నుంచి నాలుగువందల భవనాలను నిర్మించడమే గాకుండా, నాలుగైదు అంతస్థుల భవనాలను అక్రమంగా నిర్మించడం జరిగింది. ఆయా భవనాలకు పర్మిషన్స్ లేవు, భవన యజమానులు ఆస్తిపన్నులను కూడా నగర పంచాయతీకి చెల్లించడం లేదు. ఆయా భవనాలకు కనీసం టైటిల్స్ కూడా లేవు. విపరీతంగా భవన నిర్మాణాలు జరిగాయి. కేవలం 15-16 అడుగుల దూరంలోనే ఐదారు అంతస్తుల భవనాలను యజమానులు నిర్మించడం జరిగింది. ఏ విధమైన చర్యలు ఆయా అక్రమ భవనాలపైన ప్రభుత్వం తీసుకుంటుందో సంబంధిత మంత్రి గారు తెలియజేస్తే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, కనిగిరి నియోజకవర్గంలోనే పామూరు, పి.సి.పల్లి, హనుమంతునిపాడు (హెచ్.ఎం.పాడు) మండలాల్లో గత ఐదు, పది సంవత్సరాల్లో వేల ఎకరాల ప్రభుత్వ భూములను కబ్జాచేసి ఆయా భూముల్లో సుబాబులు వంటి పంటలను వేసుకోవడం జరుగుతోంది. మొత్తం ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించి పంటలను వేయడం జరుగుతోంది. ప్రభుత్వ భూములన్ని వారి కంబంధహస్తాల్లో ఉన్నాయి. పొలాలు వేసుకుని అక్రమంగా పంటలను పండించుకుంటున్నారు. రెండు మాసాల క్రితం మేం ఆయా మండలాలకు వెళ్లిన తరువాత, సదరు విషయమై విచారించగా దొంగ పట్టాపాస్ పుస్తకాలతో, దొంగతనంగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకుని ఆ భూముల్లో పంటలు పండించుకుంటున్నారు. సదరు విషయంపైన ప్రభుత్వం ఏ చర్యలు తీసుకుంటోంది. ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను ప్రభుత్వం వాపస్ తీసుకోవడానికి అవసరమైన చర్యలు గైకొనవల్సిందిగా తమరిద్వారా ప్రభుత్వాన్ని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు(చిలకలూరిపేట): గౌరవ సభ్యులు, శ్రీ కదిరి బాబురావు గారు సభ దృష్టికి తీసుకువచ్చిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. సంబంధిత శాఖామాత్యులకు సదరు అంశాలను తెలియపర్చడం జరుగుతుంది.

...

మిస్టర్ స్పీకర్ : బుచ్చయ్య చౌదరి గారు..

శ్రీ జి.బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి రూరల్): అధ్యక్షా, గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి గారికి, నా నియోజక వర్గానికి సంబంధించిన ఒక ప్రధాన సమస్యను వారి దృష్టికి తీసుకు వస్తున్నాను. రాజమండ్రి రూరల్ నియోజకవర్గంలోని కడియంలో బహుశా ప్రపంచ స్థాయి నర్సరీలన్నీ అక్కడే ఉన్నాయి. 800 యూనిట్స్ అక్కడ నడుస్తున్నాయి. ఉత్తరాంధ్రా శ్రీకాకుళం, విజయనగరానికి చెందిన 40 వేల మంది బలహీన వర్గాలకు చెందిన మైగ్రెటీ కార్మికులు అక్కడ పనిచేస్తున్నారు. వారికి ఆధారంగా ఈ నర్సరీ ఉంది. ఈ పరిశ్రమను నిలబెట్టవలసిన బాధ్యత

ప్రభుత్వం మీద ఉంది. సరైన మార్కెట్ సౌకర్యాలు కల్పించనందువల్ల కానీ, తక్కువ లాభాలను పొందడం వలన, పరిశ్రమ అభివృద్ధి చెందలేకపోతుంది. ఇక్కడున్న మొక్కలన్నింటిని గుజరాత్, మహారాష్ట్రాల వారు కారు చౌకగా తీసుకొని వెళ్లి అక్కడ నుండి విదేశాలకు ఎగుమతి చేసుకుంటున్నారు. ఇక్కడ వారికి మార్కెటింగ్ సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉంది. దీనిని వ్యవసాయరంగంగా గుర్తించాలి. వ్యవసాయానికి ఎలాగైతే ఉచితవిద్యుత్ ఇస్తున్నామో అలాగే వారికి కూడా ఆ విద్యుత్ సౌకర్యాన్ని కల్పించమని కోరుతున్నాను. దాదాపు 600 యూనిట్స్ ఉన్నాయి. రుణ మాఫీ విషయంలో ఇక్కడ వారికి కూడా, పెద్ద, పెద్ద వారిని వదిలేసినా, చిన్న, చిన్న వారికి వర్తింపుచేసి, రుణ విముక్తిని కల్పించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ ः మినిష్టర్ గారు.

శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు (చిలకలూరిపేట)ः గౌరవ సభ్యులు బుచ్చయ్య చౌదరి గారు సభ దృష్టికి తీసుకొచ్చిన అంశాలను నోట్ చేసుకోవడం జరిగింది. తప్పకుండా చర్యలు తీసుకుంటాం. ఏ విధంగా చేస్తే ఆ సెక్టార్ స్ట్రెంక్తన్ అవుతుంది ఆవిధంగా చర్యలు తీసుకుంటాం.

MR.SPEAKER: All the Papers included in the Agenda are deemed to have been laid on the Table of the House.

PAPERS LAID ON THE TABLE

1. **"A copy of the Statement of Fiscal Policy, as required under Section 5 of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005".**

2. **A copy of the Report of the Comptroller and Auditor General of India (Public Sector Undertakings) for the year ended 31st March, 2013, as required under Clause (2) of Article 151 of Constitution of India.**

3. **A copy of the Report of the Comptroller and Auditor General of India on Revenue Sector for the year ended 31st March, 2013, as required under Clause (2) of Article 151 of Constitution of India".**

4. **A copy of the Report of the Comptroller and Auditor General of India (Economic Sector) for the year ended 31st March, 2013, as required under Clause (2) of Article 151 of Constitution of India.**

5. **A copy in each of the Reports of the Comptroller and Auditor General of India (Local Bodies) for the year ended 31st March,**

2013, as required under Clause (2)of Article 151 of Constitution of India.

6. **A copy of the Report of the Comptroller and Auditor General of India (Revenue Sector) for the year ended 31st March, 2014, as required under Clause (2) of Article 151 of the Constitution of India.**

7. **A copy of the Report of the Comptroller and Auditor General of India (General and Social Sector) for the year ended 31st March, 2013, as required under Clause (2) of the Article 151 of Constitution of India.**

8. **A copy of the Notification issued in G.O.Ms.No.273, Revenue (Excise –II) dated 21st July, 2014, as required under Section 33 (2) of Andhra Pradesh Prohibition Act, 1995".**

9. **A copy of the following Notifications as required under Section 72 (4) of A. P. Excise Act, 1968 :**

    1. **G.O.Ms.No. 402, Revenue (Excise-II), 25th June, 2012**
    2. **G.O.Ms.No. 410, Revenue (Excise-II), 27th June, 2012**
    3. **G.O.Ms.No. 542, Revenue (Excise-II), 25th August, 2012**
    4. **G.O.Ms.No. 357, Revenue (Excise-II), 22nd June, 2013**
    5. **G.O.Ms.No. 397, Revenue (Excise-II), 1st July, 2013**
    6. **G.O.Ms.No. 264, Revenue (Excise-II), 22nd, June, 2014**
    7. **G.O.Ms.No. 265, Revenue (Excise-II), 22nd, June, 2014**
    8. **G.O.Ms.No. 267, Revenue (Excise-II), 24th June, 2014**
    9. **G.O.Ms.No. 274, Revenue (Excise), 21st July, 2014.**

MR.SPEAKER: I have some announcements to make.

ANNOUNCEMENTS

1) I am to announce to the House that the answers pertaining to 70 Starred Questions, 11 Short Notice Questions which were not included in the Business, on any day till 6-9-2014, are placed on the Table of the House and they shall form part of the proceedings of the House.

2) I am also to announce to the House that the Ministers concerned are, hereby, directed to furnish the replies directly to the Members, as regards the remaining Starred, Un-starred and Short Notice Questions Notices under Rule 74 and Rule 344 which were admitted and communicated to the Departments and for which answers have not yet been furnished.

3) Latest Apple i-pods with printers are being given to all the Members for the current Budget Session with TTD Prasadam

and compliments from Sangam Diary. All Members are requested to collect the same from Members Service section.

Now, tea break for ten minutes.

(Then the House adjourned at 11.15 a.m for Tea Break for ten minutes)

...

(స్వల్ప విరామానంతరం సభ తిరిగి 11.30 ని.లకు సమావేశమైంది)
(గౌరవ సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

మిస్టర్ స్పీకర్: సంతాప తీర్మానాలు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ ఎం.ఎస్. సంజీవరావుగారి మృతిపట్ల, ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ ఎం.ఎస్. సంజీవరావుగారు 1970-1972వ సంవత్సర కాలంలో తూర్పు గోదావరి జిల్లా రామచంద్రాపురం శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు మూడు పర్యాయాలు పార్లమెంటు సభ్యునిగా పనిచేశారు. వీరు కేంద్రమంత్రిగా కూడా తన బాధ్యతలను నిర్వర్తించారు. వీరు తన నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2014వ సంవత్సరం, సెప్టెంబరు 3వ తేదీన పరమపదించారు.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ సభ్యులు శ్రీ హెచ్. అప్పయ్యదొరగారి మృతిపట్ల, ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ, శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది. శ్రీ హెచ్. అప్పయ్యదొరగారు 1994-1999, మరియు 2004-2009వ సంవత్సర కాలంలో శ్రీకాకుళం జిల్లా, టెక్కలి శాసనసభ నియోజకవర్గం నుండి ప్రాతినిధ్యం వహించారు. వీరు 1985వ సంవత్సరంలో శ్రీకాకుళం నియోజకవర్గం నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహించారు. వీరు శాసనసభలో అనుగత చట్ట నిర్మాణ సమితికి అధ్యక్షుడిగా పని చేశారు. వీరు తన నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. వీరు 2014వ సంవత్సరం, సెప్టెంబరు 5వ తేదీన మరణించారు. వీరి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ, ఈ సభ రెండు నిమిషాలు సంతాపం ప్రకటిస్తుంది.

(సభ్యులందరూ నిలబడి రెండు నిమిషాల పాటు సంతాపం ప్రకటించారు.)

MR. SPEAKER: Now, A Resolution by the Hon'ble Chief Minister with regard to 33.33% Reservation to be extended to Backward Classes.

(వెనుకబడిన వర్గాలకు 33.33శాతం రిజర్వేషను మరియు ఇతర అంశాలపై
గౌరవ ముఖ్యమంత్రి గారి ప్రతిపాదన)

శ్రీ నారా చంద్రబాబునాయుడు(కుప్పం)ః అధ్యక్షా, ఈరోజు మీద్వారా వెనుకబడిన వర్గాలకు సంబంధించిన వారికి దేశం మొత్తం మీద అన్ని అసెంబ్లీల్లో, అదేవిధంగా పార్లమెంటులో 33.33 శాతం రిజర్వేషన్ పెట్టాలని, అదే విధంగా ఈరోజు వెనుకబడిన వర్గాల కోసం దేశంలో ఒక ప్రత్యేకమైన మంత్రిత్వశాఖను ఏర్పాటు చేయాలని, అంతేగాకుండా వెనుకబడిన వర్గాలకు దేశంలో ఖర్చు పెట్టే డబ్బుల్లో 25 శాతం సబ్‌ప్లాన్‌కు తీసుకురావాలని, అదేవిధంగా National Backward Class Commission ఏదైతే ఉందో, ఈ Backward Class Commission కు Constitutional Status ఇవ్వాలని, ఇదేకాకుండా ఈరోజు సెన్సెస్ కూడా చేసి, రాబోయే రోజుల్లో దేశంలో ఎంతమంది వెనుకబడిన వర్గాలవారు ఉన్నారో, వారందరికీ తగిన నిధులు, తగిన గుర్తింపు ఇవ్వాలని, అదేవిధంగా సెంట్రల్ గవర్న్‌మెంట్‌లో పనిచేస్తున్న ఉద్యోగస్తులందరికీ ప్రమోషన్లలో కూడా రిజర్వేషన్ పెట్టాలని ఒక తీర్మానాన్ని ప్రవేశ పెడుతున్నాం.

దీనికి నేపథ్యం మీరు ఒకసారి చూస్తే, మా ఎన్నికల మానిఫెస్టోలో కూడా చాలా స్పష్టంగా వెనుకబడిన వర్గాల కోసం ఏమేమి చేయాలనే వాటిని ప్రకటించాం. అదేవిధంగా కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండే డిపార్ట్‌మెంట్స్ గాని, వాళ్ల దగ్గరుండే నిధులు గాని, ఏవిధంగా తీసుకురావాలో వాటికి కూడా కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి చేస్తాం అని చెప్పాం. ఈరోజు బీసీలకు రావలసిన రాజ్యాంగపరమైన, ఆర్థికపరమైన, విద్యాపరమైన, ఉద్యోగపరమైన హక్కులను సాధించడం కోసం తెలుగుదేశం పార్టీ కృషి చేస్తుందని ఎన్నికల మానిఫెస్టోలో చాలా స్పష్టంగా చెప్పాం. ఈరోజు ఇక్కడ తెలుగుదేశం పార్టీకి అవకాశమున్న అన్ని విషయాలలో పెద్ద ఎత్తున పనులన్నీ చేయడం జరిగింది.

రాష్ట్ర చరిత్రలో మొట్టమొదటిసారిగా, ఒక బీసీకి ఉపముఖ్యమంత్రి ఇచ్చిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి దక్కింది. (ట్రెజరీ బెంచ్ నుంచి చప్పట్లు) అదేవిధంగా బీసీలకు ప్రముఖమైన రెవెన్యూ, ఫైనాన్స్, కమర్షియల్ టాక్సెస్, పంచాయతీరాజ్, ఎక్సైజ్, ఎంప్లాయిమెంట్, యూత్ అఫైర్స్ ఇలాంటి పోర్ట్‌పోలియోలు అన్నీ ఇవ్వడం జరిగింది. చీఫ్ విప్‌గా కూడా బీసీలకు సంబంధించిన వ్యక్తినే పెట్టడం జరిగింది. అదేవిధంగా బీసీలను ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో అగ్ర స్థానానికి తీసుకువెళ్లాలనేదే తెలుగుదేశం పార్టీ సిద్ధాంతం. 1982వ సంవత్సరంలో స్వర్గీయ ఎన్.టి.రామారావుగారి నాయకత్వంలో తెలుగుదేశం పార్టీ

అధికారంలోకి వచ్చిన తర్వాతనే, పేద, బడుగు, బలహీన వర్గాలకు అవకాశాలు వచ్చాయి. ఎంఎల్ఏలుగా టికెట్లు ఇవ్వడం, అదేవిధంగా సరైన మంత్రిపదవులు ఇవ్వడం జరిగాయి.

1986వ సంవత్సరంలో బీసీల కోసం మొట్టమొదటిసారిగా, మురళీధర్‌రావు కమీషన్‌ను ఏర్పాటు చేసి, ఆ కమీషన్ రికమెండేషన్స్ అన్నీ తెలుగుదేశం ప్రభుత్వం ఆమోదించడం జరిగింది. ఆ తర్వాత మొట్టమొదటిసారిగా 1987వ సంవత్సరంలో స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు గౌరవం దక్కాలని 20 శాతం రిజర్వేషన్‌ను ఆనాడు కల్పించడం జరిగింది.

అదేవిధంగా 1978వ సంవత్సరంలో శ్రీ ఎన్.టి.రామారావుగారు ఆనాడు National Front Chairman గా ఉండి, Mandal Commission ఏర్పాటుచేయడం, Mandal Commission లో పేర్కొనిన ప్రకారం 40 సిఫార్సులను ఆమోదించారు. తర్వాత వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఈ రికమెండేషన్స్‌ను పూర్తిగా విస్మరించింది. వీటిని కూడా బుట్టదాఖలాలు చేశారు.

మొట్టమొదటిసారిగా All India Level లో చూస్తే, 27 శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్ తీసుకొచ్చిన ఘనత శ్రీ ఎన్.టి.రామారావుగారికి, National Front కి దక్కింది. (ట్రెజరీ బెంచ్ నుంచి చప్పట్లు) ఆ ఉద్యోగాల రిజర్వేషన్ల వల్ల ఈరోజు దేశంలో IAS మొదలగు ఉద్యోగాలలో బీసీల పరిస్థితి మెరుగుపడిందని తెలియజేస్తున్నాను. పైగా నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత 1995 నుంచి 2004వ సంవత్సరం వరకు, ఆరోజున కూడా పెద్ద ఎత్తున విద్యాపరంగా, ఆర్థికపరంగా, సామాజికపరంగా, రాజకీయపరంగా నేను బీసీలను పైకి తేవాలని అనేక కార్యక్రమాలను తీసుకొచ్చాను. ఆరోజు అనేక కార్యక్రమాలను తీసుకొచ్చి, ప్రత్యేకంగా రెసిడెన్సియల్ స్కూల్స్‌లాంటివి ఏర్పాటుచేయటం జరిగింది.

గీత కార్మికులకు తాటి, ఈత చెట్లను పెంచుకొనేందుకు 5 ఎకరాల భూమిని ఇస్తూ 560 జీ.ఒ.ను తీసుకొచ్చాం. గొర్రెల కాపర్లకు బంజర భూములు, చెరువులు, గుంటల్లో గొర్రెలను మేపుకోవటానికి 559జీ.ఓ.ను తీసుకొచ్చాం. తుమ్మకాయను గొర్రె కాపర్లు ఉపయోగించుకోవటానికి 1016 జీ.ఒ.ను తీసుకొచ్చాం. రజకులకు ప్రభుత్వరంగ సంస్థల్లో ఉద్యోగాల కల్పనకోసం 27 జీ.ఒ.ను తీసుకొచ్చాం. నాయి బ్రాహ్మణులకు తీర్థ స్థలాల్లో తల నీలాలు, పుట్టు వెంట్రుకలు తీయడానికి వీలుగా 254 జీ.ఒ.ను తీసుకొచ్చాం. మత్స్యకారులకు సబ్సిడీ ద్వారా రుణాలు అందించి, చేప పిల్లలు, వలలు, సైకిళ్లు, పడవలు ఇవ్వడానికి 353 జీ.ఒ.ను తీసుకురావడం జరిగింది. ఆ తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఈ జీఓలన్నిటినీ తుంగలో తొక్కారు. వెనుకబడిన వర్గాలకు పూర్తిగా నష్టం చేసే పరిస్థితి వచ్చింది.

అదే విధంగా, ఆరోజు ఆదరణ పథకాన్ని తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చింది. ఈరోజు ప్రపంచీకరణ వస్తోంది. ఈ ప్రపంచీకరణలో వెనుకబడిన వర్గాలవారు పూర్తిగా నష్టపోతున్నారు. కాంపిటిషన్‌లో తట్టుకోలేకపోతున్నారు. అందుకని, మొత్తం వెనుకబడిన వర్గాలవారికి న్యాయం చేయాలని, ఆదరణ కార్యక్రమం తీసుకొచ్చి, నాణ్యమైన పనిముట్లను, ఆధునికమైన పనిముట్లను తీసుకొచ్చి దగ్గరదగ్గర 6లక్షల మంది చేతి వృత్తుల వారికి ఆ పనిముట్లు ఇచ్చి, వాళ్ల పనితనాన్ని మెరుగుపరిచి ముందుకు తీసుకువెళ్లాం. తర్వాత వచ్చిన ప్రభుత్వాలు ఆదరణను తీసేశారు. గాల్లో మాటలు చెప్పారు. కానీ ఏ ప్రాజెక్టును కూడా అమలు చేయలేదు.

...

చేనేత కార్మికులకు చీర, ధోవతి సబ్సిడీతో తెలుగుదేశం ప్రభుత్వం పథకం తీసుకురావడం జరిగింది. అదేమాదిరి హౌస్ కం వర్క్‌షెడ్‌లు ఇచ్చాం. ఇవి కూడా పెద్దఎత్తున ఇచ్చి, ఆర్టిజన్ క్రెడిట్ లోన్స్ పథకాన్ని పెట్టి, ఇంకొక ప్రక్క పవర్ లూమ్స్‌కి కరెంటు విషయంలో కూడా 50 శాతం సబ్సిడీ ఇవ్వడంజరిగింది. మత్స్యకారుల పిల్లలకు 60 ఆశ్రమ పాఠశాలలు పెట్టడం జరిగింది. బి.సి.లకు ప్రత్యేక రెసిడెన్షియల్ స్కూల్స్ పెట్టాం. వడ్డెర, గొర్రెల కాపరులకి 22 ఆశ్రమ పాఠశాలలు పెట్టడం జరిగింది. హాస్టల్స్ ఏర్పాటు చేశాం. పదవ తరగతి వరకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు యివ్వడం జరిగింది. పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు ఇవ్వడం, అదేమాదిరిగా 'మెరుగు' అనే కార్యక్రమాన్ని తీసుకువచ్చి, చదువుకునే పిల్లలను పోటీ పరీక్షలకు సిద్ధం చేసేందుకు, శిక్షణా కార్యక్రమాలని ప్రవేశపెట్టడంజరిగింది.

అయితే, దేశంలో అనేక విధాలుగా, అనేక మంది నాయకులు పోరాడారు. వారిచ్చిన స్ఫూర్తిని ఒకసారి మనం గుర్తుకు తెచ్చుకోవాల్సిన అవసరముంది. వారిలో జ్యోతీరావుపూలే, పెరియార్ రామస్వామి నాయకర్, నారాయణ గురు, అంబేద్కర్ వంటి నాయకులు ఈ వెనుకబడిన వర్గాల కోసం అనేకవిధాలుగా కృషి చేశారు. అనేక విధాలుగా పోరాడారు. వారి కృషిని, వారి స్ఫూర్తిని ఒక్కసారి గుర్తుతెచ్చుకోవాల్సిన అవసరముంది. అందుకే చాలా స్పష్టంగా, కొంతమంది మీరు మేనిఫెస్టోలో పెట్టింది అమలు చేస్తారా... అని అడుగుతున్నారు. తప్పకుండా చేస్తాం. మేనిఫెస్టోలో పెట్టిన దానికంటే ఇంకా ఎక్కువగా చేస్తామని చెప్పడం జరుగుతోంది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరచడం ద్వారా తమ హర్షాతిరేకాలను వ్యక్తం చేశారు)

ఈ హామీని విస్మరించే సమస్యే లేదు. అది తెలుగుదేశం పార్టీకి ఉండే నిబద్ధత అని కూడా ఈ సందర్భంగా నేను మీద్వారా ఈ సభకు తెలియజేస్తున్నాను. తెలుగుదేశం పార్టీ తరపున వెనుకబడిన వర్గాలకు న్యాయం చేస్తాం, వాళ్ళకి గుర్తింపు తీసుకువస్తామని తెలియజేస్తున్నాను.

ఒకపక్క ఎమ్మెల్యేలు మంత్రులు అనేకాకుండా, నామినేటెడ్ పదవుల్లో కూడా వెనుకబడినవర్గాలకి తగిన గుర్తింపుని ఇస్తామని చాలా స్పష్టంగా చెప్పాం. దానిని

కాపాడుకుంటామని కూడా మీకు తెలియజేస్తున్నాను. ఇదేకాకుండా, యూనివర్శిటీల్లో వైస్‌ఛాన్సలర్స్ గానీ, పాలకమండళ్ళలో కూడా రిజర్వేషన్లు పెట్టి, 33 శాతం రిజర్వేషన్లు ఇస్తామని చెప్పాం. దానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని కూడా మీద్వారా ఈ సభకు నేను తెలియజేసుకుంటున్నాను. వీళ్ళకే కాకుండా, ఎం.బి.సి.(మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్)లున్నారు. వాళ్ళకి కూడా చాలా సమస్యలున్నాయి. వాళ్ళకి ప్రత్యేకమైన కార్పొరేషన్‌ను పెడతాం. చాలా మంది ఎమ్మెల్యేలు కాని వాళ్ళకి, ఈరోజు చూస్తే, చాలామంది గౌడ, యాదవ, మున్నూరు కాపు, పద్మశాలి, శెట్టి బలిజ, బోయ, కురబ, కొప్పుల ఎలమ, గవర, కాళంగులు, ముదిరాజులు, తూర్పుకాపులు ఇలాంటి చాలా కమ్యూనిటీలున్నాయి. అధ్యక్షా, బోయలకు రాజకీయంగా అధికారమే రాలేదు. మేమే ఎమ్మెల్యే చేశాం. ఈరోజు కాలవ శ్రీనివాసులు గారిని మళ్ళీ ఛీఫ్ విప్ చేసిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికే దక్కింది. వీళ్ళే కాకుండా ఇంకా చాలా కులాలు ఉన్నాయి. వాళ్ళు ఇంతవరకు రాజ్యాధికారంలో భాగస్వాములు కాలేకపోయారు. వాళ్ళలో గుర్తింపు రాకపోయింది. అందుకే వాళ్ళలో ఒక బాధ ఉంది. మా కులానికే గుర్తింపు లేదు, మా జాతికే గుర్తింపు లేదు. మా వృత్తులకు గౌరవం లేదని చాలా బాధపడుతున్నారు. అందుకని మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్‌లో ఎవరైతే ఎమ్మెల్యేలు కాలేకపోయారో, అలాంటి వాళ్ళని గుర్తుపెట్టుకుని, ఇన్‌డైరెక్ట్ ఎలక్షన్స్‌లో ఎమ్మెల్సీలుగా, లేకపోతే కార్పొరేషన్స్‌లో పూర్తిగా వారిని పైకి తీసుకువచ్చే బాధ్యత తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటుందని తెలియజేస్తున్నాను. చేతి కులవృత్తుల వారి ఫెడరేషన్లన్నీ కూడా బి.సి.ఫైనాన్స్ కమీషన్‌కు అనుసంధానం చేస్తామని కూడా నేను మీకు తెలియజేస్తున్నాను. కేంద్ర ప్రభుత్వంలోనే కాకుండా, రాష్ట్ర ప్రభుత్వంలో కూడా ఉద్యోగస్తుల ప్రమోషన్లలో బి.సి.లకు రిజర్వేషన్లు తీసుకువస్తామని ఈసభ ద్వారా నేను హామీ ఇస్తున్నాను. భవననిర్మాణ కార్మికులకి, వారి సంక్షేమ నిధి నుండి బీమా సౌకర్యం కల్పిస్తాం. అదేవిధంగా నిర్మాణరంగానికి సంబంధించిన బోర్డుల్లో, కార్పొరేషన్లలో సదరులకి ప్రాధాన్యతనిస్తాం. అదేమాదిరిగా ఈరోజు కుల వృత్తులు, చేతివృత్తులు ప్రోత్సహించడానికి, అన్ని సదుపాయాలతో వృత్తి సముదాయాలు ఏర్పాటుచేస్తాం. చిన్న, మధ్యతరహా పరిశ్రమల స్థాపనకై బీసీలకు సబ్సిడీలు ఇచ్చి వారిని పారిశ్రామికవేత్తలుగా చేయడానికి ఒక ప్రత్యేక పథకం తీసుకొస్తాం.

బీసీలలో ఉన్న వాల్మీకి , బోయ, వడ్డెర, రజక, ముదిరాజ్, చేపలుపట్టే వారు కొన్ని రాష్ట్రాలలో ఎస్సీలుగా ఉన్నారని మన రాష్ట్రంలో కూడా ఎస్సీలు, ఎస్టీలుగా చేయాలని కొంతమంది బీసీ-డి నుంచి బీసీ-ఏ కు రావాలని అడుగుతున్నారు. వీటన్నింటిని పరిశీలిస్తాం. చేతివృత్తుల వారు పనిచేస్తూ ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.2లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పాం. రూ.5 లక్షలు ఇవ్వడానికి మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. (అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు) పని చేస్తున్నప్పుడు ప్రమాదవశాత్తు తీవ్ర గాయాలైతే ఒక లక్ష రూపాయలు ఇవ్వాలని మా ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది.

'ఆదరణ' పథకం ఒక ఉదాత్తరమైన పథకం. 2004వ సంవత్సరంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ముఖ్యమంత్రి ఈ పథకాన్ని తొలగించి ప్రత్యామ్నాయంగా మరో పథకం పెడతామన్నారు. గాలిలో మాటలు చెప్పారు, ఆకాశాన్ని చూపించారు, చివరకు ఏదీ చేయకుండా మోసం చేశారు. కనుమరుగవుతున్న చేతి వృత్తులను ప్రోత్సహించడం, గౌరవించడం, పునరుద్ధరించడం కోసం 'ఆదరణ' పథకాన్ని మరలా తీసుకొస్తాం. కులవృత్తులను, చేతివృత్తులను ఒక ఆధునిక అభివృద్ధి కేంద్రాలుగా ప్రతి మండలంలో ఒక సముదాయాన్ని తీసుకొస్తాం. కుల వృత్తులపై విధించిన వృత్తిపన్ను, సేవాపన్నులను పూర్తిగా రద్దు చేస్తాం. వృత్తిదారులకు ఇళ్లు కాకుండా 'హౌస్ కం వర్క్ షెడ్స్' ఉచితంగా నిర్మించి ఇస్తాం.

చేనేతవర్గాల వృత్తి పూర్తిగా వెనుకబడిపోయింది. చేనేత కార్మికులు రొడ్డేక్కే పరిస్థితి ఉంది. ఆత్మహత్యలు చేసుకున్నారు. వ్యవసాయదారుల తరువాత ఎక్కువగా చేనేత కార్మికులున్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం వీరిపై కనికరం చూపలేదు. శ్రీ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మేము ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా వెనుకబడినవర్గాలకు అణగదొక్కే ప్రయత్నం చేశారు తప్ప ఎక్కడా న్యాయం చేసిన దాఖలాలు లేవు.

వెనుకబడినవర్గాలు, చేనేత కార్మికులు తీసుకున్న రుణాన్ని పూర్తిగా మాఫీ చేస్తాం. 'జరీ' పై విధించిన వ్యాట్ రద్దు చేస్తాం. చేనేత కార్మికులకు, వెనుకబడినవర్గాలకు పెట్టిన సబ్‌ప్లాన్‌లో ప్రాధాన్యతనిస్తాం. ఆరోగ్య బీమా కల్పిస్తాం. వీవర్స్ వృద్ధాప్య పెన్షన్‌ను రూ.1,000 లకు పెంచుతాం. ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క చేనేత పార్క్ ఏర్పాటు చేసి కార్మికులకు శిక్షణ ఇప్పిస్తాం. మూతపడిన చేనేత సంఘాలను పునరుద్ధరిస్తాం. చేనేత బకాయిలను రద్దు చేస్తాం. అవసరమైతే ఆర్థిక సహాయం చేస్తాం. వారు వాడే ముడి సరకులపై సబ్సిడీ ఇప్పిస్తాం. 'చీర-దోవతి' కార్యక్రమాన్ని సబ్సిడీతో పునరుద్ధరిస్తాం. గీత వృత్తిని ప్రోత్సహిస్తాం. జీ.ఓ.353 ప్రకారం మత్స్యకారులకు చేపపిల్లలు, వలలు, సైకిళ్లు, పడవలు కొనుక్కోడానికి వెసులుబాటు కల్పిస్తాం. చేపలు పట్టే సవయంలో సముద్రంలోకి పోవడానికి డీజిల్‌పై సబ్సిడీ ఇప్పిస్తాం. జూన్ నెల చేపలు పెరిగే సమయం. ఆ సమయంలో వీరు సముద్రంలోకి వెళ్ళలేరు. ఒక నెల, రెండు నెలల జీవనాధారం కోసం ప్రత్యేక ప్యాకేజీని ఇప్పిస్తాం. చేపలు పట్టే సమయంలో ఎవరైన మత్స్యకారులు చనిపోతే ఏడు సంవత్సరాల తరువాత నష్టపరిహారం ఇస్తున్నారు. రెండు సంవత్సరాలలో వారు తిరిగిరాకుంటే రూ.5లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చే ఏర్పాటు చేస్తాం. రైతు బజార్ల మాదిరిగా గొర్రెలకు, మేకలకు 'విక్రయ బజార్లు' పెట్టాలని అనుకుంటున్నాం. జీ.ఓ.559, 1016 లను మళ్ళీ అమలుచేస్తాం. గొర్రెల కాపరులకు మొబైల్ క్లినిక్స్ ఏర్పాటు చేసి వారి ఇండ్ల దగ్గరకు వెళ్ళి మందులు ఇచ్చే ఏర్పాట్లు చేస్తాం. రజకులకు ఆధునిక పనిముట్లు ఇవ్వాల్సిన అవసరముంది. వారు వాడే కరెంటుపై కూడా రేట్లు తగ్గిస్తాం. వారి కోసం దోభీగాట్లు నిర్మిస్తాం.

...

నాయీ బ్రహ్మణుల కోసం జీ.ఓ.254 ప్రకారం తలనీలాలు, పుట్టెంట్రుకలు తీయడానికి వారికి హక్కు ఉంది. కాని సరిగా అమలు చేయడం లేదు. దానిని కూడా అమలు చేయిస్తాం. ఆధునిక కాలంలో హెల్త్ క్లబ్స్ వచ్చాయి. నాయీ బ్రహ్మణులను బ్యూటీపార్లర్లు పెట్టుకోడానికి అవసరమైతే 50 శాతం సబ్సిడీ ఇచ్చి ఆదుకుంటాం.

ముదిరాజ్‌లకు ఇబ్బందులున్నాయి. వడ్డెర సొసైటీలు పూర్తిగా దెబ్బతిన్నాయి. వడ్డెరలకు సబ్సిడీపై క్రషర్లు, జేసీబీలు ఇవ్వడం, వడ్డెర సొసైటీలకు వ్యాట్ పన్నును మినహాయించడం వంటివి చేస్తాం.

ఎక్కడో దొంగ బంగారం అమ్మితే, స్వర్ణకారులపై పోలీస్ స్టేషన్లలో విపరీతంగా కేసులు పెట్టి వారిని ఇబ్బందిపాలు చేస్తున్నారు. అలాంటివి జరగకుండా చూస్తాం. ఎవరైనా పెళ్ళిచేసుకోవాలన్న మొట్టమొదట స్వర్ణకారులే గుర్తుకొస్తారు. మంగళసూత్రం కోసం ఆర్డర్ చేసిన తరువాతే మిగిలిన పెళ్ళి కార్యక్రమాలు జరుపుకుంటాం. ఈ కాలంలో పెద్ద పెద్ద బంగారు షాపులు వచ్చాయి. దీనివల్ల స్వర్ణకారుల వృత్తి కనుమరుగైంది. వారి వృత్తిని ఏ విధంగా గౌరవించాలో గౌరవిస్తాం.

మా గత ప్రభుత్వంలో మేదరులకు వెదురును సబ్సిడీపై ఇచ్చేవాళ్లం. తరువాత ప్రభుత్వాలలో మేదరులు కూడా వృత్తి కోల్పోయారు. సబ్సిడీపై వెదురు మరలా ఇప్పిస్తాం.

కుమ్మరులకు బంకమట్టి దొరకడం లేదు. మట్టి తెచ్చుకోడానికి కూడా ఆంక్షలు పెట్టే పరిస్థితి ఏర్పడింది. ఇటుకలు, సిరామిక్, మట్టి పైపులు చేసుకోవాలన్న మొదటి ప్రాధాన్యత కుమ్మరులకు ఇస్తే వారు అభివృద్ధి కావడానికి అవకాశముంటుంది. అది కూడ చేస్తాం.

కంచెర్లు రాగి, ఇత్తడి వస్తువులు తయారు చేస్తారు. వారికి కూడా ఇబ్బంది వచ్చింది. వీరిని కూడా ఆదుకుంటాం. వండ్రంగులకు సరసమైన కలపను ఇప్పిస్తాం. కమ్మరి వృత్తిని గౌరవిస్తాం. శిల్పులు కూడా తగ్గిపోయారు. రాష్ట్రంలో దేవాలయాలను పునరుద్ధరించి వారిని దేవాదాయ శాఖ ద్వారా ఉపాధిని కల్పిస్తాం. దూదేకులు ఒకప్పుడు చిన్న చిన్న పరుపులు చేసి అమ్మేవారు. వారు ఆర్థికంగా వెనుకబడ్డారు. వారిని కూడా ఆదుకుంటాం. మేరు కులస్తులకు వృత్తిపరమైన శిక్షణతోపాటు నిబంధనల ప్రకారం ప్రభుత్వ కాంట్రాక్టులు ఇచ్చి ప్రోత్సహిస్తాం.

తాపీ పనుల వారిని, గాండ్ల, సగర, ఉప్పర, పూసల, ఆర్య కటిక, కురబ, కురవ, కురమ, గౌడ కులాల వారు ఇబ్బందుల్లో ఉన్నారు. వీరందరినీ ఆదుకుంటాం. కళింగ కోమట్లు ప్రక్క రాష్ట్రాల్లో బీసీలుగా ఉన్నారు. వీరిని బీసీలలో చేర్చడానికి తెలుగుదేశం పార్టీ నిర్ణయించింది.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు.)

దానికి సంబంధించిన జీ.ఓ.ను కూడా జారీచేస్తున్నామని మీకు తెలియజేస్తున్నాను. వాల్మీకులు చాలా వెనుకబడి ఉన్నారు. వారికి చాలా సమస్యలున్నాయి. వారిని ఆర్థికంగాపైకి తీసుకొని రావాలి. గిరిజనులలో చేర్చమని వీరు అడుగుతున్నారు. మన రాష్ట్రంలో వీరు బీసీలుగా ఉన్నారు. కర్నాటకలో ఎస్టీలుగా ఉన్నారు. అదే ఏజెన్సీ ప్రాంతాలలో ఎస్టీలుగా ఉన్నారు. వాల్మీకులను ఏ విధంగా ఆదుకుంటామో ఆదుకుంటాం.

అదే విధంగా పద్మశాలి, నాగవంశం కులాల వారిని కూడా ఆదుకుంటాం. శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలలో మజ్జులున్నారు. తూర్పు కాపులను బీసీ–డి గా గుర్తిస్తున్నారు. కాని వీరిని గుర్తించడం లేదు. వారిని కూడా ఆదుకుంటాం.

తెలుగుదేశం పార్టీకి వెన్నుముక ఈ వెనుకబడిన వర్గాలు. వీరిని ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకొని వచ్చే పూర్తి బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుంది. ఇందులో రెండవ ఆలోచన లేదు. మేము ఏ పనులు చేస్తున్నామో చేస్తూనే, కేంద్ర ప్రభుత్వం చేయవలసిన పనులను చెప్పడం కోసం ఒక తీర్మానం తీసుకొని వస్తున్నాం. ఈ సంవత్సరం సబ్ ప్లాన్ పెట్టాం. అవసరమైతే ఇంకా ఎక్కువ నిధులు పెట్టి పూర్తిగా వారిని ఆదుకోడానికి ఏమి చేయాలో అన్నీ చేస్తామని హామీ ఇస్తున్నాను.

ఈనాడు చాలా మంది బలహీనవర్గాలు అసంఘటిత కార్మికులుగా ఉన్నారు. అసంఘటిత కార్మికులకు ఇన్సూరెన్స్ పథకాన్ని ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. వ్యవస్థీకృత విభాగంలో పనిచేసే కార్మికులు, అసంఘటిత రంగంలో చాలా మంది కార్మికులున్నారు. చిన్న చిన్న పనులు చేసుకుంటారు. కాని వారికి ఏ మాత్రం కూడా ఇన్సూరెన్స్ లేదు. వారికి ఇబ్బందులు వస్తే పట్టించుకొనే వారు లేరు. వీరి సమస్యలను సమగ్రంగా ఆలోచించి ఒక చట్టాన్ని తీసుకొని వస్తాం.

వెనుకబడిన వర్గాలకు చేయవలసిన సహాయం చాలా ఉంది. ఎన్నో సంవత్సరాలుగా వీరు నిర్లక్ష్యానికి గురికాబడ్డారు. దురదృష్టవశాత్తు కేంద్రంలో గాని, రాష్ట్రంలో గాని కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అధికారంలోనున్న వెనుకబడిన వర్గాలకు అన్యాయం జరిగింది. తెలుగుదేశం పార్టీ మన రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు, కేంద్రంలో నాన్–కాంగ్రెస్ ఉన్నప్పుడు వెనుకబడిన వర్గాలకు న్యాయం జరిగింది. ప్రస్తుతం కేంద్రంలో ఎన్‌డీఏ ప్రభుత్వం ఉంది. మన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఉంది. మళ్ళీ వెనుకబడిన వర్గాలకు అందులో ముఖ్యంగా చేతి వృత్తులకు, కుల వృత్తులకు పూర్తిగా న్యాయం చేసే వరకు తెలుగుదేశం ప్రభుత్వం వారికి అండగా ఉంటుందని హామి ఇస్తూ, మీ అనుమతిలో ఈ సభ ద్వారా ఒక తీర్మానం ప్రవేశపెడుతున్నాను.

RESOLUTION ON BACKWARD CLASSES

SRI NARA CHANDRABABU NAIDU: Sir, with your permission, I beg to move :

"That the Andhra Pradesh Legislative Assembly unanimously resolves to request the Government of India:

To reserve 33.33% of seats in the State Legislature and the Parliament for the Backward Classes.

To create a separate Ministry for the Welfare of the Backward Classes in the Government of India and carve out a Sub-Plan for the empowerment of the Backward Classes with 25% of the Budget of the Government of India,

To provide Constitutional Status to the National Backward Classes Commission,

To carry out a census of the Backward Classes in the Country; and

To provide for reservation in Promotions in Central Government Services for the Backward Classes".

MR.SPEAKER: Motion moved. Now, discussion on the Resolution.

శ్రీ కె.కళా వెంకటరావు(ఎచ్చెర్ల)ః అధ్యక్షా, తెలుగుదేశం పార్టీ అణగారిన వర్గాలకు న్యాయం చేయాలని 1982వ సంవత్సరంలో న్యూఎమ్మెల్యే క్వార్టర్స్‌లో పార్టీ పేరును ప్రకటించిన తరువాత రెండవ రోజు ఉదయం స్టూడియోలో కూర్చునప్పుడు, జనంలో ఎక్కువ ఏ వర్గం వారికి అవకాశం కల్పించాలి, ప్రభుత్వ ఫలాలు వారికి వెళ్లాలని మొట్టమొదటిసారీగా చెప్పారు. పాత సోషలిస్ట్ సిద్ధాంతపరంగా ఉండి, వారికి ఆశ్రమాలు పెట్టి, గుంటూరులో రంగా గారి దగ్గర ఉండి, పెళ్ళిళ్ళు కూడా చేసుకోకుండా నిబద్ధతతో ఎవరైతే ఉన్నారో అలాంటి వారు ఇద్దరు,

ముగ్గురు శ్రీ ఎన్టీ రామారావుతో మాట్లాడుతుంటే వారి దగ్గర కూర్చునే భాగ్యం నాకు కలిగిందని చెప్పడానికి సంతోషిస్తున్నాను.

...

అదేవిధంగా సిఎమ్ గారు చెప్పినట్లుగా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా కులాలతో సంబంధం లేకుండా వారందరికి కూడా ప్రభుత్వ ఫలాలు అందాలన్న నేపథ్యంలో మేనిఫెస్టో తయారు చేసినప్పుడు గానీ, ప్రభుత్వం అధికారం చేపట్టాక గానీ ముందుగా సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ పైన దృష్టిసారించడం జరిగింది. అదేవిధంగా మానవ వనరుల అభివృద్ధి శాఖ అనే పేరుతో అటు కేంద్ర ప్రభుత్వం గానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు గానీ అత్యంత ప్రాధాన్యతనిస్తున్నారు. చదువుకోవాలన్నా, ఉపాధి కోసం పనిచేయాలన్నా, కార్మికుడికైనా, ఉద్యోగస్తునికైనా, అదేవిధంగా రైతైనా, రైతు కూలీ అయినా, చేతి వృత్తికార్మికుడికైనా అతను చేయాలనుకున్న పనిలో నైపుణ్యం ఉండాలి. ముందు మనిషి దృఢత్వం ఉంటే తద్వారా ఈల్డింగ్స్ వస్తాయనేదే తెలుగు దేశం పార్టీ ఆలోచనలోని మొట్టమొదటిదనే విషయాన్ని మీ ద్వారా సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, సివిల్ సప్లైస్ సిస్టమ్ అనేది పకడ్బందిగా అమలయ్యే రాష్ట్రాల్లో దేశంలోనే మన రాష్ట్రం అగ్రగామిగా నిలిచింది. గత చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలోని తెలుగుదేశం పార్టీ హయాంలో రూ.6,000.00 కోట్లు హరిజన, గిరిజన, బడుగు, బలహీన వర్గాలు నివసించే ప్రాంతాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా మేలు చేకూర్చడం జరిగింది. ప్రజా పంపిణీ వ్యవస్థ పకడ్బందిగా మన రాష్ట్రంలో పనిచేయడానికి కారణం ఆనాటి నందమూరి తారకరామారావు గారు వేసిన పునాదే. ఆ తరువాత అధికారం చేపట్టిన చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం కూడా ప్రజా పంపిణీ వ్యవస్థపైన ప్రత్యేక దృష్టి సారించి ఆ సిస్టాన్ని పటిష్టపర్చిందనే విషయాన్ని సగర్వంగా చెప్పగలం.

అదే విధంగా ఆనాడు కేంద్రంలోని ఎన్.డి.ఏ. ప్రభుత్వ సహకారంతో గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం మురికివాడల్లో సి.సి.రోడ్ల నిర్మాణం చేయడం వల్లే ఈనాడు హరిజన, గిరిజన, బడుగు, బలహీనవర్గాల కాలనీలు బాగుపడ్డాయి. అన్ని వర్గాల ప్రజానీకానికి ఈనాడు సిమెంట్ రోడ్ల పైన నడిచివెళ్లే భాగ్యం కల్గిందంటే ఆ ఘనత చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుంది.

అధ్యక్షా, ఆనాడు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టే సమయంలో చాలా మంది అనేవారు. మా చిన్ననాటి తరంలో పేద ప్రజానీకం రేయింబవళ్లు కష్టించి పనిచేసి అంబలి త్రాగేవారు. స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారి దూరదృష్టివల్లే ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్టపర్చి పేదలకు కిలో బియ్యం రెండు రూపాయలకే అందించాలనే నిర్ణయం తీసుకోవడం జరిగింది. తద్వారా గ్రామాల్లోని నిరుపేదలు అంబలి తాగడం మరచి పట్టెడన్నం తింటున్నారు. ప్రస్తుతం

అంబలి తాగే సాంప్రదాయం పట్టణాలకు వెళ్లింది, అన్నం తినే సాంప్రదాయం పల్లెటూర్లకు వచ్చిందనే విషయాన్ని ఎన్నికల సందర్భంగా ప్రజలే చెప్పుకుంటున్నారు. ఇవన్నీ ఎందుకుచెబుతున్నానంటే పేదవాడిని గుర్తించి ఎవరికైతే ప్రభుత్వ ఫలాలందాలో వారికే అందాలనే ధ్యేయంతోనే రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయగల్గింది ఆనాటి తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం. సీతంపేట అడవుల్లోని గిరిజన ప్రాంతంలో ఐ.టి.డి.ఎ. ఉంది. అదే విధంగా మరో ఐ.టి.డి.ఎ. రంపచోడవరం నందు ఉంది. ఆనాడు ఆయా ప్రాంతాలకు రెండు రూపాయలకే కిలో బియ్యం పథకం ద్వారా బియ్యం గిరిజనులకు అందించకుంటే "నేను అధికారులపాలిట యముండ" అని సంబోధించుకునేవారు. అంటే రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోని పేదవాళ్లకు పటిష్టంగా బియ్యం పథకాన్ని తీసుకుపోగలిగారనే విషయాన్ని సభాముఖంగా తెలియజేస్తున్నాను. రెండు రూపాయలకు కిలో బియ్యాన్ని పేదవాడికి అందించడం ద్వారా ఆర్థిక చేయూతనివ్వడం జరిగింది. ఆ దిశగా ఆనాడు ఫెడరేషన్స్, కార్పొరేషన్స్‌ను ప్రారంభించి ప్రభుత్వ పథకాలను ఆయా ఫెడరేషన్స్ ద్వారా, కార్పొరేషన్స్ ద్వారా పేదవాడి ముంగిటకు చేర్చే ప్రయత్నాన్ని ఆనాటి తెలుగు దేశం పార్టీ ప్రభుత్వం చేసింది. ఆ కార్యక్రమాలు నిర్వహించాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పరస్పర సహకారంతో మాత్రమే జరగడానికి వీలుంటుంది. 1986వ సంవత్సరంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తెలుగు దేశం పార్టీ జనరల్ సెక్రటరీగా పనిచేస్తున్నప్పటి నుంచి ప్రత్యేక దృష్టి సారించడం జరిగింది. జనాభాలో ఎక్కువ శాతం బి.సి.లున్నారు. కార్పోరేషన్లకు డబ్బులివ్వాలి. ఆ డబ్బులని కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సింక్రనైజ్ చేయాలి. ఇవన్నీ కూడా చంద్రబాబు నాయుడు గారు 1986వ సంవత్సరంలో జనరల్ సెక్రటరీగా వచ్చినప్పటి నుంచి బీసీలు జనాభాలో ఎక్కువ మంది ఉన్నారు కాబట్టి వాళ్ల గురించి చేసే ఆలోచనలో పేదలు ఎవరైతే ఉన్నారో వాళ్లతోపాటుగా బీసీలకు కూడా న్యాయం చేయాలనే దృక్పథంలో వాళ్లు ఆరోజు ఆలోచన చేశారు. ఏదైతే ప్రభుత్వం ఉందో దీనిని ఇంకా ప్రజల దగ్గరకి తీసుకు వెళ్లాలనే ఉద్దేశంతో మండల వ్యవస్థ రావాలని ఆరోజు మండల వ్యవస్థ గురించి జరిగే సమావేశాల్లో పార్టీ పరంగా అనేకమైన నిర్ణయాలు తీసుకోవడంలో రామారావు గారితోబాటు చంద్రబాబు నాయుడు గారు కూడా ఆరోజు ఉన్నారు. బీసీలకు కింద నుంచి ఎంఎల్ఏలను ఇస్తాం, ఎంపీలను ఇస్తాం, మంత్రులని ఇస్తాం కానీ పరిపాలన ఏ విధంగా చేయాలి, పరిపాలనలో అనుభవం ఏ విధంగా రావాలి? అందువలన పంచాయతీల్లో గానీ, వార్డు మెంబర్లలో గానీ సమితుల్లో గానీ, జిల్లా పరిషత్తుల్లో గానీ ఈ లోకల్ బాడీస్ మనదగ్గర మనం చేయగలిగిన పరిస్థితి రాష్ట్ర ప్రభుత్వానికి అవకాశాలు ఉన్నాయి కాబట్టి లోకల్ బాడీస్‌లో రిజర్వేషన్ సిస్టమ్ తీసుకురావాలని ఎన్‌టి రామారావు గారికి సలహా ఇచ్చిన వ్యక్తి అప్పట్లో పార్టీ జనరల్ సెక్రటరీగా ఉన్న చంద్రబాబు నాయుడు గారని నేను మనవి చేస్తున్నాను. ఆ పరంపరలో రామారావు గారు కూడా ఒకమాటన్నారు. జనాభాలో సగం మంది మహిళలున్నారు. వీళ్లను కనీసం ఇంట్లో నుంచి బయటకి రానిచ్చే పరిస్థితులు లేవు. అందువలన వీళ్లకు కూడా 9 శాతం రిజర్వేషన్‌ను ఆ 20 శాతంతో పాటు పెడితే బాగుంటుందని చెప్పి ఆరోజున వారికి కూడా 9 శాతం పంచాయతీల

నుంచి జిల్లా పరిషత్తులకి కూడా మహిళలను తీసుకుంటే వారికి కూడా పరిపాలన అనుభవం వస్తుంది 50 శాతం మంది ఉన్నారు కాబట్టి వారికి కూడా రిజర్వేషన్ పెట్టాలని ఆ రోజున నిర్ణయించడం జరిగింది. రాజకీయంగా మా చిన్నప్పుడు మేము యూనివర్సిటీల్లో లీడర్లుగా ఉన్నప్పుడు అక్కడ ఉండే వాళ్లతో మాకున్న పరిచయాలను బట్టి చూస్తే ఒక్కో జిల్లాకు ఆరుగురు మంత్రులు, ఇంకో జిల్లాకు 9 మంది మంత్రులు చొప్పున ఆవిధంగా మొత్తం మంత్రుల సంఖ్య 40 ఉంటే వాటిల్లో మూడు జిల్లాలకు కలిపి కేవలం ఒకే మంత్రి కూడా ఉన్న సందర్భాలున్నాయి. ఒక్కోసారి అది కూడా లేని పరిస్థితి ఉంది. రామారావు గారు వచ్చిన తరువాత దీనిని పూర్తిగా రాజకీయాన్ని గుప్పెట్లో పెట్టుకోవడం అన్నట్లు కాకుండా తెలుగుదేశం పార్టీ వచ్చిన తరువాత గుప్పెటి విప్పెయ్యడం జరిగింది. జనంలో ఉన్న వాళ్లకు పార్టిసిపేషన్ కావాలి అందువలన జిల్లాకు ఒక మంత్రి ఉండాలని మొదటిసారి చిన్న మంత్రి వర్గం ఉండాలని, 15 మంది ఆ తరువాత 24, ఆ తరువాత 40 ఈ విధంగా తీసుకువచ్చి ప్రతీ జిల్లా నుంచి, ప్రతీ వర్గం నుంచి మంత్రి వర్గంలో ఉండాలని రాజకీయంగా కూడా పైకి తీసుకు వచ్చిన పార్టీ, నాయకత్వం చంద్రబాబు నాయుడు గారు, ఎన్‌టి రామారావు గారని మీద్వారా నేను సభ్యులందరికీ తెలియచేస్తున్నాను.

...

అదే విధంగా 33.33 శాతం అక్కడ కూడా రావాలి. కేంద్రంలో వి.పి.సింగ్ గారు ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఎన్.టి.రామారావు గారు, చంద్రబాబు నాయుడు గారు ఆలోచించి బిసీలకు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలలో కూడా వారికి భాగస్వామ్యం కల్పిస్తే బాగుంటుందని అపుడు నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంపై వత్తిడి తెచ్చి బీసీలకు కేంద్రంలో రిజర్వేషన్లు కల్పించడంతోబాటు బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్‌ను మొట్టమొదటిసారిగా భారతదేశంలో ప్రవేశపెట్టిన ఘనత ఎన్టీ రామారావుకు, చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుంది. బీసీ కార్పోరేషన్‌ను పూర్తిగా యుటిలైజేషన్ చేసుకొనే ప్రభుత్వాలు కావాలని, కమిట్‌మెంట్ కావాలి. దానిని యుటిలైజ్ చేసుకొనే ప్రయత్నంలోనే 1995 నుంచి 2004వరకు ఆదరణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడుగారు ప్రవేశపెట్టి బీసీల ఇళ్లకు వారి కులవృత్తులు చేసుకొనే విధంగా విద్యుత్ మోటార్లకు విద్యుత్ కనెక్షన్లు ఇప్పించి, విద్యుత్ కొరత ఉన్న సమయాల్లో కూడా వారు ఉపయోగించే మోటార్లకు విద్యుత్ అందించిన ఘనత తెలుగుదేశం పార్టీకి, చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుంది. ప్రతి జిల్లాలో బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా రుణాలు అందిస్తూ, కేంద్ర ప్రభుత్వం నుంచి వచ్చే నిధులతోబాటు రాష్ట్రం అందించే మొత్తంతోబాటు గ్రామీణాభివృద్ధి శాఖ, బీసీ సంక్షేమ శాఖ నిధులను బాగా వెచ్చించి రాష్ట్రంలోని అణగారిన ప్రజలను బీసీ వర్గాలను బీసీ ఫైనాన్స్ కార్పోరేషన్ ద్వారా కార్యక్రమాలు నిర్వహించారు. బీసీ కార్పోరేషన్‌కు మాత్రమే కాకుండా, ఎస్సీ, ఎస్టీ, వాషర్‌మెన్, నాయీబ్రాహ్మిణ్ ఫెడరేషన్‌లకు నిధులు పెంచడం జరిగింది. మత్స్యకారుల ఫెడరేషన్ ద్వారా మత్స్యకారులు మరబోట్లకు వినియోగించే డీజిల్‌పై అమ్మకం పన్ను మినహాయించిన ఘనత మొట్టమొదటిసారిగా ఈ దేశంలో చంద్రబాబు నాయుడు గారికి, ఈ ప్రభుత్వానికే దక్కుతుంది.

మిస్టర్ స్పీకర్ఃతొందరగా ముగించండి.

శ్రీ కె.కళా వెంకటరావు(ఎచ్చెర్ల)ఃఅధ్యక్షా, ఇతర కులవృత్తులు చేసుకొనేవారు ఆ వృత్తిని కాక ఇతర వృత్తులు కూడా చేసుకుంటారు కానీ చేనేతకారులు తమ కులవృత్తి తప్ప మరో వృత్తిలోకి ప్రవేశించలేరు. రాష్ట్రంలో చేనేత కార్మికులు అన్ని ప్రాంతాలలో ఉన్నారు. వారు నివసించేది గ్రామాలలో అయినా వారు వ్యవసాయ పనులు చేయలేరు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలలో చేనేత కార్మికుల దయనీయ స్థితిని గమనించిన ఎన్టీ రామారావు గారు యాభై రూపాయలకే చీర, ధోవతి కొనుగోలు వారి నుంచి కొనుగోలు చేయడంతోబాటు వారికి కిలో రెండు రూపాయలకే బియ్యం అందించారు. ప్రభుత్వం అందించే రాయితీలు వారు వినియోగించుకొనే పరిస్థితుల్లో లేరు. కావున ప్రస్తుతం ముఖ్యమంత్రి గారు వారి అప్పులను కూడా మాఫీ చేస్తామని ఇపుడే చెప్పారు. అది చాలా హర్షణీయమైన కార్యక్రమం. వారిని విద్యలో కూడా ముందుకు తీసుకొస్తే బాగుంటుందని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ఃతొందరగా ముగించండి.

శ్రీ కె.కళా వెంకటరావు(ఎచ్చెర్ల)ఃఅధ్యక్షా, తెలుగుదేశం పార్టీ ప్రారంభం నుంచి అనగా అప్పటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు నుంచి చంద్రబాబు నాయుడు గారి దాకా ముఖ్యమంత్రి అయిన తరవాత వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక పెట్టి రాష్ట్రంలోని ఎక్కువ మంది పేదల గురించి ఈ కార్యక్రమాలు ప్రవేశపెట్టినందుకు సభాముఖంగా వారిని అభినందిస్తూ వారు ప్రవేశపెట్టిన తీర్మానానికి పూర్తిగా మద్దతు సభ్యులందరు తెలియజేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.జయరాం(ఆలూరు)ఃఅధ్యక్షా, నమస్కారం. నేను కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నాను. ఈ రోజు నేను శాసనసభలో బోయ కులానికి చెందిన వ్యక్తిగా మాట్లాడుతున్నానంటే మా నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారి దయవల్లనే అని తెలియజేస్తున్నాను. ఈ శాసనసభలో బీసీలకు మేలు చేస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. బీసీలకు మేలు చేస్తే మంచిదే. కానీ వాల్మీకుల గురించి ఏమి చెబుతున్నారో అది మాత్రం తూతూ మంత్రంగా ఉందని చెబుతున్నాను. రాష్ట్రంలోని మూడు నాలుగు జిల్లాలలో ఒక్కో నియోజకవర్గంలో 30, 40వేల బోయల ఓట్లు ఎవరికి వేస్తే వారు గెలిచే పరిస్థితి ఉంది. కర్ణాటకలో, మన రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లాలో బోయ కులస్తులను ఎస్టీలుగా గుర్తించారు. కానీ రాయలసీమ ప్రాంతంలో మాత్రం బీసీలుగా ఉన్నాం. రాష్ట్రంలోని అన్ని కులాలకు కులవృత్తి ఉంది కానీ మా వాల్మీకులకు కులవృత్తి లేదు. ఇంతకు ముందు తెలుగుదేశం పార్టీ ఎన్నికల ప్రణాళికలో వాల్మీకులను ఎస్టీలుగా చేస్తామని చెప్పారు. అదే మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వస్తే అసెంబ్లీలో తీర్మానం చేసి ఎస్టీలుగా గుర్తిస్తామని చెప్పారు. కాపులను

బీసీలుగా గుర్తించడం మంచిదే. కాపులను బీసీలుగా గుర్తించేందుకు రూ.40 కోట్లు ఖర్చుపెట్టారు కానీ వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించడానికి ఎంత ఖర్చు పెట్టారని అడుగుతున్నాను. మాకు కులవృత్తి లేదు కాబట్టి మా కులం చాలా వెనుకబడింది. కాబట్టి మా మీద దయ ఉంచి మా కులాన్ని ఎస్టీ జాబితాలో చేర్చాలని మనవి చేస్తున్నాను.

శ్రీ కాలవ శ్రీనివాసులు(రాయదుర్గం) : అధ్యక్షా, సమాజంలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతులకు సంబంధించిన అంశం. తరతరాలుగా భూస్వాములు, పెత్తందారుల దోపిడీకి గురవుతూ సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా ఎటువంటి చైతన్యం లేక అణగారిన పేదవర్గాల పట్ల తెలుగుదేశం పార్టీ నాయకుడు చంద్రబాబు నాయుడు గారికి ఉన్న ప్రేమానురాగాలకు నిదర్శనమే ఈ తీర్మానమనే విషయం మీ ద్వారా ఈ సభ దృష్టికి తేదలచుకున్నాను. ఎందుకంటే భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన క్రమంలో ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఏలుబడి 35 సంవత్సరాల కాలం ఏకఛత్రాధిపత్యంగా, నిరాటంకంగా సాగిన నేపథ్యంలో రాయలసీమలో, తెలంగాణతోబాటు అత్యంత వెనుకబడిన ప్రాంతాలు ఎక్కడెక్కడున్నాయో ఆ ప్రాంతాలపై ఏకపక్షంగా పెత్తనం చెలాయించిన వర్గాలన్నీ కాంగ్రెస్ పార్టీలో చేరి ఈ రాష్ట్రంలో రాజకీయాన్ని కొద్ది మంది వ్యక్తుల, కుటుంబాల గుప్పెట్లో పెట్టుకొని ఆధిపత్యం చెలాయిస్తూ బలహీనవర్గాలను అణచివేస్తూ వచ్చారు.

మహానుభావుడు ఎన్టీ రామారావు గారు 1982లో తెలుగుదేశం పార్టీ అనే రాజకీయ పార్టీకి పురుడు పోయకపోయి ఉంటే ఈ రాష్ట్రంలో బలహీనవర్గాల రాజకీయ ప్రస్థానం మనం ఇపుడు చూస్తున్న విధంగా ఉండేది కాదు.

...

బలహీన వర్గాలకు ఒక రాజకీయ వేదికనిచ్చింది, ఒక గొంతుకనిచ్చింది ఎన్‌టి రామారావు గారి నాయకత్వం లోని తెలుగుదేశం పార్టీ. బలహీన వర్గాలను, అడుగడుగునా అణచి వేయబడ్డ వర్గాల వాళ్లకు పార్టీ టిక్కెట్లు ఇచ్చి ఒక పూరి గుడిసెలో ఉండే సామాన్య వ్యక్తి ఎన్నికల్లో గెలవడానికి తెలుగుదేశం పార్టీ కారణం. ఎన్‌టి రామారావు గారు పార్టీ పెట్టిన తరువాత జరిగిన మొదటి ఎన్నికల్లో ఒక సామాన్యుడు ఒక పెత్తందారిని చిత్తుచిత్తుగా ఓడించారంటే ఆ ఘనత ఎన్‌టి రామారావు గారికి, తెలుగుదేశం పార్టీకే దక్కుతుంది. అట్లా ఈ రాష్ట్రంలో రాజకీయం, అధికారం గుత్తాధిపత్యంగా కొన్ని కుటుంబాల చేతుల్లో ఉంటే దానిని సామాన్యుడి ముంగిట నిలిపింది తెలుగుదేశం పార్టీ, ఎన్‌టి రామారావు గారు. ఆ తరువాత ఈ దేశంలో గానీ, ఈ రాష్ట్రంలో గానీ బీసీలకు రాజకీయాల్లో, ఆర్థికపరమైన అంశాల్లో కొంత పురోగతి వచ్చిందంటే అది తెలుగుదేశం పార్టీతో వచ్చింది. ఈ రాష్ట్ర ప్రజానీకం ఆదరాభిమానాలతో ఎక్కువ కాలం తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉండటం వలన ఈరోజు సామాజికంగా బీసీ వర్గాల్లో చైతన్యం రాగలిగింది. కాబట్టే ఈరోజు నాలాంటి ఒక సామాన్యుడు ఈ చట్ట సభకు రాగలిగాడంటే

పార్లమెంటు వరకూ పోగలిగాడంటే అది చంద్రబాబు నాయుడు గారు బీసీల పట్ల చూపిన అభిమానం, ఆయా వర్గాల అభ్యున్నతి కోసం కట్టుబడి ఉండటం ద్వారానే సాధ్యమైంది.

మిత్రులు మా సోదరులు జయరాములు గారు చెప్పారు. సంతోషం. ఒక వెనుకబడిన ప్రాంతం నుంచి శాసన సభలో అడుగు పెట్టడం నిజంగా అదృష్టం. అయితే గడచిన కాంగ్రెస్ పార్టీ హయాంలో బీసీలకు జరిగిన అన్యాయాలు అన్నీ, ఇన్నీ కావు. రాజీవ్ అభ్యుదయ యోజన పేరుతో బీసీలను మోసం చేశారు. అడుగడుగునా బీసీలను రాజకీయంగా కక్షగట్టి వేధించారు. అనేక మంది క్షేత్ర స్థాయిల్లో పనిచేసే బీసీ నాయకులని అతి కిరాతకంగా హతమార్చిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకుంది. అయినా సరే తెలుగుదేశం పార్టీ జెండా నీడలోనే బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందనే విశ్వాసంతో మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు ఇచ్చిన ధైర్యంతో ఆయా వర్గాల వాళ్లు ఎన్ని కష్టాలు వచ్చినా ఎంతగా నష్టపోయినా తెలుగుదేశం పార్టీని వీడకుండా ఆ పార్టీతోనే మా జీవనం, మా గమనమనే ఉద్దేశంతో ముందుకు రావడం జరిగింది. ప్రజల ఆశీస్సులతో ఒక బలహీన వర్గాల పార్టీ, పేదల పార్టీ, బీసీల పార్టీ ఈ రాష్ట్రంలో అధికారంలోకి రాగలిగింది.

మా జిల్లాలో ఎన్నికల సందర్భంగా జగన్మోహన్ రెడ్డి గారు వచ్చినప్పుడు బీసీలకు రెండు పార్లమెంటు సీట్లు ఇస్తానని అనేకసార్లు హామీలు ఇచ్చారు. దురదృష్టం ఏమంటే వాళ్ల పార్టీ ఒక్క పార్లమెంటు స్థానం కూడా ఇవ్వలేదు. 1999వ సంవత్సరంలో మొట్టమొదటి సారిగా అనంతపురం జిల్లాలో రెండు పార్లమెంటు స్థానాల్లోనూ బీసీలను గెలిపించిన ఘనత చంద్రబాబు నాయుడు గారికి దక్కుతుంది. అనంతపురం జిల్లా లాంటి చోట్ల అత్యంత వెనుకబడిన ప్రాంతంలో ఈరోజుకి కూడా బీసీలు నిమ్మల కిష్టప్ప గారు 9 సంవత్సరాలు మంత్రిగా పనిచేసినా, జిల్లాపరిషత్తు అధ్యక్షులుగా ఒక వాల్మీకి కులానికి సంబంధించిన లింగరాజు గారు పనిచేసినా అది ఎన్‌టి రామారావు గారి చలవ, చంద్రబాబు నాయుడు గారి సహకారం తప్ప మరొకటి కాదు. బీసీల్లో గాదె లింగప్ప గారు గానీ, గద్వాల్‌లో గట్టు భీముడు గారు గానీ అంటే దాదాపు 60, 70 లక్షల జనాభా ఉన్న ఒక వాల్మీకి లేదా బోయ సామాజిక వర్గానికి చెందిన ప్రతినిధులు తెలుగుదేశం పార్టీలో ఎదిగి అనేక పదవుల్లో రాణించి నిజాయితీగా పనిచేసిన సందర్భాలు మనం ఉదాహరణగా చెప్పవచ్చని ఈ సభలో నేను గర్వంగా చెబుతున్నాను. మరలా ఈ సభలో ఒక బీసీ పక్షపాతి, బడుగు, బలహీన వర్గాల పట్ల దృఢమైన సంకల్పం ఉన్న నాయకులు ముఖ్యమంత్రిగా ఈరోజున్నారు. అట్లాగే కేంద్రంలో బీసీ నాయకులు శ్రీ నరేంద్రమోడీ గారు ప్రధానమంత్రిగా ఉన్నారు. ఖచ్చితంగా బలహీన వర్గాలకు, బిసిలకు చట్ట సభల్లో ఇటు అసెంబ్లీలోనైతే నేమి, అటు పార్లమెంటులో నైతేనేమి 33.30 శాతం రిజర్వేషన్లు దక్కడానికి అన్ని రకాలుగా అనుకూలమైన వాతావరణం ఉందనేది గట్టిగా నమ్ముతున్నాను. అట్లాగే బీసీ కులాలకు సంబంధించిన జనాభా గణన కూడా ఎప్పుడో 1931వ సంవత్సరంలో జరిగింది. 1961వ సంవత్సరం నుంచి 2001 వరకు 5సార్లు ఈదేశంలో జనాభా లెక్కల సేకరణ జరిగినా కేవలం ఎస్సీ, ఎస్టీల జనాభా లెక్కల

సేకరణ వరకే పరిమితమైంది తప్ప బీసీల లెక్కల సేకరణ జరగలేదు. ఒకవైపు సుప్రీంకోర్టు ఏమి చెబుతున్నదంటే ఏ వర్గానికైనా ప్రభుత్వ పథకాలు అందించాలంటే ఆ వర్గం జనాభాలో ఎంత శాతం ఉంది, ఎంత మంది జనాభా ఉన్నారు వంటి లెక్కల ఆధారంగానే వాళ్లకు సంక్షేమ అభివృద్ధి ఫలాలను అందించడానికి ఆస్కారం ఉంటుందని చెబుతున్నప్పటికీ కూడా కావాలనే కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో ఈ దేశంలో, రాష్ట్రంలో అసలు బీసీలు ఎంత మంది ఉన్నారో కూడా లెక్కించలేని ఒక దయనీయమైన పరిస్థితుల్లో బడుగు, బలహీన వర్గాలను కాంగ్రెస్ పార్టీ ఉంచింది.

మొట్టమొదటిసారిగా 2000వ సంవత్సరంలో మా నాయకుడు చంద్రబాబునాయుడు గారి నాయకత్వంలోనే సమగ్ర కుటుంబ సర్వే పేరుతో బీసీలు ఎంత మంది ఉన్నారో లెక్కించడం జరిగింది. 2011 జనాభా లెక్కల సేకరణ సందర్భంగా పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ, బీసీ సంఘాలు ఈ దేశంలో వత్తిడి తెచ్చిన కారణంగా జనాభా లెక్కల సేకరణకు అన్ని ఏర్పాట్లు చేసుకున్న తరువాత మళ్లీ కేంద్ర ప్రభుత్వం ఒక ఆర్డర్ ఇచ్చింది. ఈ సంవత్సరం మరలా బీసీ జనాభాను లెక్కించాలని మా నాయకుడు చంద్రబాబు నాయుడు గారు దానికి సంబంధించి బీసీ లెక్కల సేకరణ అధికారికంగా ఉండాలనే ఉద్దేశంతో కేంద్రాన్ని కోరడం జరిగింది. అట్లాగే కేంద్రంలో బీసీలకు సంబంధించిన మంత్రిత్వ శాఖ లేకపోవడం అత్యంత బాధాకరం కాబట్టి ఒక మంత్రిత్వ శాఖ ఉంటేనే సమాజంలో సగానికి పైగా ఉన్న ఈ వర్గాలకు న్యాయం జరుగుతుంది. కాబట్టి స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్‌లు ఇచ్చినా తెలుగుదేశం పార్టీనే ఇచ్చింది. కేంద్రంలో ఉద్యోగాల్లో రిజర్వేషన్లకు సంబంధించి మండల కమీషన్ సిఫార్సులను 1978వ సంవత్సరంలో చేస్తే 1990వ సంవత్సరంలో నేషనల్ ఫ్రంట్ నాయకత్వంలో ఎన్‌టి రామారావు గారి సారథ్యంలో వీపీ సింగ్ గారు ప్రధానమంత్రి అయ్యేంత వరకూ ఆ కమీషన్ రిపోర్టు బూజు దులిపిన ప్రభుత్వాలు కూడా కేంద్రంలో లేవు. మరలా వీపీ సింగ్ గారి నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు అయిన తరువాతనే 27 శాతం ఉద్యోగాల్లో రిజర్వేషన్లు వచ్చాయి. కాబట్టి బీసీల ప్రభుత్వం ఈరోజు అధికారంలో ఉంది. ఖచ్చితంగా బీసీలకు న్యాయం జరగాలి. ఒక వాల్మీకి, బోయ సామాజిక వర్గాలకు చెందిన ప్రతినిధిగా ఈ సభ ద్వారా ఈ రాష్ట్రంలో రెండు ప్రాంతాల్లో రెండు రకాలుగా గుర్తింపబడుతున్న ఈ సామాజిక వర్గానికి తగిన న్యాయం చేయడానికి మా నాయకుడు ఇప్పుడే ప్రకటించారు. ప్రాంతీయ విభేధాలను తొలగించి ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కడున్నా వీళ్లందరూ ఎస్టీలుగా గుర్తింపబడాలి, దానికి సంబంధించిన కార్యాచరణ త్వరలోనే రూపుదిద్దుకుంటుందని ఆశిస్తూ ఆ దిశగా మా నాయకులు చంద్రబాబునాయుడు గారు చర్యలు తీసుకుంటారనే నమ్మకాన్ని ఈ సభ ద్వారా తెలియ చేస్తున్నాను. సభా నాయకులు ప్రతిపాదించిన తీర్మానాన్ని నిండు మనస్సుతో బలపరుస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.ముత్యాల నాయుడు(మాడుగుల) : అధ్యక్షా, ఈ నూతన రాష్ట్ర అసెంబ్లీకి శాసన సభ్యుడిగా మొదటి సారి ఎన్నికైనాను. ప్రస్తుతం జరుగుతున్న బడ్జెట్ సమావేశాల్లో సీనియర్

సభ్యులున్నారు, సీనియర్ మంత్రులున్నారు. సమావేశాలు జరిగినప్పటి నుంచీ అనేక అంశాలు మాట్లాడినప్పుడు కొత్త సభ్యుణ్ణి కాబట్టి ఎవరెవరు ఏమేమి మాట్లాడుతున్నారు, ఏ విధంగా మాట్లాడాలి అనే దాని మీద ఇప్పటి వరకూ చూశాను. ఆఖరి దినాన వెనుకబడిన తరగతులకు సంబంధించిన తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

...

ఎందుకంటే ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం నుండి అనేక అంశాల మీద వెనుకబడిన తరగతుల వారికి ప్రాధాన్యతను కల్పించాలని, అసెంబ్లీలో తీర్మానం చేయాలనే ఆలోచన వచ్చినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. అయితే గౌరవ సభ్యులందరు మాట్లాడేటప్పుడు చెప్పారు. ఈ రాష్ట్రానికి 1983వసంవత్సరం ఎన్నికల్లో స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు తెలుగుదేశం పార్టీని స్థాపించినప్పుడు బీసీలను ఒక మంచి కార్యక్రామాల్లోకి తీసుకురావాలని, వారి అభ్యున్నతికి కూడు-గూడు-గుడ్డ అనే నినాదంతో ముందుకొచ్చారు. ఈ రాష్ట్ర ప్రజలందరు కూడా రామారావు గారిని ఆశీర్వదించి, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నుకున్నారు. ఏదైతే వెనుకబడిన తరగతుల వారికి చేస్తామని చెప్పారో ఆ కార్యక్రమాలన్నింటినీ వారు చేసేవారు. తర్వాత అప్పుడు మన గౌరవ ముఖ్యమంత్రి గారు కాంగ్రెస్ పార్టీలో ఉండేవారు. దరిమిలా రామారావు గారు స్థాపించిన తెలుగుదేశం పార్టీ ప్రాధాన్యతను సంతరించుకునే సందర్భంలో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరారు. ఆ తర్వాత ఈ రాష్ట్రంలో అనేకమైన సంక్షేమ కార్యక్రమాలను చేశారు. రామారావు గారు వెనుకబడిన తరగతులకు చేసినవి చాలా ఉపకారాలు ఉన్నాయి. మాది గ్రామీణ ప్రాంతం. గ్రామీణ ప్రాంతాలకు అవసరమైన అన్ని ఉపకారాలను వారు చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో రెక్కాడితేనే గానీ డొక్కాడని పరిస్థితులు ఉంటాయి. ఆ రోజు ప్రజలు మూడు పూట్ల తినాలనే ఆలోచనతో రామారావు గారు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టారు. ఆ తర్వాత సభ్యులు మాట్లాడేటప్పుడు స్పష్టంగా చెబుతున్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించింది నందమూరి తారక రామారావు గారు, పేదల అభ్యున్నతి కొరకు పని చేసింది నందమూరి తారక రామారావు గారు, ప్రతి కార్యక్రమంలో రామారావు గారి ప్రస్తావనను తెచ్చేటప్పుడు గౌరవ సభ్యులందరూ కూడా రామారావు గారి పట్ల వారు చేసిన కార్యక్రమాల పట్ల ఎప్పుడూ విధేయతతో ఉంటాము. అటువంటి రామారావు గారు ప్రవేశపెట్టిన రెండు రూపాయల కిలో బియ్యం పథకాన్ని అయిదు రూపాయల ఇరవై అయిదు పైసలు చేసిన ఘనత మన చంద్రబాబు నాయుడు గారిదని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను. అంటే వెనుకబడిన కులాల పట్ల వాళ్లు మూడు పూట్ల తిండి తినాలనే సదుద్దేశంతో రామారావు గారు ప్రవేశపెట్టిన పథకాన్ని ఏ విధంగా నిర్వీర్యం చేశారనేది ఈ సభ దృష్టికి తమరి ద్వారా తీసుకొస్తున్నాను.

అంతేకాదు మద్యపాన నిషేధం గురించి చూస్తే, గ్రామీణ ప్రాంతాల్లో ... (అంతరాయం)

గ్రామీణ ప్రాంతాల్లో చాలా మంది ఉదయం నుండి సాయంత్రం వరకు కూలి పని చేసుకున్న తర్వాత ఆ వచ్చిన డబ్బుతో త్రాగి ఆ కుటుంబాలు దెబ్బతింటున్నాయని మద్యపాన నిషేధాన్ని ప్రవేశ పెడితే, దానిని మళ్లా ఎన్.టి.రామారావు గారు 1994వ సంవత్సరంలో అధికారాన్ని చేపట్టిన తర్వాత మద్యపాన నిషేధాన్ని కొనసాగిస్తున్న సందర్భంలో, ప్రస్తుత గౌరవ ముఖ్యమంత్రి గారు నారా చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ మద్యపాన నిషేధాన్ని ఎత్తివేసిన సందర్భాలను మనం చూశాము. ఆ తర్వాత వెనుకబడిన తరగతుల వారికి చాలా కార్యక్రమాలను చేశామని చెప్పారు.

(ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం)

వినండన్నా.. స్పష్టంగా చెబుతున్నాను వినండి. ఇప్పటిదాక నేను ఏమి మాట్లాడలేదు. నేను మాట్లాడేదాంట్లో ఏమైనా అవాస్తవాలు ఉంటే తర్వాత మీరు మాట్లాడండి.

MR.SPEAKER: Please continue.

శ్రీ బి.ముత్యాల నాయుడు (మాడుగుల) ः అధ్యక్షా, అటువంటి కార్యక్రమాలు చేసి మద్యపాన నిషేధాన్ని ఎత్తివేసి, వెనుకబడిన తరగతుల వారికి ఏమి చేశారనేది స్పష్టంగానే సభ దృష్టికి తీసుకొస్తున్నాను. చక్కగా పరిపాలిస్తున్న ఎన్.టి.రామారావు గారిని ముఖ్యమంత్రి పదవి నుంచి తొలగించి, ఎందుకంటే కేవలం వెనుకబడిన తరగతుల వారికి... (ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం) ఆగండన్నా..ఆగండి.. ముఖ్యమంత్రి గారిని ప్రక్కకు తప్పించి.. (ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం) వెనుకబడిన తరగతుల వారికి ఏమి చేశారో చెబుతున్నాను.

మిస్టర్ స్పీకర్ः ముత్యాల నాయుడు గారూ.. రిజల్యూషన్ మీద మాట్లాడండి.

శ్రీ బి.ముత్యాల నాయుడు (మాడుగుల)ः తర్వాత చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలను చేపట్టారు. ఆ అధికారాన్ని చేపట్టిన తర్వాత వెనుకబడిన తరగతులకు చేసిన ఉపకారాలు, నాయీ బ్రాహ్మణులు ఉన్నారు, రజకులు ఉన్నారు, ఇలా అనేక కులాల వారు ఉన్నారు. అందరికీ కూడా కార్యక్రమాలను చేస్తామని చెప్పి, రజకులకేమో ఇస్త్రీ పెట్టెలు ఇచ్చారు, నాయీ బ్రాహ్మణులకేమో పౌదిళ్లిచ్చారు(సామాగ్రి పెట్టె), ఇవన్నీ ఇచ్చిన తర్వాత, ఇవన్నీ కూడా 1999 ఎన్నికల ముందు ఈ పథకాలన్నీంటినీ కంటిన్యూ చేశారు. నాయీ బ్రాహ్మణులకు పౌదిళ్లిచ్చారు గానీ పౌదిళ్ల సామానును ఇవ్వలేదు. (ట్రెజరీ బెంచీల నుండి అంతరాయం) ఆగండన్నా.. ఇటువంటి కార్యక్రమాలను చేసిన తర్వాత నిజంగా వెనుకబడిన తరగతుల వారికి మేలు చేస్తారనే ఆలోచనతో తెలుగుదేశం పార్టీని 1999వ సంవత్సరంలో మళ్లీ

అధికారంలోకి తీసుకొచ్చారు. ఆ వెనుకబడిన తరగతుల వారందరూ కూడా...(మైక్ కట్ అయ్యింది)

(ఈ దశలో గౌరవ శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు తనకు అవకాశం ఇవ్వాల్సిందిగా అభ్యర్థించసాగారు)

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక, శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు)ః అధ్యక్షా, బీసీ వృత్తుల మీద ఆధారపడిన బీసీ కులాల వారందరికీ ఆదరణ పథకం క్రింద సంవత్సరానికి రూ.50 కోట్లను ఇస్తుంటే, ఆ మొత్తాన్ని చంద్రబాబు నాయుడు గారి పరిపాలనలో పూర్తిగా ఇవ్వడం జరిగింది. రాజశేఖరరెడ్డి గారు అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదరణ పథకాన్ని రద్దు చేశారా లేదా? రద్దు చేసి మొత్తం ఎవరికీ కూడా కనీసం ఇస్త్రీ పెట్టే గానీ మరొకటి గానీ ఏ వృత్తుల వారికి కూడా ఏ కార్యక్రమం లేకుండా ఆదరణ పథకాన్ని రద్దు చేసి, అట్టడుగున ఉన్న బీసీలకు ఏమి లేకుండా చేసిన ఘనత ఒక్క రాజశేఖర రెడ్డి గారి గవర్నమెంటుకు దక్కుతుంది.

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా, శాసనసభ్యుడు క్రొత్తగా వచ్చాడు, శాసనసభ్యుడు కాకపోయిన సరే, గత 10 సంవత్సరాలు వైఎస్ రాజశేఖరరెడ్డి గారి పరిపాలనను గానీ కిరణ్‌కుమార్‌రెడ్డి గారి పరిపాలనను గానీ, ఒక్కసారి మనం అన్వేషించుకుంటే వాళ్లు అధికారంలోకి వచ్చిన తర్వాత బలహీన వర్గాల పైన కక్షగట్టి తెలుగుదేశం పార్టీ అంటే బలహీన వర్గాలు, బలహీన వర్గాలు అంటే తెలుగుదేశం. వీరిని అణగద్రొక్కాలని, రాజశేఖరరెడ్డి గారు పదవి ప్రమాణస్వీకారం చేసిన రెండవ రోజు నుంచే అన్ని విధాలుగా బలహీన వర్గాల యొక్క వ్యవస్థలన్నీ కూడా చిన్నాభిన్నం చేసుకుంటూ ఎవరైతే బలహీన వర్గాలకు చెందిన పెద్ద నాయకులు తెలుగుదేశం పార్టీలో ఉన్నారో వాళ్లను కూడా అనేక ఇబ్బందులకు గురిచేసిన పరిస్థితిని మనం చూశం. ఈ రోజు ఒక్క విషయాన్ని అడుగుతున్నాను. బ్రదర్ (శ్రీ వై.ముత్యాల నాయుడు ఉద్దేశించి) మీరు బలహీన వర్గాల వారు ఆ పార్టీలో ఉన్నారంటే, ఒక బలహీన వర్గాలకు చెందిన శాసనసభ్యుడిగా నేను బాధపడుతున్నాను. ఎందుకంటే, వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీలో.. ఈరోజు ఒక్క ఉదాహరణ మీరు మొత్తం 67 మంది శాసనసభ్యులు ఉన్నారు. ఒక్కసారి వెనక్కు తిరిగి చూడు వారిలో బలహీన వర్గాలకు చెందిన శాసనసభ్యులు ఎంత మంది ఉన్నారో? ఈ 175 మందిని ఒక్కసారి చూడు, ఇందులో బలహీన వర్గాలకు చెందిన శాసనసభ్యులు ఎంత మంది ఉన్నారో.. that is a commitment. బలహీన వర్గాలు అంటే తెలుగుదేశం పార్టీ – తెలుగుదేశం పార్టీ అంటే బలహీన వర్గాలు. దయచేసి మీరు, ఈరోజు చంద్రబాబు నాయుడు గారు చూపిన చొరవకు మీరు హర్షించాలి. ఈరోజు నేను ఒక ముఖ్యమైన విషయాన్ని అడుగుతున్నాను. చాలా ప్రాధాన్యత కలిగిన విషయం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సగం కంటే ఎక్కువ ఉన్న బలహీన వర్గాల గురించి గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక తీర్మానం చేసి, కేంద్ర నుంచి అన్ని విధాలుగా ఈ వర్గాలకు సహాయం అందాలి, ఇంకా అనేకమైన

విషయాల్లో కేంద్ర ప్రభుత్వం యొక్క సహాయం తీసుకోవాలని, ఒక సభానాయకుడిగా ఒక తీర్మానాన్ని ప్రవేశపెడితే, కనీసం బలహీన వర్గాల మీద మాట్లాడటానికి కూడా ఇష్టం లేని ప్రతిపక్ష నాయకుడు ఈ సభలో ఉండటం ఇది చాలా దౌర్భాగ్యం. ఇప్పటికైనా సరే మీరు తెలుసుకోండి, మీరు ఆలోచించండి, ఆ పార్టీలో ఉన్నందుకు మీరు ఒకసారి ఆలోచించుకోమని సభ్యులందరినీ కోరుతున్నాను.

...

(అధికారపక్షం వైపు సభ్యుల నుంచి సభకు అంతరాయం)

అధ్యక్షా, గౌరవ మంత్రి గారైన శ్రీ కె.అచ్చెన్నాయుడు గారు కూడా వెలమ కమ్యూనిటీ నుంచి శాసనసభకు శాసనసభ్యుడిగా వచ్చిన వ్యక్తే. నేను కూడా వెలమ కమ్యూనిటీ నుంచి వచ్చిన శాసనసభ్యుడినే. ఇద్దరం కూడా వెనుకబడిన తరగతుల నుంచి వచ్చిన వాళ్లమే. తెలుగుదేశం పార్టీలో వెనుకబడిన తరగతులకు చెందిన ఎంత మంది శాసనసభ్యులకు మంత్రి పదవులిచ్చారని, ఎంత మందికి ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కల్పించారనే విషయమై గౌరవ మంత్రి గారు మాట్లాడుతున్నారు. కానీ, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజానీకంలో యాభై శాతానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతుల సంక్షేమం గురించి, ఆయా వర్గానికి ప్రభుత్వం అమలుచేసే కార్యక్రమాల గురించి నేను ప్రస్తావిస్తున్నాను. వారు చెబుతున్నట్టుగా వేరే ఇతర సబ్జెక్ట్‌ల జోలికి నేను పోదలచుకోలేదు.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల వైపు సభలో చప్పట్లు వినిపించాయి)

అధ్యక్షా, బి.సి. కమ్యూనిటీ గురించి గానీ, బి.సి. ఉపకులాల గురించి ఈ రాష్ట్రానికి గతంలో ముఖ్యమంత్రిగా పనిచేసిన స్వర్గీయ డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు అధికారాన్ని చేపట్టిన తరువాత ప్రత్యేక శ్రద్ధ కనబరిచారు. బి.సి. కులాలకు చెందిన విద్యార్థులు చదువుకోవడానికి మెరుగైన అవకాశాలు లేక, ఉన్నత చదువులు చదువుకోవడానికి అవసరమైన ఫీజులు చెల్లించే అవకాశం లేక ఎందరో ఆణిముత్యాలాంటి బి.సి.విద్యార్థులు ఉన్నత చదువుకై వెనుకంజవేసే పరిస్థితి ఉంటే, ఆయా విద్యార్థులకు ఫీజు రీ-యింబర్స్‌మెంట్ సౌకర్యాన్ని కల్పించిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ రాజశేఖరరెడ్డి గారు. తద్వారా ఎందరో బి.సి. విద్యార్థులు ఉన్నత చదువులు పూర్తిచేసుకుని పెద్ద పెద్ద ఉద్యోగాలు చేసుకుంటున్న పరిస్థితిని ఆనాటి ముఖ్యమంత్రి గారైన రాజశేఖరరెడ్డి గారు కల్పించారు. లక్షలాది మంది బి.సి. విద్యార్థులు చదువులు పూర్తిచేసుకుని అమెరికా, రష్యా వంటి పెద్ద పెద్ద దేశాల్లో, మన దేశంలోని ఇతర రాష్ట్రాలైన కర్ణాటక, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయడం జరుగుతోంది. అదే విధంగా మన రాష్ట్రంలోని ప్రభుత్వ సంస్థల్లో బి.సి. యువత ఉద్యోగాలు చేసే పరిస్థితి ఈనాడు ఉందంటే కేవలం అది రాజశేఖరరెడ్డి గారి పుణ్యమే కాదా?

గత తెలుగు దేశం పార్టీ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లోని బి.సి.లు గానీ, బి.సి. ఉపకులాలు గానీ గృహా మంజూరీకై దరఖాస్తుచేసుకుంటే, ఎక్కడో గ్రామానికి దూరంగా, అక్కడ రెండేసి, ఇక్కడ రెండేసి ఇండ్లను మొక్కుబడిగా కేటాయించే పరిస్థితి ఉండేది. ఆ అరకొర కేటాయింపు కూడా కేవలం తెలుగు దేశం పార్టీ కార్యకర్తలకు, తెలుగు దేశం పార్టీకి ఓట్లేసిన కుటుంబాలకే దక్కింది. కానీ, ఆనాటి ముఖ్యమంత్రిగా రాజశేఖరరెడ్డి గారు బాధ్యతలు చేపట్టిన తరువాత ఆదర్శ గ్రామాలను ఎంపిక చేసి రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, ఎన్నికల్లో ఎవరు ఏ పార్టీకి ఓట్లు వేశారోననే ఆలోచనలేకుండా ప్రతి నియోజకవర్గంలోని బి.సి.లు గానీ, బి.సి. ఉపకులాల వర్గాలకు ఇండ్ల కేటాయింపు జరిగిన మాట వాస్తవం కాదా? మీ గుండెల మీద చెయ్యి వేసుకునిచెప్పండి. ఆ ఘనత దివంగత రాజశేఖరరెడ్డి గారిది కాదా అని నేను అధికారపక్షాన్ని అడుగుతున్నాను.

(ప్రతిపక్షపార్టీ సభ్యుల వైపు సభలో చప్పట్లు వినిపించాయి)

ఎన్నికల మేనిఫెస్టోలో ఆనాడు రాజశేఖరరెడ్డి గారు కిలో బియ్యం రెండు రూపాయలకే ఇస్తాననే మాట ఏనాడు చెప్పలేదు.

శ్రీ కిమిడి కళా వెంకట్రావు: సార్.....

మిస్టర్ స్పీకర్: ముత్యాలనాయుడు గారు దయచేసి కూర్చోండి. కళా వెంకట్రావు గారు మాట్లాడతారు. కళా వెంకట్రావు గారు మీరు మాట్లాడండి.

శ్రీ కిమిడి కళావెంకట్రావు(ఎచ్చెర్ల): సార్, గౌరవ సభ్యులు గృహాల మంజూరు గురించి మాట్లాడారు. బాగుంది. గృహాల మంజూరుకు సంబంధించి గౌరవ సభ్యులు కేవలం 25% మాత్రమే చెప్పి, 75% చెప్పాల్సిన విషయాలు చాలా ఉన్నాయి. అందుకే క్లారిటీ ఇద్దామని గౌరవ సభాపతి గారిని అవకాశం ఇవ్వాల్సిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, ఎనిమిది వేల కోట్ల రూపాయల విలువచేసే హౌసింగ్ స్కీమ్‌లో దుర్వినియోగమైనటువంటి సొమ్మును కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎవరికి ఇచ్చారు? ఆ విషయమై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమిటీలు వేసినట్టుగా మనం రోజు పేపర్లల్లో చూస్తున్నాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఒక్క విజయనగరం జిల్లాలోనే ఇందిరమ్మ గృహాల నిర్మాణాల్లో రూ.800.00 కోట్ల ప్రభుత్వ ధనం దుర్వినియోగం జరిగినట్టు తెలిసింది. మొత్తం ప్రజా ధనం దుర్వినియోగం ఇందిరమ్మ గృహా నిర్మాణానికి సంబంధించి రూ.8,000.00 కోట్లు. తెలంగాణ రాష్ట్రంలో రూ.5,000.00 కోట్లు. పేద ప్రజల సొమ్ము తిన్నటువంటి మహాత్ములందరూ ఇక్కడకు వచ్చి మాట్లాడుతుంటే, దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉంది.

శ్రీ బి. ముత్యాలనాయుడు (మాడుగుల): అధ్యక్షా, నేను ఎవరిని క్రిటిసైజ్ చేసి మాట్లాడడం లేదు. ఈ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాల వారికి ఏ పార్టీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏయే ముఖ్యమంత్రి గారు ఆయా వర్గాల అభ్యున్నతికి ఏ విధంగా పాటుపడ్డారనే విషయమై నేను కొన్ని అంశాలను ప్రస్తావిస్తున్నాను.

గౌరవ సభ్యులు మీ అనుమతితో ఇందాక మాట్లాడారు. చంద్రబాబు నాయుడు గారి హయాంలో వెనుకబడిన వర్గాలకు చాలా మంచి జరిగిందని, రాజశేఖరరెడ్డి గారి హయాంలో ఆయా వర్గాలకు చెడు జరిగిందనే విధంగా చెప్పారు. అటువంటి మంచి జరిగినటువంటి చంద్రబాబు నాయుడు గారి పార్టీని వదిలిపెట్టి, గౌరవ సభ్యులు ప్రజారాజ్యం పార్టీలోకి వెళ్లి వచ్చి మళ్లీ తెలుగుదేశం పార్టీలోచేరి శాసనసభ్యుడిగా ఎన్నికైన తరువాత మంత్రి పదవి పొందాలనే ఆశతో తెలుగు దేశం పార్టీ ప్రభుత్వానికి వకాల్తా తీసుకుని మాట్లాడుతున్నాడు. వీళ్లా మా గురించి మాట్లాడేది.

శ్రీ కిమిడి కళా వెంకట్రావు(ఎచ్చెర్ల): అధ్యక్షా..... అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: దయచేసి కూర్చోండి కళా వెంకట్రావు గారు. మీ పేరు ప్రస్తావించలేదు.

శ్రీ బి.ముత్యాల నాయుడు(మాడుగుల): అధ్యక్షా, నేను "గౌరవ సభ్యులు" అని ప్రస్తావించాను. నేను ఎవరి పేరు ప్రస్తావించలేదు. "గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడుముకున్నట్టుగా ఉంది పరిస్థితి చూస్తుంటే".

అధ్యక్షా, వెనుకబడినటువంటి బి.సి. ఉపకులాలవారి అభ్యున్నతికి గ్రామ ప్రాంతాల్లోని అనేక బి.సి. పేదకుటుంబాల సంక్షేమానికి రాజశేఖరరెడ్డి గారు పాటుపడ్డారు. వెనుకబడిన కులాలంటే గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పేద ప్రజానీకం. ఉదయాన్నే పనులకు వెళ్లి, పనులు చేసుకొని, ఆరోగ్యాలు చెడిపోయి ఏవేవో జబ్బులు చేసిన కారణంగా ఆరోగ్యాలు పాడైపోతే ఏం చేయాలో దిక్కుతోచనటువంటి పరిస్థితి ఆయా కుటుంబాలది. ఆ పరిస్థితిని ఆనాటి గౌరవ ముఖ్యమంత్రి గారైన దివంగత డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు అధికారం చేపట్టగానే రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి, బి.సి. కులాలతో పాటు ఉప కులాలను ఆరోగ్యశ్రీ పథకంలో చేర్చిన కారణంగా ఎంతో మంది పేద ప్రజానీకం కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స చేసుకునే సదుపాయాన్ని కల్పించడమే గాకుండా వైద్యం అందించే సమయంలో భోజనంతో పాటు ఆరోగ్యం మెరుగైన తరువాత డిశ్చార్జ్ చేసి, ఇంటికి వెళ్లడానికి అవసరమైన బస్ చార్జీలను కూడా అందించిన ఘనత వారిది కాదా అని నేను ఈ సందర్భంగా అధికారపక్షాన్ని అడుగుతున్నాను. ఆనాడు కార్పొరేట్ ఆసుపత్రుల్లో కోటీశ్వరుడి ప్రక్కనే నిరుపేద కూడా బెడ్

పైన పడుకుని వైద్యం చేయించుకునే సదుపాయాన్ని కల్పించిన ఘనత స్వర్గీయ రాజశేఖరరెడ్డి గారి పాలనదేనని సగర్వంగా సభకు తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్షం వైపు సభ్యుల నుంచి సభలోచప్పట్లు వినిపించాయి)

ప్రభుత్వం అన్న తరువాత అన్ని వైపులా ఆలోచన చేయాలి. ఒక వైపే ఆలోచన చేయడమనేది సమంజసం కాదు. ఈ రాష్ట్రంలోని పేద ప్రజానీకమే కాదు, వెనుకబడిన తరగతులకు చెందిన వారే కాదు, అన్ని వర్గాలకు ఆనాడు సముచిత స్థానాన్నివ్వడం జరిగింది. ఆనాడు పేద, బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి పాటు పడింది ఆనాటి రాజశేఖరరెడ్డి గారి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని గౌరవ సభ్యులు గుర్తుచేసుకొవాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ప్రజల గుండెల్లో ఎప్పటికి స్థానం సంపాదించుకున్న నాయకులు ఎవరైనా ఉన్నారంటే ఆనాటి స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు మరియు స్వర్గీయ రాజశేఖరరెడ్డి గారేనని సగర్వంగా చెప్పుకోవచ్చు. ప్రభుత్వ పథకాల అమలుపైన మాట్లాడే ప్రతిసారి అధికార పక్ష సభ్యులు పది సంవత్సరాల కాలం నాటి కాంగ్రెస్ పార్టీ పాలనను ఉదహరిస్తున్నారు. ప్రతి ఒక్కరికి వాక్ స్వాతంత్ర్యం ఉంది. నేను కాదనడం లేదు. ఎవరి ఇష్టమొచ్చినట్టుగా వారు మాట్లాడుకునే హక్కు ప్రతి ఒక్కరికి ఉంది. వాళ్ల విచక్షణకే ప్రతి విషయాన్ని నేను వదిలిపెడుతున్నాను.

ఈ రాష్ట్రంలో ఏ ప్రభుత్వ కార్యక్రమం గురించి చెప్పుకోవాలన్నా గత పాలకులైన స్వర్గీయ శ్రీ నందమూరి తారకరామారావు గారు మరియు డా.వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిల్చిపోయారు. వారు చేసిన అభివృద్ధి వల్లే ఈనాడు మన రాష్ట్రం సుభిక్షంగా ఉందనే విషయాన్ని తెలియజేస్తూ, అవకాశం కల్పించిన మీకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

(ప్రతిపక్షసభ్యుల వైపు నుంచి సభలో చప్పట్లు వినిపించాయి)

మిస్టర్ స్పీకర్: కూన రవికుమార్ గారు మాట్లాడండి.....

శ్రీ కిమిడి కళా వెంకట్రావు(ఎచ్చెర్ల): అధ్యక్షా, మాట్లాడే అవకాశం కల్పించండి.

మిస్టర్ స్పీకర్: కూన రవికుమార్ గారు దయచేసి కూర్చోండి. మీరు మాట్లాడండి కళా వెంకట్రావు గారు.....

...

శ్రీ కె.కళావెంకటరావు (ఎచ్చెర్ల)ః గత 10 సంవత్సరాలు, మాగురించి చెప్పకూడదు అని గౌరవ సభ్యులు చెబుతున్నారు. 10 సంవత్సరాల్లో చేసిన ఘనతేంటో మనందరికి తెలుసు. ఈ 10 సంవత్సరాల్లో చేసిన ఘనతేమిటంటే ముఖ్యమంత్రి అయిన తరువాత బెంగళూరులో ఒక సిటింగ్ జరిగిన తరువాత 10కోట్లు రూపాయలు ఏ విధంగా రైజ్ చెయ్యాలని ఆ పార్టీకి సంబంధించిన వ్యక్తులు ఒక కాంట్రాక్టర్‌తో కూర్చుంటే మట్టిపని చేస్తే వస్తుంది కాబట్టి ఒక చెరువుకు రూ.100 కోట్లు పెట్టించి ఆ ఫండ్స్‌ను ట్రైంక్తన్ చేస్తే ఆ ఫండ్స్‌ను ముందే ఇస్తారని పుట్టినటువంటిది జలయజ్ఞం. అది లక్ష కోట్లు ధనయజ్ఞం జరిగింది సార్. అందులో ఎక్కడో ఉండి నేను మొన్న మాడుగుల్లో అడిగాను. ఏంటి రామానాయుడు నిలబడ్డారు మరి ఆయనకు ఎవరు అక్కడ పోటీ అని అడగ్గా ఎక్కడో విశాఖపట్నం మున్సిపాలిటీలో చిన్న చిన్న కాంట్రాక్ట్స్ చేసుకుంటూ వచ్చినటువంటి వ్యక్తి అక్కడ నిలబడ్డారు అన్నారు. అందువల్ల ఏమిటంటే మాట్లాడేటప్పుడు వెనుకా ముందూ చూసి మాట్లాడాల్సిన పరిస్థితి ఉంది. ఆపార్టీ తాలూకా పరిస్థితి ఏమిటంటే రూ.10కోట్లు కావాలంటే జలయజ్ఞాన్ని తీసుకు రావడానికి కావల్సిన మూలమైనటువంటి వ్యక్తులు వచ్చి ఈ డబ్బును కొట్టి దాచుకొని అందులో వస్తున్న చిన్న చిన్న మినుగురు పురుగులతో మాట్లాడాల్సిన పరిస్థితి వచ్చినందుకు మాలాంటి వాళ్లం చింతిస్తున్నాం.

మిస్టర్ స్పీకర్ ః కూన రవి కుమార్ ..

శ్రీ కూన రవి కుమార్(ఆముదాలవలస) ః అధ్యక్షా, ఈరోజు బిసీ.ల అభ్యున్నతి కోసం, ఈ దేశంలో సగం జనాభా ఉన్నటువంటి బిసీల కోసం రాజకీయ అధికారం, సామాజిక అభివృద్ధి కోసం ముఖ్యమంత్రిగారు ఈరోజు శాసనసభలో ఒక అకుంటిత దీక్షతో తీర్మానం ప్రవేశ పెడితే, ప్రతిపక్ష సభ్యులు గడచిన 10 సంవత్సరాల కాలంలో కానీ, గడచిన 55 సంవత్సరాల చరిత్రగల కాంగ్రెస్ పార్టీ పరిపాలనా సమయంలో కానీ, బిసీ.ల కోసం వారి అభ్యున్నతి కోసం చేసిన కార్యక్రమాలు చెప్పుకోలేనటువంటి నిస్సహాయక స్థితిలో ఈ రోజు సభ్యులు వేరే రకంగా మాట్లాడడం చాలా దురదృష్టకరం. రాజశేఖరరెడ్డి గారి కాలంలో గౌరవ సభ్యులను ఒకటే అడుగుతున్నాను. చేతి వృత్తులు వారికి ఫెడరేషన్స్ ఏర్పాటు చేశామన్నారు. కనీసం ఆ ఛైర్మన్ కూర్చోటానికి కుర్చీ కూడా లేకుండా చేశారు. కనీసం 2004 నుండి 2011 వరకు రాజశేఖరరెడ్డి గారు ఈ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రజకులకు దోబీ ఘాట్స్ కట్టిస్తామనే బడ్జెట్ చూస్తే 7 సంవత్సరాల కాలంలో రూ.3 కోట్లు ఖర్చు పెట్టారు. ఇది వృత్తి పనివారి పట్ల, బీసిలను అభ్యున్నతిలోకి తీసుకు వచ్చేందుకు వారికి నిబద్ధత ఏ మాత్రం ఉందో తెలుస్తోంది. ఇది నేను చెబుతున్నది నేనిచ్చిన సంఖ్యలు కాదు వారి ప్రభుత్వ కాలంలో ఉన్నటువంటి అంకెలేనని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

నాయి బ్రాహ్మణుల కోసం రూ.1.25 లక్షలు ఖర్చు పెట్టారు. నేను అడుగుతున్నాను, ఆనాడు చేతి వృత్తులు అభివృద్ధి చెయ్యాలనీ, చేతి వృత్తుల వారి నైపుణ్యం పెంచాలనీ, చేతి వృత్తుల వారిని ఆర్థికంగా ముందుకు నడిపించాలనే ఉద్దేశ్యంతో ఆదరణ పథకంను పెట్టి ఆనాటి 9 సంవత్సరాల కాలంలో రూ.900 కోట్ల ఖర్చు పెట్టినటువంటి ఘనత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికే దక్కుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మేము ఒక్కటి మాత్రం చేయలేదు. ఈరోజు చేనేత వర్గాల వారి గురించి మాట్లాడుతున్నారు. బిసీ వర్గాల నుండి ఆ నాడు కడపలో ఉన్నటువంటి బైరటీస్ గనులను ఈరోజు సభలో ఉన్నటువంటి నాయకుడికి వారి ముత్తాతలకు, వారి తాతలకు ఎలా దక్కాయి అధ్యక్షా. ఆనాడు ఒక చేనేత, బిసి వర్గానికి చెందిన వ్యక్తిని ఆరోజు ఆక్రమించి, రాయలసీమ ప్రాంతంలో బిసీలను అణగద్రొక్కి కొంతమంది నాయకులను, కొంత మంది పెత్తం దార్లు, నయా జమిందార్లుగా మారిన మాట వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను.

రాజశేఖరరెడ్డి గారి హయాంలో వారు చేసిన అక్రమాలు, దోపిడీల మూలంగా ఈ రాష్ట్రంలో ఎంతమంది ఐఏఎస్.లు జైలుకు వెళ్లారు. వాళ్ల పక్కనే ఉన్నారు. మోపిదేవి వెంకటరమణ గారు ఏ కులానికి, ఏ వర్గానికి చెందిన వారు అధ్యక్షా, బిసీలు కూడా జైలుకు వెళ్లారు. వారి అన్యాయాలకు అక్రమాలకు బలై జైలుకు వెళ్లారన్న సంగతి ఈ సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. ఆయన బిసీ కులస్తుడు కాడా అని నేను అడుగుతున్నాను. ఈ రోజు రాష్ట్రంలో బిసీల గౌరవాన్ని, ఆత్మస్థైర్యాన్ని పెంచారు. రాజకీయంగా బిసీలు వచ్చి ఈ సభలో మాట్లాడేటటువంటి అవకాశం కల్పించింది తెలుగుదేశం పార్టీ అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆనాడు ఎన్‌టి.రామారావు గారు పెట్టినటువంటి ఈ తెలుగుదేశం పార్టీ బిసీ.లకు పేద, బడుగు, బలహీన వర్గాల వారికి అండదండలు అందించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షా. వారి ఆశయాలను ఎన్‌టి.రామారావు గారి స్ఫూర్తిని నూటికి నూరు శాతం కొనసాగించిన ఈ రాష్ట్రంలో ఏకైక నాయకుడు ఎవరైనా ఉన్నారా అంటే అది ఒక్క శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అని నిర్వర్థంగా చెప్పక తప్పదు.

ఎంతోమంది వారి సభ్యుల తాలూకా అవినీతి అక్రమాలు కోసం బిసీ.లను జైలుకు పంపించారు. ఐఏఎస్‌లను, మంత్రులను జైలుకు పంపించారు. ఈరోజు సిబిఐ. కేసుల చుట్టూ తిరుగుతున్నారు. ఆనాటి రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు కేవలం వారి స్వార్థం, వారి అవినీతి వలన నేను ఈరోజు జైలు చుట్టూ, కోర్టులు చుట్టూ తిరుగుతున్నానని ఈ సభలో చెప్పిన అంశాన్ని కూడా ఈ సభ దృష్టికి తీసుకు వస్తున్నాను. కాబట్టి వారి తాలూకా అక్రమాలకు ఎంతోమంది బిసీ.లు బలయ్యారు. ఈనాడు తెలుగుదేశం పార్టీ కంకణబద్ధం కట్టుకొని ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి బిసీలను అన్నీ రంగాల్లో ముందుకు తీసుకు రావడం కోసం చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో ముందుకు వెళుతున్న కార్యక్రమాల్ని అభినందించాల్సింది

పోయి విమర్శిస్తుంది. ప్రతిపక్షం అంటే ప్రతి దానికి విమర్శించాలి అనే ఆలోచనలను విడనాడాలని ప్రతిపక్షాన్ని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

MR.SPEAKER: Now, the question is:

"That the Andhra Pradesh Legislative Assembly unanimously resolves to request the Government of India :

To reserve 33.33% of seats in the State Legislature and the Parliament for the Backward Classes,

To create a separate ministry for Welfare of the Backward Classes in the Government of India and carve out a sub-paln for the empowerment of the Backward Classes with 25% of the Budget of the Government of India,

To provide Constitutional Status to the National Backward Classes Commission,

To carry out a census of the Backward Classes in the Country; and To provide for reservation in Promoitons in Central Government Services for the Backwad Classes."

(Pause)

The Motion was adopted and the Resolution was passed.

MR. SPEAKER: Now, I request the Finance Minister to introduce the Andhra Pradesh Appropriation Bill, 2014.

(ఈ సందర్భంలో ప్రతిపక్ష నాయకులు శ్రీ వైఎస్.జగన్మోహన్ రెడ్డి తమ స్థానం నుండి లేచి మాట్లాడేందుకు మైకు ఇవ్వాల్సిందిగా కోరారు .)

SRI YANAMALA RAMAKRISHNUDU, (MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, with your permission, I beg to move that:

"That leave be granted to Introduce the Andhra Pradesh Appropriation (No. 3) Bill, 2014".

MR. SPEAKER: Motion moved. Now, the question is:

"That leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No. 3)Bill, 2014".

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(ప్రతిపక్ష నాయకులు మైకులేకుండా తమ స్థానంలో నిలుచొని మాట్లాడుతూ, 'వారి నాయకుల తోపాటు అంతమంది మాట్లాడారు. మేము మాట్లాడుతాం అంటే మాకు మైకు ఇవ్వరు' అన్నారు. సభ్యులు శ్రీ చెవిరెడ్డి భాస్కరరెడ్డి 'అర్థగంట సేపు వారు మాట్లాడారు, మేము మాట్లాడేందుకు మైకు ఇవ్వండి అధ్యక్షా' అన్నారు.)

(మైకు ఇవ్వవలసిందిగా కోరుతూ ప్రతిపక్ష సభ్యులు పోడియం వద్దకు వచ్చి చేరారు.)

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు పోడియంను చుట్టిముట్టి, బీసీల పేర్లను ఇచ్చాము, మాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వకపోయినా, మా ప్రతిపక్షనాయకుడు మాట్లాడటానికి అవకాశం ఇవ్వాలని, ఒక్క అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని అడిగారు.)

MR. SPEAKER: Jagan Mohan Reddy garu, ఈ తీర్మానం మీద...(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు.) kindly listen to me. ఈ తీర్మానం మీద ఎవరెవరు మాట్లాడతారంటే, మీరు ఒక లిస్ట్ ఇచ్చారు.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు.)

Please Listen to me.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః (మైకు లేకుండా) ముఖ్యమంత్రిగారితోపాటు అధికారపక్ష సభ్యులు చాలామంది మాట్లాడారు. ప్రతిపక్ష నాయకుడు మాట్లాడటానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ఃదయచేసి వినండి. ఎవరు మాట్లాడతారనేదానికి మీ పార్టీ తరపున ఒక లిస్ట్ ఇచ్చారు. వాళ్లు మాట్లాడారు. Before the resolution was put to Vote of the House, Nehru garu వచ్చారు. I was also looking at you. (జగన్మోహన్‌రెడ్డిగారిని ఉద్దేశించి) మీవైపు నేను చూస్తున్నాను గానీ మీరు చేయి ఎత్తలేదు. మీరు చెప్పలేదు.

(Interruption from Sri YS Jaganmohan Reddy)

No, please, let me speak first. Let us follow all the traditions. తప్పకుండా మీకు అవకాశం ఇచ్చేవాణ్ణి.. There is no doubt about it. నెహ్రూగారు నా దగ్గరకు వచ్చి, వారు కూడా అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడటానికి మాకు అవకాశం ఇవ్వాలి అని అడిగారు తప్పితే, మీరు మాట్లాడతారని వారు చెప్పలేదు. We cannot go back to the Agenda now. మీరు చేయి ఎత్తితే తప్పకుండా మీకు అవకాశం ఇచ్చేవాణ్ణి. నెహ్రూగారు కూడా నాకు చెప్పలేదు. We cannot go back to the Agenda at this point of time. తప్పకుండా మీకు అవకాశం ఇచ్చుండేవాణ్ణి. మీ వైపు రెండు, మూడు సార్లు చూశాను. కనీసం మీరు చేయి ఎత్తినా తప్పకుండా మీకు అవకాశం ఇచ్చేవాణ్ణి.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు.)

మీరు కొన్ని పద్ధతులు పాటించాలి. మీరు పేరును పంపించలేదు. నా దగ్గరకు వచ్చిన నెహ్రూ గారు మీరు కూడా మాట్లాడతారని చెప్పలేదు. మీరూ చేయి ఎత్తలేదు. Then what should I understand? మీరు ఇచ్చిన లిస్ట్‌లో పేర్లను చదువుతాను చూడండి. మీరు పేర్లు ఇచ్చిన విధంగా మాట్లాడే అవకాశం ఇచ్చాను. We have already completed discussion on one item. now you are asking the House to go back to the completed agenda, on which discussion has already been over.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు.)

ఇమ్మీడియట్‌గా చేయి ఎత్తితే తప్పకుండా మాట్లాడటానికి అవకాశం ఇచ్చేవాణ్ణి, only after the Leader of the House completed his speech. Leader of the Opposition will get the first priority . కానీ ఆయన మాట్లాడిన తరువాత కూడా నేను మాట్లాడతాను అని మీ నాయకుడు చెప్పలేదు. నేను ఆయన వైపు చూస్తునే ఉన్నాను. (ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు.) I was looking at him. Firstly, you please go back to your seats...

(INTRUPTIONS)

ఆయన పేరును లిస్ట్‌లో ఇచ్చి ఉంటే తప్పకుండా మాట్లాడటానికి అవకాశం ఇచ్చేవాణ్ణి. నేను ఆయన వైపు చూశాను. ఆయన మాట్లాడతానని చెప్పలేదు. (ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు.) Not once, more than two to three times I was looking at him. అజెండా క్రాస్ అయిపోయిన తరువాత, If you want to go back to the agenda, it is not possible. Kindly go back your seats.

(ప్రతిపక్షం నుంచి అంతరాయం కొనసాగింపు.)

మీ సభ్యులు మాట్లాడినప్పుడు ఆయన మాట్లాడతానని చెప్పలేదు. నేను ఆయనవైపు చూస్తున్నాను. దయచేసి వినండి. మీరు అబ్జర్వ్ చేయండి. As far as the Leader of the Opposition is concerned, whenever he wanted to speak he will be given an opportunity. When the Member mentioned his name, I was looking at him (Sri YS Jaganmohan Reddy). But he did not tried to speak. Then what should I understand? ఆయనకు మాట్లాడే ఉద్దేశం లేదు అనుకొని.. we have gone through that.

(పోడియం వద్దనున్న కొందరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు మేము ప్రొటెస్ట్ చేస్తాము, ఇప్పుడు మా నాయకుడు గారికి మాట్లాడే అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు.)

If you want protest.. Yes.. తప్పకుండా అవకాశం ఇస్తాం. Please understand Rajender garu, after the Leader of the House, Leader of the Opposition will certainly get an opportunity. You have not taken that opportunity. Now, what should I think?

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు.)

శ్రీమతి ఆర్.కే.రోజా(నగరి)ః (మైకులేకుండా) మా నాయకుడు మాట్లాడతాను అంటున్నారు కదా, వారికి ఒక్క అవకాశం ఇవ్వండి.

MR.SPEAKER: I was looking at him. వారు మాట్లాడతారేమోనని నేను చూశానమ్మా. ఆయన చేయి ఎత్తలేదు. Kindly Understand. Please go back to your respective seats.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు.)

(గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మాట్లాడడానికి మైకు కావలసిందిగా గౌరవ సభాపతిని కోరారు.)

Yes, Leader of the House..

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం కొనసాగింపు.)

Leader of the House...

శ్రీ నారా చంద్రబాబునాయుడుః అధ్యక్షా, I want to make an appeal to the Members. వారు సీట్లలోకి వెళ్తే, నేను వారికి ఒక సూచనను చేయాలనుకొంటున్నాను. (ప్రతిపక్ష సభ్యులనుద్దేశించి) సీట్లలోకి వెళ్ళి కూర్చోండి.

(ప్రతిపక్ష సభ్యులు తమ తమ సీట్లలోకి వెళ్లి కూర్చున్నారు)

అధ్యక్షా, ఎప్పుడైనా అసెంబ్లీలో మంత్రులు గాని, ముఖ్యమంత్రిగాని ఒక స్టేట్‌మెంట్ ఇచ్చే సందర్భంలో, సాంప్రదాయపరంగా క్లారిఫికేషన్స్‌కే అవకాశం ఇస్తారు. ప్రతిపక్ష నుండి గానీ, అధికార పక్షం నుండి గానీ, ఒకటి, రెండు క్లారిఫికేషన్స్ అడుగుతారు. మళ్లీ సమాధానం చెప్పిన తర్వాత ఆ బిల్లు లేదా ఆ తీర్మానాన్ని పాస్ చేస్తారు. కానీ ఇక్కడ నేను స్టేట్‌మెంట్ ఇచ్చిన తర్వాత, మీరు ఆవైపు (ప్రతిపక్ష నాయకుడి వైపు) చూశారు. మీరు అవకాశం ఇచ్చిన తర్వాత కొంతమంది సభ్యులు మాట్లాడారు. అదేవిధంగా అచ్చెన్నాయుడుగారు ప్రతిపక్షనాయకుడికి ఈ సబ్జెక్ట్‌మీద మాట్లాడటం ఇష్టం లేదేమో అనీ కామెంట్ కూడా చేశారు. అప్పటికైనా సరే, మీరు (ప్రతిపక్ష నాయకుడిని ఉద్దేశించి) ఒక చీటీని పంపించాలి, లేకపోతే, ఈ హౌస్‌లో విప్‌ల సిస్టం పెట్టుకున్నాం. ఈ హౌస్‌లో విప్‌లు కూడా ఉన్నారు. కనీసం విప్‌ల ద్వారా కూడా స్పీకర్‌కి మీరు పంపించుకోవచ్చు. పంపించుకోకుండా మీరు ఇలా చేసుకుంటే... ఇలాంటివన్నీ వస్తాయి. ఆ తర్వాత మీరు తీర్మానాన్ని పాస్ చేశారు. (ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం). ఆ తరువాత, ఆ తీర్మానాన్ని, మూజువాణి ఓటుతో ఈ సభ పాస్ చేసింది. అప్రాప్రియేషన్ బిల్లు కూడా మూవ్ అయింది. ఇప్పుడు కూడా సూచనలు చేయదలిస్తే, ప్రతిపక్షనాయకుడిని సూచనలు ఇవ్వమనండి. అందులో తప్పు లేదు. అధ్యక్షా, మీరు వారికి మాట్లాడడానికి అవకాశం ఇవ్వండి. వారు మాట్లాడిన తర్వాతే, అప్రాప్రియేషన్ బిల్లు కంటిన్యూ అవుతుంది. మా మంత్రిగారు సమాధానం చెబుతారు.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డిగారూ, అచ్చెన్నాయుడుగారు లీడర్ ఆఫ్ ది అపోజిషన్ గురించి కామెంట్ చేశారు. అప్పుడు నేను మీ వైపు చూశాను. మీరు మాట్లాడడానికి చేయి ఎత్తుతారేమోనని. కానీ, మీరు చేయి ఎత్తలేదు. మీరు మాట్లాడలేదు. నేను గమనిస్తూనే ఉన్నాను. ఎవరైనా అడిగితే మాట్లాడటానికి అవకాశమిద్దామని నేను అటూ, ఇటూ కూడా తల తిప్పి చూస్తూనే ఉన్నాను. ఎందుకంటే, if somebody would like to speak.. నేను

అవకాశమిద్దామని గమనిస్తూనే ఉన్నాను. ఎవరూ మాట్లాడలేదు. తర్వాత Resolution adopt అయిపోయింది. తర్వాత అప్రాప్రియేషన్ బిల్లును మూవ్ చేశారు. నా సూచన ఏమంటే, అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడేందుకు మీరు అవకాశం తీసుకోండి. That would be appropriate. I request you to kindly utilize that opportunity.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి(పులివెందుల)ః (మైకు లేకుండా) ఏంటి అధ్యక్షా ఇది? నాకు అర్థం కావటం లేదు.

(ఆర్థిక మరియు శాసనసభా వ్యవహారాల శాఖామంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు పాయింట్ ఆఫ్ ఆర్డరను చెబుతానని గౌరవ సభాపతిని మైకు ఇవ్వమని కోరారు)

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం కొనసాగింపు.)

మిస్టర్ స్పీకర్ః మినిష్టరుగారు.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం కొనసాగింపు.)

SRI YANAMALA RAMAKRISHNUDU: Sir, I am on Point of Order. Once any subject is closed it cannot be reopened. That is our tradition. That is the rule position. మీరు already close చేశారు, voting పెట్టారు, resolution pass అయిపోయింది. అంతా అయిపోయింది. తర్వాత నేను అప్రాప్రియేషన్ బిల్లును మూవ్ చేశాను. మూవ్ చేసిన తర్వాత, దీనిమీద కూడా ప్రతిపక్ష నాయకులు మాట్లాడతారని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే ఆయన మాట్లాడతానని స్లిప్ మీకు వచ్చి ఉండదు. బహుశా వేరే వాళ్లు మాట్లాడతేరేమో. అయినప్పటికీ, ఇప్పటికైనా మీరు సెట్‌రైట్ చేసుకోండి. అప్రాప్రియేషన్ బిల్లు మీద ప్రతిపక్షనాయకుడిని మాట్లాడమనండి. అప్రాప్రియేషన్ బిల్లు మీద, ఏ సబ్జెక్ట్ మీద అయినా మాట్లాడవచ్చు. బీసీల మీద కూడా మాట్లాడవచ్చు. ఆయన మాట్లాడటానికి అవకాశం ఉంది. కానీ మన దురదృష్టం ఏమంటే, ప్రతిపక్ష నాయకుడు మాట్లాడే విధంగా మేం మాట్లాడితే తప్ప, ఆయన లేవటం లేదు. ఇదెక్కడి గొడవో మాకు అర్థం కావటం లేదు.

ఎప్పుడైనా ముఖ్యమైన తీర్మానం చేసినప్పుడు, that too moved by the Leader of the House, ముఖ్యమంత్రిగారు తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు, It is the bounden duty of the Leader of the Opposition to raise and speak on the resolution. ఇంతకుముందు వరకు ఉన్న Opposition Leaders కూడా అలానే మాట్లాడేవారు. ఈ Opposition Leader గారికి బహుశా బీసీల మీద ఇష్టం లేదో, (ప్రతిపక్ష సభ్యులచే సభకు

తీవ్ర అభ్యంతరం కలుగసాగింది) లేకపోతే తీర్మానం మీద ఇష్టం లేదో, లేకపోతే మాట్లాడటమే ఇష్టం లేదో ఎవరికీ అర్థంకావటం లేదు. ఇటువంటి అపోజిషన్ లీడర్‌ని ఇప్పటివరకు చూడలేదు.

(ప్రతిపక్ష సభ్యుల నుంచి అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్‌రెడ్డిగారూ.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, నిజంగా... నేను రాజకీయాలు చూశాను కానీ, ఇంత దారుణమైన రాజకీయాలు నేనెక్కడా చూడలేదు. (అధికారపక్ష సభ్యులచే సభకు అంతరాయం) అధ్యక్షా, నిజంగా ఇటువంటి అన్యాయమైన, దారుణమైన రాజకీయాలను నేనెక్కడా చూడలేదు. మీ మంత్రితో మీరే ఏదో మాట్లాడించేస్తారు. మాట్లాడించేసిన తర్వాత, మాకు అవకాశం వచ్చినప్పుడు reply ఇద్దాంలే అని మేము గమ్మున్నగా ఉంటే, దాన్ని కూడా మీరు ఇంకోవిధంగా twist చేసేసి, మళ్లీ దానిని ఇంకోరకంగా మాట్లాడే కార్యక్రమం చేస్తున్నారంటే, అసలు నిజంగా మీరు మనుషులేనా అని అడుగుతున్నాను.

(అధికార పార్టీ సభ్యులు ఒక్కసారిగా తమ అభ్యంతరాన్ని తెలియజేశారు)

మనుషులంటే మానవత్వం ఉండాలి. మానవత్వమనేది లేకపోతే మనుషులు కారు. మనుషులకు, రాక్షసులకు తేడా మానవత్వమే. మానవత్వం అనేది లేకపోతే మాత్రం మనుషులు రాక్షసులు అవుతారు. ఆలోచన చేసుకోవాలి. మానవత్వం అనేది మనకు ఉందా అనేది ఆలోచన చేసుకోవాలి. మానవత్వం లేనప్పుడు, మనుషులు మనుషులు కారు. మీరూ ఆలోచన చేయండి.

...

(అధికారపక్ష సభ్యులు తమ సీట్లలోంచి లేచి నిలబడి తమ అభ్యంతరాన్ని తెలుపసాగారు.)

ఎందుకు లేచి నిలబడుతున్నారో ఒకసారి మనస్సాక్షిని అడగండి.. మీ మనస్సాక్షిని ప్రశ్నించుకోండి. మానవత్వం ఉందా లేదా అని మీ మనస్సాక్షిని అడగండి. మీ రాజకీయాలు ఏ స్థాయికి దిగజారిపోయాయో ఒకసారి మీ మనస్సాక్షిని అడగండి. ఇవా రాజకీయాలు? బీసీల సంక్షేమం గురించి మాట్లాడేటప్పుడు, బీసీల కోసం అవతలివాళ్లు ఏం చేశారో, బీసీల కోసం ఇంకా ఏం చేయాలనేది కూడా తెలుసుకునేందుకు అవకాశం కూడా ఇవ్వని పరిస్థితిలో మీరు వ్యవస్థను నడిపే కార్యక్రమం చేస్తున్నారు. ఇవా రాజకీయాలు?.. (అధికారపక్ష సభ్యులచే అంతరాయం) బీసీల గురించి మాట్లాడేటప్పుడు ఒకసారి వినటం నేర్చుకోండి. బీసీలకు మీరేం చేశారో, బీసీలకు అవతలివాళ్లేం చేశారో, బీసీలకు ఏమి చేయాలి అనేది ఒకసారి వినటం

నేర్చుకోండి. అప్పుడే మీలో ఉన్న మానవత్వం బయటకొస్తుంది. ఈరకంగా మాట్లాడితే.... మనుషులా, రాక్షసులా అన్నది మీరే నిర్ణయించుకోండి.

(అధికార పార్టీ సభ్యులు తమ సీట్లలోంచి లేచి నిలబడి తీవ్ర అభ్యంతరం తెలుపసాగారు.)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డిగారూ. I want to tell you one thing. Leader of the House, Hon'ble Chief Ministerగారు బీసీల పైన ప్రవేశపెట్టిన తీర్మానంపైన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎవరు మాట్లాడతారు, అని అడిగితే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నుండి ఇచ్చిన జాబితా ఇది. దయచేసి ఒకసారి వినండి. మీ పార్టీ నుండి రెండు పేర్లు ఇచ్చారు. అలాగే అధికారపార్టీ నుంచి కూడా పేర్లు ఇచ్చారు. My job is to give an opportunity to any Member suggested by your Whip or Party.

(interruptions)

Kindly listen to me. అప్రాప్రియేషన్ బిల్లుపైన మాట్లాడటానికి కూడా మీపార్టీ నుంచి పేర్లు ఇచ్చారు. ఎప్పుడూ కూడా ఈ జాబితాను ఆధారంగా చేసుకునే వెళ్తున్నాను. అది కాకుండా, you will get the priority.

(interruptions)

నేను రెండు వైపులా చూస్తున్నాను. మీరు అచ్చెన్నాయుడుగారి కామెంట్‌పై మాట్లాడటానికి అవకాశం ఇవ్వమని కోరితే, తప్పకుండా అవకాశం ఇచ్చేవాణ్ణి. కానీ, మీరు అడగలేదు. నా దగ్గరకొచ్చి జ్యోతుల నెహ్రూగారు కూడా మీరు మాట్లాడతారని చెప్పలేదు. So, I thought you do not want to speak on it. So, when the resolution was put to voting. అప్రాప్రియేషన్ బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత, I cannot go back to the Agenda. That is a Rule position. నా ఉద్దేశం ఏమంటే, మీ కామెంట్స్‌ను మీ ఇష్టానికే వదిలిపెడుతున్నాను. కానీ, అప్రాప్రియేషన్ బిల్లుపైన మీకు అవకాశం వస్తుంది, మాట్లాడండి. You can speak, whatever you want. కానీ, అప్రాప్రియేషన్ బిల్లుపైన మాట్లాడటానికి మీ పార్టీ తరపున ఇచ్చే జాబితాలో కూడా మీ పేరు ఇవ్వలేదు. I bring it to your notice.

(interruptions)

What? అవన్నీ కాకుండా, మీరే మాట్లాడతానంటే, మీరే మాట్లాడండి. నాకేమీ అభ్యంతరం లేదు. మాట్లాడండి.

(అధికార పార్టీ సభ్యుల నుంచి అభ్యంతరాలు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః బి.సి.ల విషయాన్ని కూడా మాట్లాడనివ్వరా? What is this? అధ్యక్షా, ఎక్కడైనా కూడా చర్చలో పాల్గొనాలంటే, ఎవరి పేర్లు కావాలని అంటే, ప్రతిపక్షనాయకుడు తన పేరును రాసి ఇవ్వాల్సిన పనిలేదు.

MR. SPEAKER: How do I know your intention. The usual procedure is, you have to raise your hand. మీరు పేరు పంపించకపోతే..

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః Yes.. When it is a resolution, ప్రతిపక్షనాయకుడు windingup చేస్తాడు. మిగిలిన వాళ్లు మాట్లాడతారు. చివరకు తన పార్టీ తరపునుంచి ప్రతిపక్షనాయకుడు winding up చేస్తాడు. That is how the practices always... (మైకు కట్ చేయబడింది).

(ప్రతిపక్ష సభ్యులచే అంతరాయం కొనసాగింపు.)

MR. SPEAKER: Yes, Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు)ః అధ్యక్షా, ఈమధ్యనే ఎంఎల్ఏల, ఎంఎల్సీలకు, మినిష్టలందరికీ అందరికీ ట్రెయినింగ్ పెట్టారు. ఆ ట్రెయినింగ్లో అన్ని వివరాలు చెప్పాం. జగన్మోహన్రెడ్డిగారికి రూల్స్ తెలియకపోతే, ఒకసారి రూల్స్ బుక్ చూసుకొని, దాదాపు కంఠస్తం అయినా పడితే బాగుంటుంది. ఆయనకు రూల్స్, ప్రొసీజరు, సంప్రదాయలు ఏమీ తెలియకుండా తీర్మానంపై wind up చేస్తాను అని అంటున్నారు. తీర్మానం మీద wind up ఉండదనే విషయాన్ని తెలుసుకోవలసిన అవసరం ఉంది. తీర్మానం మీద మాట్లాడిన తర్వాత, ఓటింగ్ పెడతారే తప్ప, wind up చేసేది ఒకే ఒక్క సందర్భంలో ఉంటుంది. అది అప్రొప్రియేషన్ బిల్లులో wind up చేయడానికి ప్రతిపక్షానికి అర్హత ఉంటుంది, అంతేగానీ, ప్రతీదానికి నేను wind up చేస్తాను, ప్రారంభంలో మాట్లాడటం కుదరదు, చివర్లోనే మాట్లాడతాను, అదీకూడా మీరు నాకు మాట్లాడటానికి అవకాశం ఇవ్వకపోతే ఇష్టమొచ్చినట్లు మాట్లాడతాను అనే విధానం సరైనది కాదు.

(అంతరాయం కొనసాగింపు.)

ముఖ్యంగా, జగన్మోహన్రెడ్డిగారు ఏదైతే పదాన్ని ఉపయోగించారో... ఇది పార్లమెంటరీ వ్యవస్థ. పార్లమెంటరీ పదాలు మాట్లాడటానికే ఇక్కడ అవకాశం ఉంది తప్ప, అన్ పార్లమెంటరీ మాట్లాడి.. ఎందుకంటే మీకుండే లక్షణాలు అన్నీ కూడా మాకు అంటగట్టడం సరైనది కాదు. ఇక్కడ మీ లక్షణాలను ఇక్కడ అందరికీ అంటగట్టకండి. మానవత్వం లేదు అని మీరు మాట్లాడిన మాటను విత్డ్రా చేసుకోవలసిన అవసరం ఉంది. మనం ప్రజాస్వామ్య పద్ధతిలో, పార్లమెంటరీ వ్యవస్థకు సంబంధించినంత వరకు రూల్స్కి కట్టుబడి బిజినెస్ను

నడుపుకుంటుంన్నాం, సభాపతి గారూ నడుపుతున్నారు. గౌరవ సభాపతి గారు స్వయంగా ప్రతిపక్షనాయకుడిని నేరుగా అడిగారు. తీర్మానాన్ని ప్రవేశపెట్టిన వెంటనే మాట్లాడటానికి ప్రతిపక్షనాయకుడు గాని, ఎవరైనా సభ్యులు పేరు ఇవ్వకపోయినా, చెయ్యి ఎత్తుతారు. పోనీ మీరు పేరు ఇవ్వలేదు అనుకుందాం. కనీసం చెయ్యి అయినా ఎత్తుతారు. మీరు అదీ కూడా చేయలేదు. సభలోకి మీరు ఎప్పుడు వచ్చారు? బీసీల మీద తీర్మానం ప్రవేశపెట్టి, సగం డిస్కషన్, సగం డిబేట్ అయిన తర్వాత సభలోకి వచ్చారు. అచ్చెన్నాయుడుగారు చెప్పే ముందు మీరు సభలోకి వచ్చారు. చర్చ ప్రారంభంలో ఎందుకు రాలేదు? కనీసం మీ డిప్యూటీ లీడరైనా మీ పేరును ఇవ్వాలి. లేకపోతే మా నాయకుడు మాట్లాడతారు అనైనా చెప్పాలి. అదీ కూడా చెప్పలేదు. చెప్పకుండా మీరు రెచ్చిపోయి, మీ లోటస్‌పాండ్‌లో, మీ నాయకులతో మాట్లాడినట్టుగా సభలో మానవత్వం లేదు, అది లేదు, ఇది లేదు అని అన్న అన్ని పదాలను మీరు విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం ఉంది. మీకు ఇంతకుముందు కూడా ఒకసారి చెప్పాం. ఆరోజు కూడా మీరు మాట్లాడిన అన్‌పార్లమెంటరీ పదాలను విత్‌డ్రా చేసుకుని, క్షమాపణ చెప్పాలని అడిగితే, మీరు చెప్పనన్నారు. అందుకనే దీన్ని మీ విజ్ఞతకే వదిలేస్తున్నాం. మీ విజ్ఞత ఈ విధంగా ఉంది కాబట్టే, మీకు రిజల్టు కూడా అలానే వచ్చింది.

(అంతరాయం కొనసాగింపు)

మిస్టర్ స్పీకర్: జగన్మోహన్ రెడ్డిగారు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల): అధ్యక్షా, యనమల రామకృష్ణుడుగారు మాట్లాడుకుంటూ వెళ్లారు. (06.09.2014 తేదీ నాటి బిజినెస్‌ను గౌరవ సభాపతికి చూపిస్తూ) అధ్యక్షా, ఇది సభకు ఇచ్చిన అజెండా. దీనిలో ఎక్కడ పెట్టారు? బీసీలకు సంబంధించి ఈరోజు సభలో తీర్మానం ప్రవేశపెడుతున్నాం అన్న మాటను ఈ అజెండాలో ఎక్కడ పెట్టారనేది శాసనసభా వ్యవహారాల శాఖామంత్రిని అడుగుతున్నాను. ఎక్కడ పెట్టారో చెప్పమని అడుగుతున్నాను. మీరు బీసీలకు సంబంధించి ఈరోజు సభలో తీర్మానం ప్రవేశపెడుతున్న విషయం ఎవరికీ తెలియదు. హఠాత్తుగా సభలోకి గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు సభలోకి వచ్చి, నేను ఈ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నాను అని చెప్పి ఆయన చదవటం మొదలుపెట్టారు. అధ్యక్షా, ఈ అజెండాలో ఎక్కడుంది? చెప్పండి.

MR. SPEAKER: Yes, Minister for Legislative Affairs.

శ్రీ యనమల రామకృష్ణుడు(ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖామాత్యులు): అందుకనే, నేను ఇందాకనే చెప్పాను. మీరు (జగన్మోహన్‌రెడ్డిగారినుద్దేశిస్తూ) రూల్స్ బుక్ చదువుకోవాలి. మీకు అంతగా అవసరమైతే కౌల్ అండ్ షక్టర్‌ను చదువుకోవాలి. కౌల్ అండ్ షక్టర్‌ను చదువుకుంటే ప్రొసీజర్ మీకు అర్థమౌతుంది. ప్రొసీజర్ అర్థంగాకపోతే నేనేం

చేయాలి? నోటీసును అజెండాలో ఎక్కడ ఇచ్చారని మీరు అడుగుతున్నారు? బీసీలకు సంబంధించి ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్‌ను ఇవ్వబోతున్నారనే విషయాన్ని, ఉదయమే గౌరవ సభాపతి గారికి మేము తెలియపరచాము. సభాపతి గారు అందుకు అనుమతినిచ్చారు. గౌరవ సభాపతి అనుమతించిన తరువాత గౌరవ ముఖ్యమంత్రిగారు సభలో స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ స్టేట్‌మెంట్ ఇచ్చినప్పుడు బహుశా తమరు సభలో లేరని అనుకొంటున్నాను. సభలో మీ సభ్యులు ఉన్నారు. మీ అనుమతి లేకుండా, మీ పార్టీ తరపున ఎవరెవరు మాట్లాడతారనే స్లిప్ పంపించరు. మీ ఛీఫ్ విప్, విప్, డిప్యూటీ లీడర్ గానీ, మీ అనుమతి ఉంటేనే, మీ పార్టీ తరపున ఎవరెవరు మాట్లాడతారనే స్లిప్‌ను పంపించారు. నేను రెండే రెండు ప్రశ్నలను అడుగుతున్నాను. (1)గౌరవముఖ్యమంత్రి తీర్మానం ప్రవేశపెట్టిన వెంటనే, వివరాలు చెప్పిన వెంటనే, మాట్లాడతానని చెయ్యి ఎందుకు పైకి ఎత్తలేదు? మీరు దానికి సమాధానం చెప్పాలి. (2) కనీసం మీ డిప్యూటీ లీడర్‌తోనైనా మీ పార్టీ తరపున ఇచ్చిన జాబితాలో మీ పేరును ఎందుకు ఇవ్వలేదు అని అడుగుతున్నాను. బీసీల మీద మాట్లాడటానికి మీకు ఇష్టం లేదు. అందువలన ఇంకో బీసీని బలి చేశారు. మీకు మాట్లాడటం ఇష్టం లేకే చేశారు.

అదేవిధంగా అప్రాప్రియేషన్ బిల్లుమీద కూడా మీరు ఎందుకు మాట్లాడ లేకపోతున్నారు? మీరు మాట్లాడటానికి ఎందుకు తయారుకాలేదు? అప్రాప్రియేషన్ బిల్లు కూడా చాలా ముఖ్యమైనది. సరే మీరు మీ డిప్యూటీ లీడర్‌కి మాట్లాడటానికి అవకాశమిస్తున్నారు. మాకేం అభ్యంతరం లేదు. కాబట్టి ఈరోజు అప్రాప్రియేషన్ బిల్లుమీద కూడా, ఏ విషయం గురించైనా మీరు మాట్లాడవచ్చు. ఈ బీసీల వెల్ఫేర్ గురించే మాట్లాడండి. మీరు మాట్లాడరు. మీరు చేసేదేమి లేదు కాబట్టి, మీరు మాట్లాడటానికి కూడా ఏమీ లేదు. గౌరవ సభాపతి గారి దగ్గర అనుమతి తీసుకునే మేము మూవ్ చేశాం. మౌఖికంగానైనా, వ్రాతపూర్వకంగానైనా కూడా సభాపతి అనుమతిని కోరవచ్చు. This is an established Parliamentary Procedure.

MR. SPEAKER: Now the thing is, I want to inform the House, today morning I have received information that the resolution on BC's is going to be made by the Leader of the House. Then immediately I asked my secretary to inform the same to YSR party. Then, your Deputy Leader Sri P.Ramachandra Reddy garu was duly informed about the development. Then only a list of speakers was given from your Party.

(interruption)

See, no rule was deviated. We have followed the rules. కాబట్టి, మీరు ఇప్పుడైనా Appropriation bill మీద..., if you want to speak, you can speak on every subject you intend to speak.

...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, బీసీలపై ఇంత ముఖ్యమైన తీర్మానం జరుగుతున్నప్పుడు ప్రతిపక్ష నాయకుడు మాట్లాడడానికి అవకాశం ఎందుకు ఇవ్వడం లేదు, అధికారపక్షం ఎందుకు భయపడుతున్నాదో నాకు అర్థం కావడం లేదు. (అధికారపక్షం నుంచి అభ్యంతరాలు) నేను అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పమనండి. నేను చెప్పేది విన్న తరువాత వారిని మాట్లాడమనండి. మాట్లాడడానికి ధైర్యం ఉందా అని అడుగుతున్నాను. (మైక్ కట్ చేయబడింది)

(అధికార, విపక్ష సభ్యుల సవాళ్లు, ప్రతి సవాళ్లతో శాసనసభ హోరెత్తింది)

MR.SPEAKER: Yes, Leader of the House.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు(కుప్పం)ః అధ్యక్షా, ఇప్పుడే శాశనసభా వ్యవహారాల శాఖామాత్యులు స్పష్టంగా చెప్పారు. ప్రతిపక్ష నాయకుడు రూల్స్ చదువుకుని మాట్లాడితే బాగుంటుంది.

The Rule says that “a Minister has a right to make a policy statement at any time. But in urgent cases when a minister prefers to make a statement extempo, the requirement of providing advance copy of the statement is not insisted upon, but he has to inform the Speaker in advance of the reasons for making such a statement at short notice, in writing, or by meeting the Speaker personally.”

అధ్యక్షా, ఈ శాసనసభకు చాలా మంది కొత్త సభ్యులు వచ్చారు. కొందరికి శాసనసభ పద్ధతులు తెలియవు. నేను ఎమ్మెల్యేగా ఏడవసారి ఈ శాసనసభకు వచ్చాను. మీ అందరికంటే ఎక్కువ అనుభవం నాకు ఉంది. గతంలో ముఖ్యమంత్రిగా, ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నప్పుడు శాసనసభలోని పద్ధతులను అనుసరించే వారం. మీరు (వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యులనుద్దేశించి) శాసనసభ రూల్స్ అనుసరించకుండా స్పీకర్‌ను, ముఖ్యమంత్రిని, ప్రభుత్వాన్ని నిందించడమేంటి? స్టేట్‌మెంట్ ఇవ్వడం మా హక్కు. సభలో ఏ సమయంలోనైనా ప్రజా సమస్యలపైన స్టేట్‌మెంట్ లిఖితపూర్వకంగా గాని మౌఖికంగా గాని ఇచ్చే హక్కు ప్రభుత్వానికి ఉంది. ఇది సభా సంప్రదాయం. శాసనసభ సెక్రటరీ గారు స్పీకర్ గారికి ముందే

చెప్పారు. ప్రతిపక్షం వారికి విషయాన్ని ముందే తెలియజేసి వారి తరపున ఎవరు మట్లాడుతారో ఆ వివరాలు ముందే తీసుకున్నారు. ఈ సందర్భంగా ఒక విషయాన్ని గుర్తుచేస్తున్నాను. ఇదే సభలో ప్రతిపక్ష నాయకుడిగా నేను ఉన్నప్పుడు ఏ విషయాలు తెలియని పరిస్థితి ఉండేది. ముఖ్యమంత్రి వస్తే పరుగున వెళ్ళి స్టేట్‌మెంట్ వేసి రెస్పాండ్ అయ్యేవారం. అదీ సంప్రదాయాలు. రూల్స్ తెలియకుంటే తెలుసుకోండి అంతేగాని శాసనసభలో దౌర్జన్యం చేస్తే అది జరగదు.

(అధికారపక్ష సభ్యులు బల్లలు చరిచారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారికి ప్రకటనకు, తీర్మానానికి తేడాలు తెలియడం లేదు. సభలో తీర్మానాన్ని అప్పటికప్పుడు ప్రవేశపెట్టడానికి అవకాశం లేదు. కావాలంటే రూల్స్ పుస్తకాన్ని ఒకసారి చూడండి. Resolution cannot be done like that. ప్రకటనకు, తీర్మానానికి తేడా తెలుసుకోండి. తీర్మానం ఉన్నప్పుడు దానిపై చర్చ కూడా జరుగుతుంది. (అధికారపక్షం నుంచి అభ్యంతరాలు) చర్చ జరగాలి కూడా.

MR.SPEAKER: Please complete.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, బీసీల గురించి తీర్మానం ప్రవేశపెట్టేటప్పుడు కనీసం తీర్మానం ప్రవేశపెడుతున్నామన్న సంకేతాలు ఇవ్వకుండా సభలో తీర్మానం ప్రవేశపెట్టారు. ఇది మంచి కార్యక్రమం కనుక హృదయపూర్వకంగా ఆహ్వానిస్తున్నాం.

(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: Jagan Mohan Reddy garu, please, you are going back to the discussion on the resolution. Now, you cannot go back to the transpired agenda.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః (మైక్ లేకుండా) అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు అరగంట సేపు మాట్లాడారు. మాకు పది నిమిషాలైనా కేటాయించలేరా?

MR.SPEAKER: Resolution is adopted. You cannot go back to the agenda.

SRI.YANAMALA RAMAKRISHNUDU: Resolution once passed by the House cannot be reopened as per Kaul and Shakdhar. Rules with regard to the same are also specifically mentioned therein. గౌరవ ప్రతిపక్ష నాయకుడు మాట్లాడాలనుకుంటే అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడమనండి. Discussion cannot be reopened on the resolution. ప్రకటనకు, తీర్మానానికి ఇంచుమించు రూల్స్ ఒకటే.

తీర్మానాన్ని మూవ్ చేయాలంటే మౌఖికంగా కూడా చెప్పవచ్చు. స్పీకర్ గారి అనుమతితో అప్పటికప్పుడు తీర్మానాన్ని ఈ సభలో మూవ్ చేసిన సందర్భాలులున్నాయి. ప్రతిపక్షనేత ఏ రూల్స్ చదవరు, ఏదీ తెలుసుకోరు. కొంతసేపు రూల్స్ పుస్తకం చూస్తారు, వారి పార్టీ సభ్యులకు ఇస్తారు, మరలా వారు చదివి తిరిగి వారి నాయకునికి ఇస్తారు. What is this system.

(ఈ సందర్భంలో శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తన స్థానంలో నిలబడి మైక్ కావాలని అడగసాగారు)

MR.SPEAKER: See Chapter 15, dealing with Resolution. Rule-77 says that " any Member or a Minister who wishes to move a resolution shall give 10 days notice of his intention and shall together with a notice, submit the text of the resolution which he intends to move, provided that the Speaker may allow it to be entered in the list of business with a shorter notice than 10 days, any time."

Therefore, according to the rule, I have received the notice and allowed discussion on that. So, your party Members also appreciated that and you have given the list of your party Members, who intend to speak. They have spoken also. At the end, the Resolution was adopted. Now, we have gone to the next item in the list. Now, if you want go back to the previous item, it is not possible as per Legislative norms. We cannot reopen it. Now whatever you want to tell about the BC's, you can tell the same during the discussion on the Appropriation Bill.

(INTERRUPTIONS FROM YSR CONGRESS PARTY MEMBERS)

SRI.YANAMALA RAMAKRISHNUDU: Sir, I further explain my stand. I further clarify it. చట్టపరమైన తీర్మానాలు, ప్రైవేట్ సభ్యుల తీర్మానాలు వేరే ఉంటాయి. చట్టపరమైన తీర్మానాలను ప్రభుత్వం మూవ్ చేస్తుంది. దీనిని మూవ్ చేయడానికి మూడు విధానాలు ఉన్నాయి. (1) ప్రకటన ఇచ్చి (2) మౌఖికంగా (3) అప్పటికప్పుడు మూవ్ చేసే సందర్భాలుంటాయి. ఇవన్నీ తెలుసుకోకుండా ప్రతిపక్ష నాయకుడు మాట్లాడుతున్నారు. తీర్మానాన్ని మూవ్ చేసేటప్పుడు సభలో ప్రతిపక్ష సభ్యులున్నారు వారి నాయకుడు లేరు. తీర్మానంపై చర్చ, ఓటింగ్ అయిపోయింది. అంతా అయిన తరువాత ఏదో శాస్త్రం చెప్పినట్లు 'నేను వచ్చాను, మొదలు పెట్టండి' అన్నట్టు ఉంది. శాసనసభలో అప్రాప్రియేషన్ బిల్లు అవ్వాలి,

మరలా శాసన పరిషత్తులో అప్రాప్రియేషన్ బిల్లు మూవ్ చేయాలి. రాజ్యాంగపరమైన బాధ్యతగా ఈ రోజు ఐదు గంటలలోపు అప్రాప్రియేషన్ బిల్లు పూర్తి అవ్వాలి. అప్రాప్రియేషన్ బిల్లుపైన ప్రతిపక్ష పార్టీ డిప్యూటీ లీడర్ తరపున ప్రతిపక్ష నాయకున్ని మాట్లాడమనండి. నేను సమాధానం చెపుతాను.

(వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సభ్యుల నుంచి సభకు అంతరాయం)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, ఇంతకు ముందు ప్రకటన అని బుల్‌డోస్ చేశారు. తీరా అది ప్రకటన కాదు తీర్మానమని చెబితే దాన్ని కూడా బుల్‌డోస్ చేసే ప్రయత్నం చేస్తున్నారు. బీసీలపై మీకు (అధికారపక్ష పార్టీనుద్దేశించి) ఎంత గౌరవం ఉందని తెలియడానికి ప్రతిపక్షనాయకుడు బీసీల గురించి మాట్లాడాడానికి అవకాశం ఇవ్వకుండా బుల్‌డోస్ చేస్తున్నారంటే మీ గురించి మీరే ఆలోచించుకోవాలి.

(అధికారపక్షం నుంచి అభ్యంతరాలు)

బీసీల గురించి అధికారపక్షం వారు చెపుతున్నట్లు 33 శాతం రిజర్వేషన్లు. . .

(మైక్ కట్ చేయబడింది)

MR.SPEAKER: No, please, you can not go back to the previous item which has been already adopted by the House. If you want to speak on the Appropriation Bill, yes, you are permitted to do so, but the House can not go back to the agenda. అడాప్ట్ అయిన తీర్మానంపై మీరు మాట్లాడడం సరైంది కాదు. We can't afford to give it to you. ఎడాప్ట్ అయిన రిజల్యూషన్ మీద మీరు మాట్లాడడం ఇటీజ్ నాట్ కరెక్ట్. We cannot go back to the item that has been adopted. If you want to speak on the Appropriation Bill, you are permitted to do so.

...

(INTERRUPTIONS)

రవికుమార్ గారూ, అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడండి..

(వైఎస్సార్సీపీ సభ్యులచే అభ్యంతరాలు అంతరాయం)

శ్రీ కె.రవి కుమార్(ఆముదాలవలస)ః అధ్యక్షా, ఈ రోజు ద్రవ్య వినియోగ బిల్లు మీద మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు ఈ సభకు, మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈనాడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను నేను మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను. ఆర్థిక మంత్రి

శ్రీ యనమల రామకృష్ణుడు గారు బడ్జెట్ రూపకల్పనలో ప్రజల అవసరాలను, ప్రజల ఆకాంక్షలను...

(వైఎస్సార్సీపీ సభ్యులు పలువురు పోడియం వద్దకు చేరుకుని, ప్రతిపక్షనాయకునికి మాట్లాడేందుకు అవకాశం కల్పించాలని నినాదాలు చేస్తూ, సభకు అంతరాయం కలిగించ సాగారు.)

మిస్టర్ స్పీకర్ః అప్రాప్రియేషన్ బిల్లు మీద జరిగే చర్చ సందర్భంగా బీసీ రిజల్యూషన్ మీద మాట్లాడమనండి.....

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం)

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, I request the Members to please go back to their respective seats. అప్రాప్రియేషన్ బిల్లును పాస్ చేయడమనేది కాన్స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్.... అది ఈ రోజు పాస్ కాకపోతే మనందరికి జీతాలు కూడా వచ్చే పరిస్థితి ఉండదు. అందుచేత మీరందరూ దయచేసి కూర్చోండి.. కోఆపరేట్ చేయండి....

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయం కొనసాగింపు .....)

అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు జగన్మోహన్ రెడ్డి గారి పాత్ర చూస్తుంటే రావణాసురుడు గుర్తుకొస్తున్నాడు. ఎందుకంటే రావణాసురుడు సీతనెత్తుకెళ్లినప్పుడు ఆయన తమ్ముడు విభీషణుడు తప్పు అని చెప్పాడు. విభీషణుడు ఎప్పుడూ మంచి చెప్పేవాడు. రావణాసురుడు తప్పు చేసినప్పుడల్లా పదే పదే విభీషణుడు అది తప్పు అని చెప్పినా రావణాసురుడు దానిని సమర్థించుకోవడం వల్ల చివరికి తానే బలైపోయాడు. అందువల్ల ఈ రోజు వీరు చేసిన విధానం కరెక్ట్కాదు. మోస్ట్ అన్పార్లమెంటరీ అని అందరూ చెబుతున్నారు.... అందుచేత వీరు చేస్తున్న విధానం కరెక్ట్ కాదు. అప్రాప్రియేషన్ బిల్లు మీద మీరు మాట్లాడండి.

అప్రాప్రయేషన్ బిల్లు మీద ఎందుకు మాట్లాడరండీ? కనీసం మంచి మాటలు చెప్పినా విననటువంటి పరిస్థితి... రాజ్యాంగపరంగా బిహేవ్ చేయాల్సిన మనం, మనం చేసే పనులను రాజ్యాంగపరంగా సమర్థించుకునే పరిస్థితి లేకపోతే ఎలా? ఈ హౌస్ మీ సొంతం కాదు. వీళ్లంతా లోటస్పాండ్లో మీటింగ్ పెట్టుకున్నప్పుడు వీళ్లు అనేక సలహాలిచ్చినా కూడా ఆయన వినడు. అందుచేత రాక్షస లక్షణాలున్న నాయకుడు ఈ శాసనసభలో వుంటే ఈ శాసనసభ పరిస్థితి ఇట్లాగే వుంటుంది. అందుచేత ఎట్టి పరిస్థితుల్లో కూడా మళ్లీ ఆ రిజల్యూషన్ను రీవోపెన్ చేయడానికి వీల్లేదు. అందుకు రూల్స్ పర్మిట్ చేయవు. అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడవలసిందిగా ప్రతిపక్ష నాయకుడిని నేను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మీ నాయకుడు లీడర్ ఆఫ్ అపోజిషన్‌కు తప్పకుండా మాట్లాడడానికి అవకాశమిస్తాను టు స్పీక్ అబౌట్ ది అప్రాప్రియేషన్ బిల్....

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులచే అంతరాయంకొనసాగింపు .....)

I will give an opportunity to the Leader of the Opposition. But he should speak only on the Appropriation Bill. I cannot reopen the agenda.

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులు దీనివల్ల తప్పుడు సంకేతాలు ప్రజలలోకి వెళతాయని, ప్రతిపక్ష నాయకునికి బీసీ రిజల్యూషన్ మీద మాట్లాడడానికి అవకాశం కల్పించాల్సిందేనని వాదించసాగారు)

I appeal to the Leader of the Opposition to please talk about the BCs. as a part of discussion on Appropriation Bill. We cannot go back.

(INTERRUPTIONS CONTINUED)

Yes, Butchaiah Chowdhary Garu.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి(రాజమండ్రి రూరల్)ః అధ్యక్షా, నేను మీ ద్వారా ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్‌రెడ్డి గారికి విజ్ఞప్తి చేస్తున్నదేమంటే ఈ రాష్ట్రం చాలా అస్తవ్యస్త పరిస్థితుల్లో ఏర్పడింది. అనేక సమస్యల మీద కొట్టుమిట్టాడుతున్నాం. తెలుగు జాతి గౌరవంగా బ్రతకాలంటే మనందరం కలిసి రాష్ట్ర సమస్యల మీద స్పందించాల్సిన సమయమిది. మీరుకొత్తగా వచ్చారు. సుదీర్ఘానుభవం కలిగిన మాబోటి వారమంతా ఇక్కడున్నాం. మీ తండ్రి గారి పరిపాలనలో చూశాం. అదేవిధంగా ప్రతిపక్ష నాయకులుగా పి.జనార్ధనరెడ్డి గారున్నప్పుడు చూశాం. కాని ఈ విధానం ఎన్నడూ జరగలేదు. దయచేసి అర్థం చేసుకోండి. నీవు యువకుడివి. భవిష్యత్తున్నవాడివి. కనీసం రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ కూడా చూసుకోకుండా ఇష్టారాజ్యంగా శాసనసభను స్తంభింపచేయడం వల్ల వచ్చే నష్టం మీకే కాని మాకు కాదు. ప్రభుత్వపరంగా మేం పాస్ చేసుకోగలం. కాని సరియైన చర్చ జరగాల్సిన అవసరముంది. విలువైన సూచనలు, సలహాలు చెప్పాల్సిన పరిస్థితి వుంది. దయచేసి మీ విలువైన సూచనలివ్వండి. తెలుగు జాతి ఔన్నత్యాన్ని కాపాడుకోవడం కోసం దయచేసి అధికార పక్షం, ప్రతిపక్షం కలిసి పని చేద్దాం. అంతేకాని మీరు విధానాలను పక్కన పెట్టి ఒకే విధానంలో వెళ్లాలని, మీ చెప్పుచేతల్లో శాసనసభను నడపాలని, హక్కులకు, రూల్స్‌కి విరుద్ధంగా ప్రవర్తించడం సరైనది కాదు. దయచేసి ఈ విధానం కరెక్ట్ కాదని ప్రతిపక్ష సభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నాను. చర్చించండి... విలువైన సూచనలు చేయండి.. నిర్మాణాత్మకమైన సూచనలు చేయండి. దానికి మేం సిద్ధం. వాటిని తీసుకోవడానికి మేం సిద్ధం.... శాసనస సభను స్తంభింపచేయడం, పోడియం దగ్గరకు

రావడం వంటి విధానాలు సరైనవి కాదు. నాకుఒకటి అర్థం కావడం లేదు. తీర్మానం అన్నా రిజల్యూషన్ అన్నా రెండూ ఒకటే కాదా అని అడుగుతున్నాను. ఇంగ్లీష్‌లో రిజల్యూషన్‌కి, తెలుగులో తీర్మానానికి తేడా తెలియకుండా ఉన్నారా... అని జగన్మోహన్ రెడ్డి గారిని అడుగుతున్నాను. దయచేసి చదువుకున్న వ్యక్తిగా విజ్ఞతతో వ్యవహరించమని, చదువుకోని మూర్ఖునిలాగా ప్రవర్తిస్తే నష్టపోయేది మీరేనని కూడా తెలియజేస్తున్నాను.

(పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులు ప్రతిపక్ష నాయకునికి మాట్లాడే అవకాశం ఇవ్వాలి.. అంటూగట్టిగా నినాదాలు చేయసాగారు.....)

మిస్టర్ స్పీకర్: ప్లీజ్ గో బ్యాక్ టు యువర్ సీట్స్... ప్లీజ్ బీ సీటెడ్...

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడు ఏదైతే మాట్లాడారో మనుషులు కాదని అది కరెక్ట్ కాదు. అన్‌పార్లమెంటరీ... దానికి గాను వారు క్షమాపణ అయినా చెప్పాలి. లేకపోతే రికార్డుల నుంచి అయినా మీరు తొలగించాలి. రెండోదేమంటే అధ్యక్షా.... ప్రతిపక్షం పాత్ర ఎట్లా ఉందంటే... నేనొక ఉదాహరణ చెబుతాను. ముఖ్యంగా ఈ ప్రతిపక్ష నాయకులు గోదావరి ఎక్స్‌ప్రెస్‌లో వెళ్లాలని రైల్వే స్టేషన్‌కు వెళ్లారు. ఆయన స్టేషన్‌కు వెళ్లే సరికి రైలు బయలుదేరి వెళ్లిపోయింది. దాదాపు బీబీనగర్ దాకా వెళ్లిపోయింది. ఆయన స్టేషన్‌కు వెళ్లాక ఏమంటాడంటే... నేనిప్పుడొచ్చాను కాబట్టి రైలు మళ్లీ వెనక్కు రావాలంటాడు. నేనొచ్చాను కాబట్టి రైలును వెనక్కి తెండి అంటాడు... ఈయన వచ్చాక రైలు వెనక్కు వస్తుందా అధ్యక్షా? నేనొచ్చాను కాబట్టి రైలును వెనక్కు రమ్మంటే సాధ్యపడుతుందా? ఇక్కడ కూడా అంతే. పార్లమెంటరీ సాంప్రదాయాలను గౌరవించాలి... పార్లమెంటరీ ప్రొసీజర్ ప్రకారంగా మళ్లీ అదే ఇష్యూను రీవోపెన్ చేయడం సాధ్యపడదు. మీకు బీసీల మీద ఇంటరెస్ట్ ఉంటే మాట్లాడండి. మీకు బీసీల మీద చిత్తశుద్ధి వుంటే మాట్లాడండి... అంతేకాని మొత్తం హౌస్‌నంతా స్టాల్ చేయడమనేది కరెక్ట్ కాదు. ఆ విధంగా మీరు అప్రాప్రియేషన్ బిల్లు మీద చర్చ జరగకుండా స్టాల్ చేయడం కరెక్ట్ కాదు. This is unconstitutional and unparliamentary way of doing things.

MR.SPEAKER: I appeal to the Leader of the Opposition to please talk about the BCs. as a part of the discussion during discussion on Appropriation Bill. అప్రాప్రియేషన్ బిల్లులో భాగంగానే బీసీ రిజల్యూషన్ మీద మాట్లాడండి. అంతే కాని దానిని రీవోపెన్ చేయడం కుదరదు. We cannot go back now.

(గౌ.సభాపతి అప్పీల్ మేరకు పోడియం వద్ద వున్న వైఎస్సార్సీపీ సభ్యులు పోడియం వదిలి వెళ్లిపోయారు....)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, కౌరవ సభ ఎలా ఉంటుందో నాకు తెలియదు కాని కౌరవ సభను మీరు మరపిస్తున్నారు. న్యాయం లేదు. ధర్మం లేదు. కౌరవులెలా ఉంటారో నాకు తెలియదు కాని మిమ్మల్ని చూస్తే మాత్రం కౌరవులు కూడా సిగ్గుతో తలవంచుకోవాలి.

(అధికార పక్ష సభ్యుల నుంచి అభ్యంతరాలు)

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డి గారూ, అప్రాప్రియేషన్ బిల్ ఈజ్ ఇంట్రడ్యూస్డ్..... దానికి సంబంధించిన చర్చలో అవసరమైతే తెలుగు దేశం పార్టీ సభ్యులు కాసేపుండి తరువాత మాట్లాడతారు. As a part of the discussion on the Appropriation Bill, you can talk about the BCs.

...

(అధికారపక్ష సభ్యులు జగన్మోహన్ రెడ్డి గారు క్షమాపణలు చెప్పాలని అన్నారు)

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, కౌరవులకు క్షమాపణలు చెప్పాలని వారు అడుగుతున్నారు. కౌరవులకన్నా వారు ఇంకా అన్యాయంగా ఉన్నారు. నేను ఇక్కడ కూర్చొని ఉండగానే నన్ను మాట్లాడనివ్వండి, నాకు మాట్లాడే అవకాశమివ్వండి అని చేతులు పైకి ఎత్తుతూనే ఉన్నాను, అయినా ఇవ్వడం లేదు. తీర్మానం ఆమోదం పొందిందని అంటున్నారు.

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్ రెడ్డిగారూ, దయచేసి వినండి. An opportunity is given to you to speak on the Appropriation Bill. But you are attributing motives to the Chair which are incorrect. During the entire Session, kindly remember that whenever you asked for an opportunity to speak, it was given to you. I never denied that. But you are attributing motives to the Chair which are incorrect. If you want to speak on the Appropriation Bill, please speak. I will provide you an opportunity.

(INTERRUPTIONS)

But you never raised your hand to speak and your Members came to me and gave me the list of speakers who want to speak on the Resolution. But your name is not mentioned in the list. Had you raised your hand, definitely I would have given an opportunity. You have not raised your hand. నేను దానికి ఏమి చేసేది? ఇపుడు మీరు అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడండి.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడమని మీరు అడుగుతున్నారు, కానీ బీసీ సంక్షేమం మీద మాట్లాడతానంటున్నాడు. ఆయన అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడడానికి వారి సలహాదారులు సోమయాజులుగారి నుంచి నోట్ వచ్చినట్లు

లేదు. ఆయన ప్రిపేర్ అయి రాలేదు కాబట్టి మనం ఎంత అడిగినా ఆయనకు మాట్లాడడం రావడం లేదు. I request the Leader of the Opposition to cooperate with the Chair. Take your seat and ask your other Members to speak on the Appropriation Bill.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి (పులివెందుల)ః అధ్యక్షా, గౌరవనీయ మంత్రి గారు ఆయనకు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడడం వారికి సరదా, అలవాటుగా అయిపోయింది. కొంతమందికి ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్ ఉంటుంది. దానికి మనం చేయగలిగిందేమీ లేదు. బీసీలకు సంబంధించి 33.33శాతం సీట్లు శాసనసభ, పార్లమెంట్‌లలో వెనుకబడిన తరగతులకు కల్పించేందుకు శాసనసభలో తీర్మానం చేయాలని ప్రతిపాదించారు. కానీ ఇక్కడ...

MR.SPEAKER: Before you go ahead with your speech Jaganmohan Reddy garu, please accept that you are discussing on Appropriation Bill. If you say that, nobody will have an objection for that .

SRI Y.S.JAGANMOHAN REDDY: I don't take much of your time Sir. I am coming to the point.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డిః అధ్యక్షా, నేను ఇక్కడే సభలో కూర్చొని ఉండగా చర్చ జరుగుతున్నది. చేతులు పైకి ఎత్తుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. చర్చ పూర్తయిందని, తీర్మానం పాసైనదని చెప్తున్నారు. ఇదెంతవరకు ధర్మమని అడుగుతున్నాను.

MR.SPEAKER: Jaganmohan Reddy garu, I advise your Deputy Leader to come out with truth. మీ పార్టీ ఉపనాయకుడు మీ పక్కన ఉన్నారు. Let them come out with truth because you are attributing motives to the Chair. తీర్మానం గురించి వారిని చెప్పమని అడుగుతున్నాను. Please don't attribute motives to the Chair.

(INTERRUPTIONS FROM YSRCP MEMBERS)

Your leader is attributing motives to the Chair. Please come out with truth.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, జరిగిన ప్రక్రియను నేను పూర్తిగా తప్పు పడుతున్నాను. నేను ఈ సభలో ఉన్నాను. ప్రతిపక్ష నాయకులు చేతులు పైకెత్తి మాట్లాడాలని అడుగుతుండగానే పూర్తిగా విస్మరించి తీర్మానం పాసైనదని చెప్పడం ధర్మం కాదు. కౌరవసభ లాగా అవహేళన చేయడం ధర్మం కాదు. ఎందుకు చెబుతున్నానంటే ఈ చట్టసభలోనే ఇవాళ మీరు బీసీలకు 33.33శాతం రిజర్వేషన్లు కల్పించాలని అంటున్నారు. చట్టసభలో రాజశేఖర రెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉండగా 33శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని... (మైకు కట్ చేయబడినది)

మిస్టర్ స్పీకర్ఃజగన్మోహన్ రెడ్డిగారూ, మీరు అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడుతున్నారా, లేదా? ఆ విషయం మీరు చెప్పి మాట్లాడితే బాగుంటుంది. మీరు చెప్పండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ఃఅధ్యక్షా, నేనొకటే అడుగుతున్నాను. అప్రాప్రియేషన్ బిల్లు గురించి మాట్లాడండని ఎందుకు చెబుతున్నారు? కానీ నిజంగా నాకు అర్థం కాని విషయమేమంటే నేను ఇక్కడ కూర్చొని ఉండగానే, నేను కోరినా నన్ను విస్మరించి how can you do it? తీర్మానం పాస్ చేసినట్లుగా చేసి how can you do it? It is not fair. నేను ఇక్కడే ఉన్నాను.

MR.SPEAKER: Jaganmohan Redy garu, I appeal to all the Members of YSRCP. అప్రాప్రియేషన్ బిల్లు పైన మిమ్మల్ని ఎవరైనా విస్మరించారంటే, మీ పార్టీ నుంచి మాట్లాడతారని లిస్టు ఇచ్చినవారే. మీరు పేరు లేకుండా ఇచ్చిన వారే మిమ్మల్ని విస్మరించారు. నేను విస్మరించలేదు. My job is, ఎవరి పేర్లు ఇచ్చారో వారిని మాట్లాడించడం నా ధర్మం. ఆ పేర్లలో మీ పేరు లేదు. మీ పార్టీ నుంచి లిస్టు వచ్చింది. నేను కాదు ఇగ్నోర్ చేసింది. కాబట్టి మీరు అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడండి.

SRI Y.S.JAGANMOHAN REDDY: Speaker, Sir, as a matter of principle, we do not want to yield. The reason being... నేను ఇక్కడ సభలో ఉండగానే మీరు నన్ను ఇగ్నోర్ చేసిన నేపథ్యంలో we don't want to yield.

మిస్టర్ స్పీకర్ఃజగన్మోహన్ రెడ్డిగారూ, మిమ్మల్ని అపోజిషన్ లీడర్‌గా గౌరవిస్తాను. But kindly.follow the Rules and Conventions of the House.

శ్రీ యనమల రామకృష్ణుడుఃఅధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు అధ్యక్ష స్థానం మీద aspersions చేశారు కాబట్టి తీవ్రంగా ఖండించాల్సిన అవసరముంది. ఈ సభను అవమానించే విధంగా ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతున్నారు. ఇది మంచి పద్ధతి కూడా కాదు. ముందుగా సభను గౌరవించమనండి. చట్టాలు చేసే సభను గౌరవించాల్సిన బాధ్యత అందరి మీద ఉంది. నేను ఆయనను ఒకటే అడుగుతున్నాను. ముఖ్యమంత్రిగారు తీర్మానం పెట్టినపుడు వారు సభలో లేరు. తరువాత ఎపుడో వచ్చారో వారికి తెలియదు. వారు సభలోకి రాకుండానే ఎవరు మాట్లాడతారో ఆ లిస్టు పంపించారు. ప్రధాన ప్రతిపక్ష నాయకులైన మిమ్మల్ని అడగకుండా ఎవరు మాట్లాడతారో, ఆ పేర్లను పంపించారా? అప్పుడు మీ పేరు పంపించలేదు. చివరకు నాకు ఒక అనుమానం వస్తుంది. వారు చేతులెత్తినపుడు ఆయన లేస్తారో, వెనుక ఉన్న వారిని లేవమంటారో అర్థం కావడం లేదు. ఎవరైనా మాట్లాడాలనుకుంటే చేయి లేపుతారు. చేయి వెనక్కి పెట్టరు. ఒక్కొక్కసారి ఆయన లేవండి, లేవండి అన్నట్లుగా చేయి వెనక్కు చూపుతారు.

వారి పార్టీలో ఉన్న సభ్యులందరూ మంచివారే. మిమ్మలను మీ నాయకులు సరైన దిశలో నడిపించకపోతే మొత్తం పార్టీని గంగలో కలిపివేసే పరిస్థితి వస్తుంది. అటువంటి పరిస్థితి రాకుండా చూసుకోండి. ఈ విధానాలు మంచివి కావు. ప్రజలు చూస్తున్నారు. మీరు మాట్లాడాలని అనుకొంటే అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడమని సభాపతి గారు స్పష్టంగా చెబుతున్నారు. దానిపై మాట్లాడితే మేం సమాధానం తప్పకుండా చెబుతాం. ఏదో శాస్త్రం చెప్పినట్లుగా మరలా మాట్లాడతాను అంటే వెళ్లిన రైలు లాగా ఉంటుంది. వెళ్లిన రైలు ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి రాదు. ముగిసిన అంశంపై మరలా చర్చించడం జరగదు. మీరు మాట్లాడాలనుకుంటే అప్రాప్రియేషన్ బిల్లుపై మాట్లాడండి.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః డెమోక్రసీకి పాతర వేస్తున్నప్పుడు, స్పందించనపుడు రియాక్షన్స్ ఉంటాయి. ఇదే చట్ట సభలో బీసీలకు సంబంధించి 33శాతం రిజర్వేషన్లు కల్పించాలని..

మిస్టర్ స్పీకర్ః జగన్మోహన్‌రెడ్డి గారూ, దయచేసి వినండి, సహకరించండి. Let us complete the agenda. కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్ ఉంది కాబట్టి మీరు పార్టిసిపేట్ చేయండి. అది మినహా మీరు ఏమి మాట్లాడినా కరెక్ట్ కాదు. మీ పేరు ఇవ్వకపోవడం మీ సభ్యుల ఇష్టం. నాకు సంబంధించింది కాదు. ఎవరెవరు మాట్లాడతారో మీ సభ్యులు నాకు లిస్టు ఇచ్చారు. వాళ్లందరి చేత మాట్లాడించాను. మీరు చెయ్యి ఎత్తితే తప్పకుండా మీకు అవకాశం ఇస్తాను. You have the second priority in the House. తప్పకుండా మీకు అవకాశం ఇస్తాను. మీరు చెయ్యి ఎత్తకుండా పేరు పంపించకుండా... నేను అన్ని పక్కలా చూస్తున్నాను. నేనేమి చేయాలి. Please cooperate. Please start your discussion on the Appropriation Bill, which has already been introduced. దానిమీద మీరు మాట్లాడండి.

...

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, మొట్టమొదటిగా ప్రతిపక్ష నాయకుడు సభలో ఉండగానే చర్చ జరుగుతోంది. చర్చ పూర్తి కాకుండానే చెయ్యి ఎత్తాను. చర్చ పూర్తి కాకుండానే నేను నా సీటు నుంచే నాకు అవకాశం ఇవ్వమని చెయ్యి ఎత్తాను. అయినా మీరు అవకాశం ఇవ్వలేదు. వీడియో క్లిప్పింగులున్నాయి చూడండి. చేతులు పైకెత్తినా ఇవ్వకుండా మీరు ఇగ్నోర్ చేసి Resolution passed అని చెప్పడం ఎంత వరకు ధర్మమని అడుగుతున్నాను.

MR.SPEAKER: Kindly listen to me. మీరు పదే పదే స్పీకర్ పైన, కుర్చీ పైన ఆరోపణలు చేస్తున్నారు. నేను అటూ, ఇటూ తలతిప్పి చూస్తున్నాను. ఒక్కొక్కసారి నేను మిస్ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. అప్పుడు మీ సభ్యులు నా దగ్గరకు మా లీడర్

మాట్లాడతారని వచ్చారు. వెంటనే అటు పక్క వాళ్లను కూర్చోబెట్టి మీచేత మాట్లాడించాను. ఎప్పుడూ కూడా మిమ్మల్ని ఇగ్నోర్ చేయలేదు. మిమ్మల్ని ఇగ్నోర్ చేస్తున్నానని motives attribute చేస్తున్నారు. Please withdraw such derogatory remarks. ఎందుకంటే ఈ ఛైర్‌లో నేను ఇవాళ కూర్చున్నాను. గతంలో అనేక మంది కూర్చున్నారు. భవిష్యత్తులో ఎంతో మంది కూర్చుంటారు. కానీ లేని వాటిని ఉన్నట్లుగా చెప్పి మీరు డెరోగేటరీ రిమార్క్స్ పాస్ చేయడం కరెక్ట్ కాదు. రోజా గారూ, చాలా సార్లు నేను గమనించకపోయిన సందర్భాలు కూడా ఉండవచ్చు. అలాంటి సందర్భంలో మీ సభ్యులు వచ్చి మా లీడర్ మాట్లాడతారని అనగానే వెంటనే అవకాశం ఇచ్చాను. అటుపక్కన వాళ్లను గానీ, మిగతా వాళ్లను గానీ కూర్చోబెట్టి మరీ మీకు అవకాశం ఇచ్చిన సందర్భాలున్నాయి. కాబట్టి గమనించకపోవడం నా తప్పు కాదు. నేను పదే పదే ట్రెజరీ బెంచెస్ వైపు, మీ వైపు చూస్తున్నాను. మీరు చెయ్యెత్తలేదు. ఒకవేళ నేను చెయ్యి ఎత్తానని అనుకుంటే మీరు వచ్చి నాతో చెప్పవచ్చు నేను మాట్లాడతానని. రిజల్యూషన్ అడాప్ట్ కాకముందే మీరు చెప్పవచ్చు. మీరు చెప్పకుండా ఛైర్ మీద డెరోగేటరీ రిమార్క్స్ పాస్ చేయడం కరెక్ట్ కాదు. ఇంత మంది మాట్లాడిన తరువాత మీరు కూడా మాట్లాడి ఉండేవాళ్లు. మీరు మాట్లాడే ప్రయత్నం చేయలేదనేది నా బాధ. వీడియో క్లిప్పింగులు చూడాల్సిన అవసరం లేదు. నేను మిమ్మల్ని ఎప్పుడైనా గమనించకపోయి ఉండవచ్చు. కానీ అనేకసార్లు మీ సభ్యులు నా దగ్గరకి వచ్చి మా లీడర్ మాట్లాడతారంటే అవకాశం ఇచ్చాను. మీరు ఎందుకు ఆ విధంగా ప్రయత్నం చేయలేదు.

శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి(పులివెందుల)ః అధ్యక్షా, ఇదిగో టెలివిజన్. డైరెక్టుగా నామీదనే ఒక కెమెరా ఉంది. గంట సేపు ఏమి జరిగిందనేది చూస్తే ఎన్నిసార్లు చేతులు పైకెత్తానో అర్థమవుతుంది.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, ఛైర్ కూడా అన్నిసార్లు ఆ విధంగా చెప్పడం కూడా కరెక్టు కాదు. We have to obey the instructions given by the Chair. ఛైర్ ఏ విధంగా చేశారనేది చెప్పడం కరెక్ట్ కాదు. గత 10 సంవత్సరాల్లో వాళ్ల ప్రభుత్వానికి, వాళ్ల నాన్న గారి ప్రభుత్వానికి అప్రాప్రియేషన్ చేస్తూ ఉంటే ఈయన గారు శుభ్రంగా మిస్‌అప్రాప్రియేట్ చేసేవాళ్లు. అందుకనే ఈ అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడటం లేదని భావిస్తున్నాను. మీరు మాట్లాడాలనుకుంటే మాట్లాడండి. ఎంతసేపూ అదే పట్టుకుని నేను ఇది చేశాను నావైపు కెమెరా ఉందంటే టైము అంతా వృథా అవుతోంది. నేను కౌన్సిల్‌కి వెళ్లి అక్కడ సమాధానం చెప్పాలి. తమరు ఈ బిల్లును తొందరగా టేకప్ చేయడం మంచిది.

(వైఎస్ఆర్‌సీపీ సభ్యులచే అంతరాయం)

THE ANDHRA PRADESH APPROPRIATION (NO.3) BILL, 2014 (L.A.Bill No. 8 of 2014)

MR.SPEAKER: Now, I request the Minister for Finance & Legislative Affairs to move the motion for taking into consideration the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2014 (L.A. Bill No.8 of 2014).

SRI YANAMALA RAMAKRISHNUDU,(MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFIARS): Sir, I beg to move:

.

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2014 (L.A.Bill No. 8 of 2014) be taken into consideration"

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2014 (L.A.Bill No. 8 of 2014) be taken into consideration"

(Pause)

The Motion was adopted and the Bill was Considered.

MR.SPEAKER: I shall now put the clauses to vote. There are no amendments to clauses 2&3, Schedule, Clause 1, Enacting Formula and Long Title and they are before the House.

CLAUSES 2 & 3, CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE

MR.SPEAKER: The question is:

"That Clauses 2&3, Schedule, Clause1, Enacting Formula and Long Title do stand part of the Bill"

(Pause)

The Motion was adopted and Clauses 2 & 3, Schedule, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

MR.SPEAKER: I shall now request the Minister for Finance and Legislative Affairs to move the motion for passing the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU,(MINISTER FOR FINANCE AND LEGISLATIVE AFFAIRS): Sir, I beg to move:
.

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2014 (L.A.Bill No. 8 of 2014) be passed"

MR.SPEAKER: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation (No.3) Bill, 2014 (L.A.Bill No. 8 of 2014) be passed"

(Pause)

The motion was adopted and the Bill was passed.

MR.SPEAKER: With the consent of the House, now I will adjourn the House *Sine Die.*

(Then the House adjourned *sine die* at 1.56 pm)